WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, జనవరి 22, 2025 | సంపుటి - 21 | సంచిక 125 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## ట్రంప్ దూకుడు నిర్ణయాలు

- పలు అంశాలపై కీలక ఆదేశాలు
- దస్త్రాలపై వెనువెంటనే సంతకాలు
- గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరు మార్పు
- గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మారుస్తూ ట్రంప్ ఆదేశం

వివరాలు 4లో..

# దద్దరిల్లుతున్న దండకారణ్యం

## చత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లో భారీ ఎన్‌కౌంటర్

## 27 మంది మావోయిస్టుల మృతి

- ఆగని కాల్పుల మోతలు
- మృతుల్లో అగ్రనేతలు
- వరుస ఎన్‌కౌంటర్‌లతో పార్టీకి భారీ నష్టం



**నక్సలిజానికి గట్టి దెబ్బ తగిలింది**

- నక్సల్స్ రహిత భారత్‌కు అడుగులు
- కేంద్ర మంత్రి అమిత్‌షా

మంగళవారం మావోయిస్టులకు భద్రతా బలగాలకు మధ్య భీకర ఎదురు కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 27 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు ప్రకటించారు. అందులో మావోయిస్టు ముఖ్య నాయకులు ఉన్నట్లు ఒడిషా పోలీసు అధికారులు ప్రకటించారు.

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**

దండకారణ్యం దద్దరిల్లుతోంది. కాల్పుల మోతలు మారుమ్రోగుతున్నాయి. తెలంగాణ – చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో వరుసగా మావోయిస్టు పార్టీకి ఎదురుదెబ్బలే తగులుతున్నాయి. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా పోలీసు బలగాలకు, మావోయిస్టులకు నిరంతరం ఎదురుకాల్పులు జరుగుతూనే ఉన్నాయి. గత గురువారం తెలంగాణ చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ అడవు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ▸▸తరువాయి 2లో



## దుగ్గల్‌కు ఐజి గా పదోన్నతి

### హోమ్ ఎఫైర్స్ క్యాబినెట్ సెక్రటరీగా నియామకం

**న్యూఢిల్లీ ప్రతినిధి, (నినాదం):**

సీనియర్ ఐపిఎస్ అధికారి విక్రంజిత్ దుగ్గల్ కు ఐజి గా పదోన్నతి లభించింది. తెలంగాణ క్యాడర్ 2007 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన దుగ్గల్ రామగుండం కమిషనరేట్ నుండి డిప్యుటేషన్ పై పంజాబ్ వెళ్లగా, 2021 లో డిఐజిగా పదోన్నతి పొందారు.అమృత్ సర్ ఎస్ ఎస్ పి(సీనియర్ సుపరిండెంట్ ఆఫ్ పోలీస్ )గా, పట్యాల రేంజ్ డిఐజి గా,మరోసారి అమృత్ సర్ సిపి గా విక్రం విధులు నిర్వహించారు.ఆపై డిఐజి హోదాలో ఇండియన్ 'రా'లో పనిచేస్తున్న క్రమంలో మంగళవారం ఐజి గా పదోన్నతి లభించింది. ఈమేరకు కేంద్రప్రభుత్వం దుగ్గల్ ను హోమ్ అఫైర్స్ క్యాబినెట్ సెక్రటరీగా నియమించింది.

# ప్రాణహిత.. చేవెళ్ల జాడేది..?

- రేవంత్ ప్రభుత్వమైనా దృష్టి పెట్టేనా..
- ప్రాజెక్టుపై సన్నగిల్లుతున్న రైతుల ఆశలు



**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తమ్మిడి హేట్టి వద్ద దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 2008 డిసెంబర్ 16న ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మారిన రాజకీయ పరిణామాల దృష్ట్యా ఈ ప్రాజెక్టు నిర్మాణంపై నాటి నుంచి నేటి వరకు చీకట్లు అలుముకున్నాయి.**

**కుమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి (నినాదం):**

గతంలో అధికారంలో ఉన్న భారాస ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పూర్తిగా విస్మరించింది. రీ డిజైనింగ్ పేరుతో ఇక్కడ నిర్మించాల్సిన ప్రాజెక్టును కాళేశ్వరానికి తరలించారు. దీంతో ఈ ప్రాజెక్టు నిర్మాణంపై రైతుల్లో ఆశలు అడియాశలు అయ్యాయి. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కొలువుదీరడంతో ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణం పై రైతుల్లో ఆశలు చిగురించాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి మొదలుకొని మంత్రుల వరకు ఈ ప్రాజెక్టుపై నేడో రేపో పనులు ప్రారంభించబోతున్నామనే రీతిలో ప్రకటనలు చేయడం రైతుల్లో ఆశలు చిగురింప చేశాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇప్పటివరకు ప్రాజెక్టు నిర్మాణ ప్రదేశంలో ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకపోవడంతో నాయకుల మాటలు నీటి మాటలేనా అన్నట్టు రైతులు వాపోతున్నారు.



ప్రాణహిత నదిలో నాటు పడవలో విహరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తదితరులు

2లో



## కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదే

- కమిషన్ ముందు హాజరైన ఆర్థికశాఖ కార్యదర్శి రామకృష్ణారావు
- రుణాలు, ప్రాజెక్టు డిజైనులు, బడ్జెట్ కేటాయింపుపై ప్రశ్నలు
- సుదీర్ఘంగా విచారించిన జస్టిస్ ఘోష్ కమిషన్

**హైదరాబాద్, నినాదం:**

కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదేనని ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. మంగళవారం రామకృష్ణారావు కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరయ్యారు. ఆయన్ను కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ విచారించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అక్రమాలపై విచారణ సుదీర్ఘంగా కొనసాగింది. సంక్రాంతి సెలవుల తర్వాత తిరిగి మంగళవారం నుంచి కమిషన్ విచారణను ప్రారంభించింది. 2లో



## కాంగ్రెస్‌ది రైతు రాజ్యం కాదు.. వంచన రాజ్యం

- రైతుల శాపనార్థాలతో కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుంది
- ట్విటర్ వేదికగా కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్, నినాదం:**

ఇది రైతు రాజ్యం కాదని, రైతు వంచన రాజ్యమని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఒకే రోజు నలుగురు రైతులను పొట్టన పెట్టుకున్న ప్రభుత్వమిదని మండిపడ్డారు. ముమ్మాటికీ రైతులను ఆదుకునే సంక్షేమ ప్రభుత్వం కాదని, తోడేళ్లలా ప్రాణంతీసే క్రూరత్వాన్ని నింపుకున్న ఇందిరమ్మ రాజ్యమని కేటీఆర్ చెప్పారు.

2



# కామారెడ్డిలో పామాయిల్ యూనిట్ ఏర్పాటు

- దావోస్‌లో తెలంగాణ పెట్టుబడుల వేట
- తెలంగాణ ప్రభుత్వంతో యూనిలీవర్ ఒప్పందం

**కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు యూనిలీవర్ ముందుకు వచ్చింది. ఇక్కడ పామాయిల్ పెంపకం కారణంగా యూనిట్ పెట్టాలని దావోస్‌లో జరిగిన సమావేశంలో సిఎంరేవంత్ చేసిన సూచనలను అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నది.**

**హైదరాబాద్, నినాదం:**

దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల వేట ప్రారంభమైంది. ఈ మేరకు ప్రభుత్వం తొలి ఒప్పందం కుదుర్చుకుంది. దావోస్‌లో యూనిలీవర్ సీఈఓ హీన్ షూమేకర్, చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి , ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు ,అధికారుల బృందం మంగళవారం సమావేశమయ్యారు. యూనిలీవర్ వంటి గ్లోబల్ దిగ్గజ సంస్థ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం, వ్యాపార అవకాశాలపై సీఎం రేవంత్ బృందం చర్చించారు. ఈ మేరకు దావోస్ పర్యటనలో తొలి ఒప్పందం చేసుకున్నారు. యూనిలివర్ కంపెనీ గ్లోబల్ సీఈవోతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు విజయవంతమయ్యాయని తెలంగాణ ప్రతినిధుల బృందం తెలిపారు. 2లో

## పదేళ్లల్లో ఒక్కరేషన్ కార్డయినా ఇచ్చారా

- ఇస్తున్న మాపైన విమర్శలు చేయడం దారుణం
- ఇలాంటి వారుని ప్రజలు నమ్మొద్దన్న మంత్రి పొన్నం

**హైదరాబాద్, నినాదం:**

పదేళ్ల కాలంలో ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ వాళ్లు ఇప్పుడు విమర్శలుచేయడం విడ్డూరంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇలాంటి వారి మాటలు నమ్మవద్దని ప్రజలకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 ▸▸తరువాయి 2లో



## యువత జీవితాలతో ఆడుకుంటున్న బిజెపి

- బిజెపి పాలిత రాష్ట్రాల్లో పేపర్ లీకేజీలు
- ఘాటు విమర్శలు చేసిన రాహుల్



2

## సంప్రదాయేతర ఇంధన వనరులకు ప్రాధాన్యం

- గ్రీన్ ఎనర్జీ హబ్‌గా ఏపి అవతరణ
- దావోస్ సదస్సులో చంద్రబాబు వివరణ

4లో



## చిత్ర నిర్మాతల ఇళ్లపై ఐటి దాడులు

**దిల్ రాజు, మైత్రీ మూవీ మేకర్స్ ఇళ్లు కార్యాలయాల్లో సోదాలు**

**హైదరాబాద్, నినాదం:**

హైదరాబాద్‌లో మరోమారు ఐటి సోదాలు కలకలం రేపాయి. ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు ఇళ్లు, కార్యాలయాల్లో ఐటీ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. దీనితో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ కార్యాలయాలు, 'పుష్ప 2' చిత్రం నిర్మాత నవీన్ ఎర్నేని నివాసంలో సోదాలు జరుగుతున్నాయి.

2



## 50 ఏళ్ళ విప్లవ విద్యార్థి ఉద్యమ ప్రస్థానం' సదస్సుకు తరలిరండి

2లో

**హైదరాబాద్, నినాదం:**

50 ఏళ్ళుగా తెలుగునేలపై సాగుతున్న విప్లవ విద్యార్థి ఉద్యమం సమాజంలో అనేక మార్పులు తీసుకవచ్చిందని పౌరహక్కుల నాయకుడు ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. '50 ఏళ్ళ విప్లవ విద్యార్థి ఉద్యమ ప్రస్థానం' పై ఫిబ్రవరి 20, 21 తేదీల్లో హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్న సదస్సు నేపథ్యంలో ఈ రోజు సోమాజీ గూడా ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో హరగోపాల్ మాట్లాడారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదే

దాదాపు గంటన్నర పాటు రామకృష్ణారావును కమిషన్ విచారించింది. దాదాపు 24 ప్రశ్నలను రామకృష్ణను కమిషన్ చైర్మన్ పిసి ఘోష్ అడిగారు. రామకృష్ణారావు సమర్పించిన అఫిడవిట్, కాగ్ నివేదిక ఆధారంగా ఆయనను ముందు ప్రశ్నలు ఉంచారు. కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు, లోన్స్, ప్రాజెక్టు డిజైనులు, బడ్జెట్ కేటాయింపు, వడ్డీల చెల్లింపులపై వంటి కీలక ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది.ఇప్పటికే రామకృష్ణారావు సమర్పించిన అఫిడవిట్, కాగ్ నివేదిక ఆధారంగా ప్రశ్నించారు. కాళేశ్వరం కార్పొరేషన్ రుణాలు, ప్రాజెక్టు డిజైన్‌లు, బ్జడెట్ కేటాయింపులపై కమిషన్ ప్రశ్నించింది. కార్పొరేషన్‌కు నిధులు ఎలా సమకూర్చారు? కార్పొరేషన్ ద్వారా ఆదాయాన్ని ఎలా జనరేట్ చేస్తారు? డిజైన్ల విషయంలో నిబంధనలు పాటించారా? అని కమిషన్ ప్రశ్నించింది. ప్రాజెక్టు నిర్మాణ విషయంలో కోర్ కమిటీ రికార్డులు లేవని కమిషన్ ముందు చెప్పారు. ప్రాజెక్టు తొందరగా కట్టారు కానీ, నిబంధనలు పాటించలేదని ఈ సందర్భంగా కమిషన్ వ్యాఖ్యానించింది. కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్యం, రెవెన్యూ ఎలా జనరేట్ చేస్తారని కమిషన్ ప్రశ్నించగా.. పరిశ్రమలకు నీళ్లు విక్రయించి ఆదాయం పొందేలా చేయడమే ప్రాజెక్టు లక్ష్యమని రామకృష్ణారావు తెలిపారు. అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టు ఫిజికల్ పాలసీలు పెట్టలేదని ఈ సందర్భంగా కమిషన్ రికార్డులు చూపించింది. నిధుల విడుదల విషయంలో బిజినెస్ రూల్స్ పాటించలేదు, ఆర్థిక పరమైన అంశాల్లో రికార్డులు నిర్వహించలేదని పేర్కొంది. ప్రాజెక్టు కోసం ప్రభుత్వ గ్యారెంటీతోనే కార్పొరేషన్ రుణాలు తీసుకుందని, 9 నుంచి 10.5 శాతం వడ్డీతో రుణాలు చెల్లిస్తున్నామని రామకృష్ణారావు వివరణ ఇచ్చారు.కార్పొరేషన్‌కు నిధులు ఎలా వచ్చాయని కమిషన్ ప్రశ్నించింది. కార్పొరేషన్ ద్వారా రెవెన్యూ ఎలా జనరేట్ చేస్తారన్న కమిషన్ ప్రశ్నకు.. పరిశ్రమలకు, ఇతర అవసరాలకు నీళ్లు అమ్మి రెవెన్యూ జనరేట్ చేయడమే ప్రాజెక్ట్ లక్ష్యమని రామకృష్ణ చెప్పినట్లు సమాచారం. డిజైన్ల విషయంలో నిబంధనలు పాటించారా అని రామకృష్ణను కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. డిజైన్లను అప్రూవల్ చేసే సమయంలో నిబంధనలు పాటించలేదని కమిషన్ ప్రశ్నించగా.. ప్రాజెక్టు నిర్మాణ విషయంలో కోర్ కమిటీతో ఎప్పుడూ సమావేశం కాలేదని, కమిటీ రికార్డులు లేవని కమిషన్ ముందు రామకృష్ణారావు చెప్పారు. ప్రాజెక్ట్ తొందరగా కట్టారు కానీ నిబంధనలు పాటించలేదని కమిషన్ అడిగింది. అలాగే అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టు పాలసీస్ పెట్టారా అని కమిషన్ ప్రశ్నించగా.. దానికి రామకృష్ణారావు తెలియదని సమాధానం ఇచ్చారు. ప్రాజెక్టుకు సంబంధించిన ్ల్స్ ప్రాపర్‌గా కేబినెట్ ముందుకు రాలేదని.. నిధుల విడుదల విషయంలో బిజినెస్ రూల్స్ పాటించలేదని కమిషన్ అడిగింది. నిబంధనలు పాటించకుండా విడుదల చేసిన నిధుల రికార్డులను రామకృష్ణారావుకు కమిషన్ చూపించింది. ఆర్థిక పరమైన అంశాల్లో రికార్డులను సరిగా మెయింటెయిన్ చేయలేదని కమిషన్ ప్రశ్నించగా.. ప్రాజెక్టు కోసం ప్రభుత్వం గ్యారెంటీతోనే కార్పొరేషన్ లోన్స్ తీసుకుందని రామకృష్ణ తెలిపారు. 2024- 25 నాన్షియల్ ఇయర్లో రూ.7382 ప్రిన్సిపల్ అమౌంట్‌కు రూ.6519 కోట్ల వడ్డీ చెల్లించామని ఆయన వెల్లడిరచారు. 9 నుంచి 10.5 శాతం వడ్డీ చెల్లిస్తున్నామని కమిషన్‌కు రామకృష్ణారావు తెలిపారు. కాగా.. గతంలోనే ఈ ప్రాజెక్టుతో సంబంధం ఉన్న అన్ని శాఖల అధికారులు, ఇంజనీర్లతో అఫిడవిట్‌లను తీసుకుంది కమిషన్. ఆ అఫిడవిట్‌లను ముందు పెట్టుకునే కమిషన్ బహిరంగ విచారణ చేస్తోంది. గత జూలైలోనే విచారణకు రావాల్సిందిగా రామకృష్ణారావుకు కమిషన్ నోటీసులు ఇచ్చింది.

# హైదరాబాద్‌లో మరో కిడ్నీ రాకెట్

అలకనంద ఆస్పత్రిలో కిడ్నీ మార్పిడి చికిత్స
పోలీసుల దాడితో బట్టబయలైన వ్యవహారం

హైదరాబాద్ : హైదరాబాద్‌లో మరో కిడ్నీ రాకెట్ బట్టబయలు అయ్యింది. ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో జరుగుతున్న గుట్టును పోలీసులు రట్టు చేశారు. సరూర్‌నగర్ డివిజన్‌లోని అలకనంద మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో కిడ్నీ రాకెట్ వ్యవహారం కలకలం రేపింది. అనుమతి లేకుండా ఆసుపత్రి నిర్వహణ, కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయన్న సమాచారంతో మంగళవారం సాయంత్రం ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య, డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు.. సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన అమాయకులకు డబ్బులు ఆశ చూపి, ఇతర ప్రాంతల నుంచి డాక్టర్లను తీసుకొచ్చి కిడ్నీ మార్పిడి చికిత్సల ద్వారా డబ్బులు దండుకుంటున్నారు. ఈ విషయం బయటికి వెలుగు చూడటంతో వైద్యారోగ్య శాఖ అధికారులు ఆసుపత్రికి చేరుకుని పోలీసుల సహకారంతో తనిఖీలు చేపట్టారు. తమిళనాడుకు చెందిన ఇద్దరు, కర్ణాటకకు చెందిన ఇద్దరికి కిడ్నీ మార్పిడి చికిత్సలు జరిగినట్టు పోలీసులు గుర్తించారు. తమిళనాడుకు చెందిన ఇద్దరు మహిళలు కిడ్నీలు ఇవ్వగా.. వాటిని కర్ణాటకకు చెందిన ఇద్దరు రోగులకు అమర్చినట్టు దర్యాప్తులో తేలింది. కిడ్నీ దాతలతో పాటు, ఇద్దరు రోగులను నాలుగు అంబులెన్స్‌లలో పోలీసులు సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆరు నెలల కిత్రమే అలకనంద ఆసుపత్రి ప్రారంభమైందని, ఇద్దరు వైద్యులతో చిన్న.. చిన్న శస్త్ర చికిత్సలకు మాత్రమే అనుమతి ఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు.

# పదేళ్లల్లో ఒక్కరేషన్ కార్డయినా ఇచ్చారా



పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు అందోళన చెందవద్దు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ది జరుగుతుందని మంత్రి అన్నారు.గ్రామాల్లో గ్రామ సభలు, వార్డు సభలు జరుగుతుండడంతో అక్కడికి వెళ్లి అధికారుల వద్దకు రేషన్ కార్డులు రానివారు కానీ, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో గ్రామ సభల్లోనే ఎంపిక చేయనున్నారని ఆయన తెలిపారు. ఎవరికైనా అర్హత ఉండి రానివారు ఉంటే గ్రామ సభలో దరఖాస్తులు పెట్టుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు మంత్రి పొన్నం. ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు .. వారు గత 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారాఅని ఆయన ప్రశ్నించారు. రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న 10 వేల రూపాయలను 12 వేలకు పెంచడం జరిగిందన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. దేశంలోనే మొదటి సారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ ఆరోగ్య శ్రీ నీ 5-10 లక్షలకు పెంచుకున్నామని ఆయన తెలిపారు. రైతులకు 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశామని, ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, సన్న వడ్ల కు 500 బోనస్ ఇచ్చాం.. గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం సేకరణ చేసిన 48 గంటల్లోపు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేశామని ఆయన పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇప్పటికే అమలు చేస్తున్న పథకాల మాదిరి ఈనెల లోనే మరో 4 పథకాలు ప్రారంభం కానున్నాయని, ప్రజలు ఎవరు అధైర్యపడవద్దు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తిస్తాయన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. గ్రామాల్లో నేటి నుండి గ్రామ సభలు జరుగుతుండడంతో ఎవరికైనా అర్హత ఉండి రేషన్ కార్డు , ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారుల ఉంటే అధికారులకు మీ పూర్తి సమాచారాన్ని ఇవ్వాలి అని, కింది స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రేషన్ కార్డుల , ఇందిరమ్మ ఇళ్ల పై జరుగుతున్న తప్పుడు సమాచారం పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. వారికి కాంగ్రెస్ క్యాడర్ అండగా నిలబడాలన్నారు.

# ప్రాణహిత - చేవెళ్ల జాడేది

## ప్రాజెక్టు నిర్మాణం... ఆశయం



ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.38,500 కోట్లు వ్యయం చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ, రంగారెడ్డి, మెదక్ జిల్లాలలోని 16.40 లక్షల ఎకరాలకు నీరందించేందుకు ఆశయంగా పెట్టుకున్నారు. తొలుత దీనికి బడ్జెట్ దాదాపు రూ. 1000 కోట్లు కేటాయించి కొంతవరకు కాలువల నిర్మాణం చేపట్టారు. కాలువల నిర్మాణం కోసం దాదాపు 1430 ఎకరాలు కేటాయించారు. ఎకరానికి ఒక లక్ష ఇరవై ఏడు వేల చొప్పున పరిహారం చెల్లించారు. 2014లో భారాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రాజెక్టును కాళేశ్వరానికి తరలించడంతో ఇక్కడ చేసిన వ్యయం వృధా కాగా, కాలువలు బొందల గడ్డలుగా మారాయి.

## పరిశీలించిన నాటి కాంగ్రెస్ నేతలు

2018 అసెంబ్లీ ఎన్నికల ముందు రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలు అప్పటి టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రాణహిత చేవెళ్ల నిర్మాణ ప్రదేశాన్ని సందర్శించారు. ప్రాజెక్టు స్థితిగతులపై వారు అప్పట్లో క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ ప్రాజెక్టును కాళేశ్వరానికి తరలించడం పట్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని వారు వాపోయారు. అప్పట్లో పరిశీలనకు వచ్చిన కాంగ్రెస్ బృందంలో నేటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క, తదితరులు ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ప్రాణహిత నదిపై తుమ్మిడిహేట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుడతామని అప్పట్లో నాయకులు అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అన్నదాతలు ప్రాజెక్టు నిర్మాణం పై ఆశలు పెట్టుకుంటున్నారు. నాటి కాంగ్రెస్ నాయకులే నేడు మంత్రులుగా అధికారంలో కి వచ్చారు కాబట్టి తుమ్మిడి హేటి వద్ద ప్రాజెక్టు నిర్మిస్తే అది కాంగ్రెస్ ప్రభుత్వం తమకి ఇచ్చిన వరంగా భావిస్తామని ప్రజలు అంటున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి త్వరలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు




# కామారెడ్డిలో పామాయిల్ యూనిట్ ఏర్పాటు

వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచంలోనే పేరొందిన బ్రాండ్‌లలో ఒకటైన యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేసిందని చెప్పారు. తెలంగాణలో తయారీ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రపంచ దిగ్గజ సంస్థ యూనిలీవర్ ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనవరి 16 నుంచి 19 వరకు సింగపూర్, 20 నుంచి 22 వరకు దావోస్‌లో పర్యటించనున్నారు. ఆయన వెంట మంత్రి శ్రీధర్‌బాబు ఉంటారు. సింగపూర్‌లో స్కిల్ యూనివర్సిటీతో ఒప్పందాలు చేసుకుంటారు. దాంతోపాటు.. పలు సంస్థలతో పెట్టుబడులపై సంప్రదింపులు జరుపుతారు. దావోస్‌లో జరగనున్న డబ్ల్యూఈఎఫ్ సందర్భంగా ప్రవాస భారతీయులతో భేటీకానున్నారు. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణాళికలను రూపొందించినట్లు తెలుస్తోంది. ప్రపంచ ఆర్థిక వేదిక శిఖరాగ్ర సదస్సులో భాగంగా దావోస్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం.. అక్కడ తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జయంత్ చౌదరీలతో రేవంత్ బృందం సమావేశమైంది. రాష్ట్రానికి చెందిన పలు ప్రాజెక్టులపై కేంద్ర మంత్రులతో చర్చించింది. మరోవైపు దావోస్‌లో పలు అంతర్జాతీయ సీఈవోలతో సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు భేటీ కానున్నారు.

# దద్ధరిల్లుతున్న దండకారణ్యం

18మంది మావోయిస్టులు మృతి చెందగా, తాజాగా చత్తీస్‌ఘడ్, ఒడిషా సరిహద్దు అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల్లో మావోయిస్టు పార్టీ భారీ మూల్యం చెల్లించింది. సరిహద్దు అటవీ ప్రాంతంలో మావోయిస్టులు భారీ ఎత్తున షెల్టర్ తీసుకుని ఉన్నారన్న సమాచారంతో రెండు రాష్ట్రాల బలగాలు అప్రమత్తమై రెండు రోజులుగా చత్తీస్ గడ్, ఒడిషా రాష్ట్రాలకు చెందిన బలగాలు జాయింట్ ఆపరేషన్ చేపట్టారు.

మంగళవారం మావోయిస్టులకు భద్రతా బలగాలకు మధ్య భీకర ఎదురు కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 18 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు ప్రకటించారు. అందులో మావోయిస్టు ముఖ్య నాయకులు ఉన్నట్లు ఒడిషా పోలీసు అధికారులు ప్రకటించారు. కేంద్ర కమిటీ సభ్యుడు రామచంద్రారెడ్డి అలియాస్ ప్రతాప్ రెడ్డి, అలియాస్ అప్పారావు, అలియాస్ రవి, అలియాస్ చలపతి అలియాస్ జయరాంతో పాటు స్పెషల్ జోనల్ కమిటి సభ్యుడు గుడ్డు కూడా ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

వారం రోజుల వ్యవధిలోనే రెండు బారీ ఎన్‌కౌంటర్‌లు జరుగడం సుమారు 28మంది మావోయిస్టులు మృతి చెందడంతో పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఈ ఏడాది రెండో ఎన్‌కౌంటర్ కాగా రెండు ఎన్‌కౌంటర్‌లలో 28మంది మావోలు హతమయ్యారు. గత ఏడాది జరిగిన ఎన్‌కౌంటర్‌లలో సుమారు 219మంది మావోయిస్టులు మృతి చెందినట్లు పార్టీ వెల్లడించింది. ఈ ఎన్‌కౌంటర్‌లో సంఘటనా స్థలం నుంచి బారీగా ఆయుధాలు, బ్లాస్టింగ్ సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ ఎన్‌కౌంటర్‌లో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## నక్సలిజానికి గట్టి దెబ్బ తగిలింది

పలుమార్లు జరిగిన ఎన్‌కౌంటర్లలో మరణించిన వారిలో కీలక నేతలు కూడా ఉన్నారని అమిత్ షా పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న బలగాలపై ప్రశంసలు జల్లు కురుపించారు. మన భద్రతాదళాలకు ఇది గొప్ప విజయమని, నక్సల్స్ రహిత భారత్ దిశగా ఇది కీలక అడుగు అని కొనియాడారు. ఈ ఎన్ కౌంటర్ కేంద్ర కమిటీ సభ్యులు మనోజ్, స్పెషల్ జోనల్ కమిటీ



సభ్యుడు గుడ్డు, ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు.

# కాంగ్రెస్‌ది రైతు రాజ్యం కాదు.. వంచన రాజ్యం

కాంగ్రెస్ కాదు ఇది ఖూనీకోర్. ఆత్మహత్యలు కాదివి ముమ్మాటికి మీరు చేసిన హత్యలే అని అన్నారు. రుణమాఫీ చేయనందుకే ఈ ఆత్మహత్యలని అన్నారు. రైతుబంధు వేయకుండా చేసిన ఖూనీలు. ఆ కుటుంబాల మనోవేదనలే మీ సర్కారుకు మరణ శాసనం రాస్తాయని చెప్పారు. వారి కన్నీళ్లే కపట సర్కార్‌ను కూల్చి వేస్తాయని ఎక్స్ వేదికగా కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ఆందోళనకర స్థాయికి చేరిన రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభ పరిస్థితులపై బీఆర్ఎస్ పార్టీ 9 మందితో కూడిన అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో నెలకొన్న దుర్భరమైన పరిస్థితులపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖ మంత్రికి, వ్యవసాయ కమిషన్‌కు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివేదికను అందజేస్తుందని కేటీఆర్ తెలిపారు. రెండు వారాలపాటు విస్తృతంగా పర్యటించి రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న ప్రధానమైన కారణాలతో పాటు రాష్ట్రంలో ఏడాది నుంచి వ్యవసాయ సంక్షోభానికి దారితీసిన పరిస్థితులను పరిశీలించి నివేదిక తయారు చేస్తుందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సన్న, చిన్నకారు, కౌలు రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటుందని వివరించారు. రాష్ట్ర రైతాంగానికి అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది పాలనలో ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికే 400 మందికి పైగా రైతన్నలు ఆత్మహత్య చేసుకున్న ఆందోళనకర పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన రైతు రుణమాఫీ కనీసం 30 శాతాన్ని దాటకపోవడం, రైతన్నలకు కొన్ని సంవత్సరాలుగా అందుతున్న రైతుబంధును ఆపి, ఇస్తామన్న రూ.15 వేల రైతు భరోసాను కూడా ఎత్తగొట్టడం వంటి ప్రధానమైన ఆర్థిక సమస్యలు రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్తు సరఫరా, సకాలంలో సాగునీటి వసతి కల్పించే విషయంలో సరారు పూర్తిగా చేతులెత్తేయడంతోనే రైతులు తీవ్ర సంక్షోభంలో కురుకుపోతున్నాని ఆవేదన చెందారు. కాంగ్రెస్ అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్లే రాష్ట్ర వ్యవసాయ రంగం పూర్తిగా చిన్నాభిన్నమైందని విమర్శించారు. రైతులు, వ్యవసాయ రంగాన్ని పట్టించుకోకుండా దికులు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి దిశానిర్దేశం చేసేలా ప్రధాన ప్రతిపక్షంగా తమ వంతు పాత్ర పోషించాలనే సదుద్దేశంతోనే ఈ అధ్యయన కమిటీని ఏర్పాటు చేసినట్టు కేటీఆర్ తెలిపారు. పదేండ్ల పాటు రైతును రాజును చేసే లక్ష్యంతో పనిచేసిన బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. విస్తృత పర్యటనలు, అధ్యయనం తర్వాత పార్టీ తరఫున రూపొందించే ఈ నివేదిక ప్రభుత్వానికి అందజేసి రానున్న బడ్జెట్ సమావేశాల్లో రైతుల సమస్యలపై వారికి ఇచ్చిన హామీల అమలుపై, రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని పేర్కొన్నారు.

# యువత జీవితాలతో ఆడుకుంటున్న బిజెపి


న్యూఢిల్లీ :

భాజపా పాలిత రాష్ట్రాల్లో పేపర్ లీకేజీ ఘటనలు నమోదవుతున్నాయని కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. పేపర్ లీక్‌లను యువత హక్కులను కాలరాసే ఆయుధంగా కాషాయ పార్టీ మార్చుకుందని ఆరోపించారు. ‘భాజపా పాలిత రాష్ట్రాల్లో నిత్యం ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. నిరసనలు చేపట్టిన బీపీఎస్‌సీ అభ్యర్థులపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. అభ్యర్థులను కలిసినప్పుడు తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. పేపర్ లీక్ అయితే.. కచ్చితంగా అది సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతుంది. ప్రస్తుతం అభ్యర్థులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. గాంధేయ మార్గంలో నిరసన తెలుపుతున్న వారిపై పోలీసులు దాడికి యత్నించారు. బాధితులపై కేసులు పెట్టారు‘ అని రాహుల్ గాంధీ తన యూట్యూబ్ ఛానెల్‌లో వీడియో పోస్టు పెట్టారు. ‘28 పరీక్షా కేంద్రాల్లో రిగ్గింగ్ జరిగినా ప్రభుత్వం ఇంకా అంగీకరించేందుకు సిద్ధంగా లేదు. ఇది కేవలం బిహార్‌కు సంబంధించిన సమస్య కాదు. యావత్ దేశానికి చెందిన సమస్య. అభ్యర్థుల నిరసనల అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తుతాం‘ అని హామీ ఇచ్చారు. కాగా.. గతేడాది డిసెంబర్ 13న నిర్వహించిన బీపీఎస్సీ కంబైన్డ్ కాంపిటేటివ్ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో నిరుద్యోగులు ఆందోళన చేపట్టారు. పరీక్షను రద్దు చేసి.. కొత్తగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.

# చిత్ర నిర్మాతల ఇళ్లపై ఐటి దాడులు

ఏకకాలంలో 8 చోట్ల 55 బృందాలతో తనిఖీలు చేపట్టారు. జూబ్లీహిల్స్, బంజారా హిల్స్‌లో దిల్ రాజు ఇళ్లతో పాటు ఆయన సోదరుడు శిరీశ్, కుమార్తె హన్సితరెడ్డి నివాసాల్లోనూ ఐటీ అధికారులు సోదాలు చేపట్టారు. దిల్ రాజు సతీమణి వైగారెడ్డిని కారులో తీసుకెళ్లారు. బ్యాంక్ లాకర్లను పరిశీలించి అనంతరం ఇంటికి తీసుకువచ్చారు. వ్యాపార భాగస్వాముల నివాసాల్లోనూ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివిధ పత్రాలను అధికారులు పరిశీలిస్తున్నారు. బ్యాంక్ లాకర్లు ఓపెన్ చేయడానికి ఆదాయపుపన్ను అధికారులు తనను తీసుకెళ్లినట్లు దిల్ రాజ్ భార్య తెలిపారు. ‘ఉదయం నుంచి ఐటీ శాఖ అధికారులు సోదాలు చేస్తున్నారు. సినిమాలకు సంబంధించి తనిఖీలు చేస్తున్నారు. ఇవి సాధారణంగా జరిగే సోదాలు మాత్రమే. ఐటీ శాఖ అధికారులు బ్యాంకు వివరాలు కావాలని అడిగారు. బ్యాంకు లాకర్స్ ఓపెన్ చేసి చూపించాం‘ అని ఆమె తెలిపారు. హైదరాబాద్ లో తెల్లవారుజాము నుండి ఐటి అధికారులు దాడులు నిర్వహించారు. మొత్తం 200 మంది అధికారులు ఈ దాడుల్లో పాల్గొన్నట్టు సమాచారం. ఇటీవల సంక్రాంతికి విడుదలైన రెండు స్టార్ హీరోల సినిమాలు నిర్మించిన సినీ నిర్మాత నివాసంతో పాటు, ఆఫీసు, కుటుంబసభ్యుల ఇళ్లలో సోదాలు నిర్వహిస్తున్నారు. అలాగే ప్రముఖ ఆ నిర్మాత సోదరుడు, కుమార్తె నివాసంలో కూడా ఐటీ సోదాలు చేస్తున్నారు. మరోవైపు గతేడాది చివర్లో పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ అయి ఇండియా బిగ్గెస్ట్ హిట్ సాధించిన చిత్ర నిర్మాత ఆఫీసుల్లో కూడా తనిఖీలు చేస్తున్నారు. ఆ చిత్ర నిర్మాణ సంస్థల్లో కీలకమైన ముగ్గురు ఇళ్లలోను ఐటి అధికారులు ఈ తెల్లవారు జామున నుండి సోదాలు చేస్తున్నారు. చిత్ర నిర్మాణానికి చెందిన లావాదేవీలు, కలెక్షన్స్ తదితర వివరాలపై అరా తెస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ ఇద్దరి నిర్మాతలతో పాటు టాలీవుడ్ కు చెందిన ప్రముఖ మ్యూజిక్ లేబుల్ కంపెనీకి చేసిన అధినేత ఇంట్లో అలాగే ఆఫీసులో రైడ్స్ జరుగుతున్నట్టు తెలుస్తోంది. సుమారు మూడు గంటల నుండి ఈ రైడ్స్ జరుగుతున్నట్టు సమాచారం.

# 50 ఏళ్ళ విప్లవ విద్యార్థి ఉద్యమ ప్రస్థానం' సదస్సుకు తరలిరండి



అనేక త్యాగాలతో సాగిన విప్లవ విద్యార్థి ఉద్యమం గురించి నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. విప్లవ విద్యార్థి ఉద్యమం ఒక్క విద్యా వ్యవస్థలోనే కాకుండా సమాజంలోని ప్రతీ వ్యవస్థపై ప్రభావం చూపిందన్నారు. నాటి విద్యార్థులు ప్రతి క్షణం సమాజ మార్పుకోసం ఆలోచించారని, అందుకోసమే కృషి చేశారని హరగోపాల్ తెలిపారు. ఈ సమావేశంలో ప్రసంగించిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అధ్యక్షుడు విరాహత్ మాట్లాడుతూ విద్యార్థులు సమాజం పట్ల బాధ్యతతో ఉండాల్సిన అవసరాన్ని విప్లవ విద్యార్థి ఉద్యమం నిరూపించిందని, సమాజంలోని అన్ని వర్గాల కోసం విప్లవ విద్యార్థులు పోరాడుతున్నారని ఆయన అన్నారు.ఫిబ్రవరి 20, 21 వ తేదీల్లో హైదరాబాద్ సుందరయ్య విజాన కేంద్రంలో జరగనున్న సదస్సును విజయవంత చేయాలని ఈ సమావేశం విద్యార్థులకు పిలిపునిచ్చింది. ఈ మీడియా సమావేశంలో పౌరహక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్, టీయూ డబ్ల్యు జే అధ్యక్షుడు విరాహత్ లతో పాటు రచయిత అర్విణి రాజేంద్ర ప్రసాద్, సామాజిక కార్యకర్త సజయ, పూర్వ విప్లవ విద్యార్థులు డాక్టర్ శ్రీనివాస్, సాంభమూర్తి, అనల, ఝూన్సీ, మల్లారెడ్డి, రవి నర్ల, ఎంవీ రమణ పాల్గొన్నారు



# కాలుష్యంపై కానరాని హామీలు!

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బహుశా తొలిసారిగా ఆప నేత అరవంఇద్ కేజ్రీవాల్‌కు ప్రతిష్టాత్మకం కాబోతు న్నాయి. పార్టీ నేతలతంతా జైలుకు వెళ్లి రాడం,. కేజ్రీవాల్ సిఎంగా తప్పుకోవడం వంటి పరిణామాల మధ్య ఎన్నికలు వచ్చే నెలలో జరుగబోతున్నాయి. అయితే అటు బిజెపి కూడా ఈ ఎన్నికలను ప్రతిష్టగా తీసుకుంది. ఎప్పుడూ లేని విధంగా వరాల జల్లుతో మేనిఫెస్టో విడుదల చేసింది. ఉచిత పథకాలకు తానేమీ తీసిపోనని చెప్పుకుంది. కానీ ఏ ఒక్కరూ ఢిల్లీ కాలుష్యంపై మాట్లాడడంలేదు. కేవలం ఉచిత పథకాలకే పరిమితం కావడం గమనార్హం. అయితే దేశరాజధాని కావడంతో మోడీ కూడా ఈ ఎన్నికలను ప్రతిష్మాత్మకం గా తీసుకున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ముక్కోణపు పోటీ జరుగుతోంది. ఢిల్లీలో అధికారానికి దూరంగా ఉంటూ వస్తున్న బిజెపి ఈసారి ఎట్లాగైనా అధికారం చేపట్టాలని పట్టుదలగా ఉంది. పదేళ్ల ఆప్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న ప్రభుత్వ వ్యతిరేకత అందుకు అనుకూలం కాగలదని ఆశిస్తున్నది. మొహల్లా క్లినిక్‌లు, కార్పొరేట్ స్థాయిలో మున్సిపల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలలో కొంతమేరకు కేజ్రీవాల్ దేశంలో మరే ఇతర ముఖ్యమంత్రి సాధింపలేని పాలనా విజయాలు సాధించినా గెలుపుకోసం అవి మాత్రమే సరిపోవు. ప్రపంచం లోనే అత్యంత కాలుష్యమైన, అపరిశుభ్రమైన దేశరాజధానిగా నేడు ఢిల్లీ అప్రతిష్ఠకు గురవుతున్నది. ప్రధాని నరేంద్ర మోడీ చెబుతున్నట్లు మరో మూడేళ్లలో భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగినా, 2047 నాటికి 'వికసిత్ భారత్'గా అభివృద్ధి చెందినా ఇటువంటి రాజధాని నగరంతో అంతర్జాతీయంగా భారత్ సగర్వంగా నిలబడలేదు. ఒక వంక మురికి కాలువగా మారిపోయిన యమునా నది, ఇంకోవైపు ఎటుచూసినా కనిపించే వ్యర్థపదార్థాలు, ఇవికాకుండా కాలుష్యానికి కారనం అవుతున్నాయి. ఇవన్నీ కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థత, వైఫల్యాలు ప్రజల ముందు నిలుస్తున్నాయి. అవినీతి వ్యతిరేక ఉద్యమం నుండి ప్రజాజీవనం ప్రారంభించిన కేజ్రీవాల్ స్వయంగా అవినీతి కేసులో జైలుకు వెళ్లిరావడం, ఆయన సహచరులు అనేకమంది వెళ్లడం కూడా ఆ పార్టీని ఆత్మరక్ష ణలో పడేస్తున్నాయి. ఆ కేసులు అన్ని రాజకీయ కక్షసాధింపుగా నమోదు చేసినవి అని చెబుతున్నా, ఆ కేసులు ఏవీ న్యాయస్థానాల ముందు నిలబడే అవకాశాలు లేకపోయినా జరగా ల్సిన నష్టం జరిగిపోయింది. అందుకనే తన రాజకీయ జీవనంలో పెనుసవాల్‌ను ఇప్పుడు ఆయన ఎదుర్కొంటున్నారు. మరోవంక బలమైన స్థానిక నాయకత్వం లేకపోవడంతో 2014 నుండి వరుసగా మొత్తం 7 లోక్‌సభ సీట్లను గెల్చుకుంటున్నప్పటికీ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌కు పరాజయం తప్పడం లేదు. మీడియాలో సంచలనాలు సృష్టించే నాయకులపై ఆధారపడుతుంది. కానీ ఆప్ మాదిరిగా క్షేత్రస్థాయిలో జనం మధ్యలో పనిచేసే నాయకులను ప్రోత్సహించడం లేదు. దానితో మొదటిసారిగా ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో సైతం పరాజయం తప్పలేదు. 'శేష్ మహల్' గురించి కొంతమేరకు కేజ్రీవాల్‌ను ఇరకాటంలో పడవేసిన బంగారు పూత పూసిన టాయిలెట్ ఫిట్టింగ్‌లు, స్విమ్మింగ్ పూల్ వంటి అద్భుతమైన ప్రచారాలు వివరాలు అవాస్తవమని వెల్లడి కావడంతో వెంటనే బిజెపి తమ ప్రచారాన్ని మార్చివేశారు.అంతేగాని, ఢిల్లీ రూపురేఖల ను తాము ఏ విధంగా మార్చగలమో చెప్పే ప్రయత్నం చేయడం లేదు.గతంలో యుపిఎ హయాంలో ఢిల్లీకి ఇతర రాష్ట్రాల మాదిరిగా పూర్తి రాష్ట్రస్థాయి అధికారాలు ఇవ్వాలని ఆందోళనలు జరిపిన బిజెపి గత పదేళ్లుగా ఢిల్లీ ముఖ్యమంత్రి అధికారాలను గణనీయంగా తగ్గించి వేసింది. పేరుకు రాష్ట్ర ప్రభుత్వమే అయినప్పటికీ ఓ మున్సిపల్ కార్పొరేషన్ మాదిరిగా ఢిల్లీ ప్రభుత్వాన్ని కేంద్రంలోని బిజెపి మార్చివేసింది. మరోవంక జమ్మూకశ్మీర్‌కు త్వరలో రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని స్వయంగా ప్రధాని మోడీ హామీ ఇచ్చి ఏళ్ళుగడుస్తున్నా ఆ దిశలో ఎటువంటి చర్యలకు పాల్పడటం లేదు. దానితో ఢిల్లీ ప్రభుత్వంలో గణనీయ మార్పులను తీసుకురాగలమనే భరోసాను ప్రజలలో బిజెపి కలిగించలేకపోతున్నది. ఢిల్లీ తీవ్రమైన నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న సమయంలో పొరుగున ఉన్న హర్యానాలోని బిజెపి ప్రభుత్వం సహకరించే విధంగా కేంద్రం ఎటువంటి చొరవ తీసుకోలేక పోయింది. ఢిల్లీలోని దళితుల మద్దతు పొందటం బిజెపికి ఓ సవాల్‌గా మారే సూచనలు కనిపిస్తు న్నాయి. వాస్తవానికి కేజ్రీవాల్‌తో సమానంగా ప్రజాదరణ గల నాయకులు ఎవ్వరూ బిజెపిలో లేరు. అందుకనే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించేందుకు బిజెపి వెనకాడు తుంది. పైగా పలు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకుండానే గెలుపొంది, ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం, ప్రజాదరణతో సంబంధం లేకుండా ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తున్న బిజెపి ఢిల్లీలో సైతం కేవలం ప్రధాని మోడీ ప్రజాకర్షణపైననే ఆధారపడుతుంది. అయితే గత ఏడాది లోక్‌సభ ఎన్నికల సమయం నుండి ఓటర్లను ఆకర్షించడంతో మోడీకి సైతం పరిమితులున్నాయని స్పష్టం కావడం బిజెపికి ప్రమాద సంకేతాలను సూచిస్తున్నది. ముఖ్యంగా ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఉపాధి అవకాశాలు సన్నగిల్లడం వంటి అంశాలు బిజెపి నుండి యువతను, మధ్యతరగతి ప్రజలను దూరం చేస్తుంది. అందుకనే ఢిల్లీ ఎన్నికలు బిజెపి నాయకత్వంపై అగ్నిపరీక్షగా మారాయి. ఈ ఎన్నికలలో గెలుపొందితే జాతీయ స్థాయిలో బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్‌తో సంబంధం లేకుండా కేజ్రీవాల్, అఖిలేష్, మమతా బెనర్జీ వంటి వారు కలిసి బలమైన ప్రత్యామ్నాయం అందించే ప్రయత్నం చేసే అవకాశం ఉంటుంది. బిజెపికి సైతం జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ కాకుండా మరో నాయకుడు మోడీకి పోటీగా ఎదగడం ఇష్టం లేదు. అందుకనే కేజ్రీవాల్‌ను ఓడిరచడం ఆ పార్టీకి చాలా అవసరంగా ఉంది. ఢిల్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ఓ రకంగా ఏకాకిగా పోటీ చేస్తున్నది. ప్రతిపక్షాలు ఆప్ పట్ల సానుకూలత వ్యక్తం చేయడం రాబోయే రోజులలో జాతీయ స్థాయిలో ఆ పార్టీ మరింత ఏకాకిగా మారే సంకేతాలను అందిస్తున్నది.

# ట్రంప్ దూకుడు నిర్ణయాలు




**పలు అంశాలపై కీలక ఆదేశాలు**
**దస్త్రాలపై వెనువెంటనే సంతకాలు**

వాషింగ్టన్ :

**రెండోసారి అమెరికా అధ్య క్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే డొనాల్డ్ ట్రంప్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పారిస్ ఒప్పందం నుంచి బయటకు రావడం, ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి వైదొలగడం, దేశంలో వాక్ స్వాంతంత్యంపై ఉన్న సెన్సార్ తొలగింపు, కొన్ని రోజులపాటు అధికారులు ఎలాంటి ఆదేశాలు జారీ చేయకుండా ఉత్వర్వులు జారీ చేశారు. జో బైడెన్ ప్రభుత్వం జారీ చేసిన దాదాపు 78 నిర్ణయాలను రద్దుచేసూ డొనాల్డ్ ట్రంప్ ఎగ్జిక్యూటీవ్ ఆర్డర్స్ జారీ చేశారు. చైనా నుంచి పనామా కాలువను తిరిగి చేజిక్కుంచుకుంటామని స్పష్టం చేశారు.**

దాంతో చైనాతో వివాదానికి ముగింపు పలికే ప్రసక్తే లేదనే సంకేతాలు వచ్చాయి. కొన్ని ఉత్వర్వులు జారీ చేసిన అనంతరం ట్రంప్ కొన్ని పెన్నులను గాల్లోకి విసరగా అక్కడున్న వారు వాటిని అందుకునేందుకు పోటీ పట్టారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా వైదొలుగుతున్నట్లుగా ప్రకటిస్తూ ఉత్వర్వులపై ట్రంప్ సంతకం చేశారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తొలిరోజే డబ్ల్యూహెచ్‌వోతో సంబంధాలను తెంచుకోవడం ఆయన తీసుకున్న కీలక నిర్ణయాలతో ఒకటి. మెక్సికో గల్ఫ్‌ను అమెరికా గల్ఫ్‌గా పేరు మార్చే ప్రక్రియ ప్రారంభ మైంది. ఇందుకు సంబంధిచిన కార్యనిర్వాహక ఉత్తర్వులపై డొనాల్డ్ ట్రంప్ సంతకం చేశారు. చైనా ఉత్పత్తులపై ప్రస్తుతానికి మినహాయింపు ఇచ్చిన డొనాల్డ్ ట్రంప్.. మెక్సికో, కెనడాలపై ఉక్కుపాదం మోపారు. ఫిబ్రవరి 1 నుంచి మెక్సికో, కెనడా ఉత్పత్తులపై 25 శాతం పన్నులు విధిస్తూ ట్రంప్ ఉత్వర్వులు జారీ చేశారు. సరిహద్దులో అక్రమ వలసల్ని నివారించకపోతే తీవ్ర నిర్ణయాలు తీసుకుంటానని ట్రంప్ ఇటీవల హెచ్చరించారు. గతంలో అమెరికాలో జన్మించే పిల్లలకు దేశ పౌరసత్వం లభించేది. ఈ చట్టాల్లో సవరణ తీసుకొస్తూ ఉత్వర్వులు జారీ చేశారు. దేశంలోకి తల్లిదండ్రులు అక్రమంగా ప్రవేశిస్తే.. వారికి జన్మించిన పిల్లలకు అమెరికా పౌరసత్వం ఇవ్వకూడదని ప్రకటిం చారు. ఇప్పటివరకూ దేశంలోకి అక్రమంగా వచ్చిన వారికి పుట్టిన సంతానానికి సైతం పౌరసత్వం లభించేలా ఉన్న అమెరికా చట్టాలలో ట్రంప్ ప్రభుత్వం మార్పులు తీసుకొ స్తుంది. అమెరికా అధ్యక్షుడిగా జో బైడెన్ ఎన్నిక అనంతరం క్యాపిటల్ లో జరిగిన దాడి కేసులో ఇరుక్కున్న రిపబ్లి కన్లకు ఊరట కల్పించారు. అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణం చేసన ట్రంప్ ఎన్నికల హామీ మేరకు 2021 జనవరి 6 నాటి దాడుల్లో పాల్గొన్న 1500 మందికి క్షమాభిక్ష కల్పిస్తూ, వారిపై పెండిరగ్‌లో ఉన్న కేసులు కొట్టి వేయాలని అటార్నీ జర్నల్‌ను ఆదేశిం చారు. బైడెన్ హయాంలో దేశంలో వాక్ స్వాతంత్యంపై కొంతమేర నియంత్రణ ఉండేది. చట్టప్రకారం హద్దు దాటి మాట్లాడేందుకు అవకాశం లేదు. తాజాగా బాధ్యతలు చేపట్టిన ట్రంప్ దేశంలో వాక్ స్వాతంత్యంపై సెన్సార్ తొలగిస్తూ సంతకం చేశారు. చైనా ఆధీనంలో ఉన్న పనామా కాలువను తిరిగి స్వాధీనం చేసుకుంటా మని ప్రకటించారు. పరిపాలనలో తనకు పూర్తి నియంత్రణ వచ్చే వరకు అధికారులు సొంతంగా ఎలాంటి ఆదేశాలు జారీ చేయకుండా ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు.

## గల్ఫ్ ఆఫ్ మెక్సికోను గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మారుస్తూ

అందరూ ఊహించినట్లే తొలిరోజే గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరును గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మారుస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎగ్జి క్యూటివ్ ఆర్డర్‌ను జారీ చేశారు. ఈసందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అత్యుత్తమ, శక్తిమంతమైన దేశంగా దాని స్థానాన్ని అది పొందిందని వ్యాఖ్యానించారు. ఆయన జనవరిలో మార్ ఎ లాగో ఎస్టేట్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న వేళ తొలిసారి ఈ విషయాన్ని ప్రతిపాదించారు. ప్రస్తుతం ఈ ప్రదేశాలను మాదక ద్రవ్యాల ముఠాలు నియంత్రి స్తున్నాయని తాను అమెరికా సరిహద్దు లను బలోపేతం చేస్తానని వెల్లడిర చారు. ఉత్తర అమెరికాలో దాదాపు ఆరు లక్షల చదరపు మైళ్ల సముద్రాన్ని గల్ఫ్ ఆఫ్ మెక్సికోగా వ్యవహరిస్తారు. ప్రపంచంలోనే 9వ అతిపెద్ద జల వనరు ఇది. తొలిసారి ఈ పేరును 16వ శతాబ్దంలో స్పెయిన్‌కు చెందిన అన్వేషకులు వినియోగించారు. ఈనేప థ్యంలో ట్రంప్ ప్రతిపాదనలను మెక్సికో తొలి నుంచి వ్యతిరేకిస్తోంది. ఇటీవల ఆ దేశాధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ మాట్లాడుతూ.. 1607లో గల్ఫ్‌ఆఫ్ మెక్సికో పేరును వాడిన మ్యాప్‌లను చూపించారు. గతంలో కూడా అమెరి కాను గల్ఫ్ ఆఫ్ అమెరికాగా వ్యవహ రించేవారని పేర్కొన్నారు. 'మౌత్ ఆఫ్ రియో గ్రాండ్' అనే ప్రదేశంలో అమెరికా, మెక్సికోల మధ్య దీని సరిహ ద్దులు మొదలవుతాయి. అమెరికా ఆర్థి కవ్యవస్థకు ఈ ప్రదేశం అత్యంత కీలక మైంది. ఈ ప్రదేశంలో అమెరికాలో వినియోగించే సగానికి పైగా శుద్ధి చేసిన గ్యాస్ తయారీ కేంద్రాలు ఉన్నాయి. అమెరికాలో వినియోగించే 40 శాతం మత్స్య సంపద ఇక్కడే దొరుకుతుంది. గ్రీన్‌ల్యాండ్‌ను కొనుగోలు చేసే విషయంలో తమతో పాటు డెన్మార్క్ కూడా కలిసి వస్తుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నా రు. ఆయన ఓవల్ ఆఫీస్‌లో బాధ్యతలు చేపట్టిన అనంతరం మాట్లాడుతూ 'గ్రీన్‌ల్యాండ్ ఓ అద్భుత ప్రదేశం. అంత ర్జాతీయ భద్రత కోసం ఇది అమెరికా అధీనంలో ఉండటం చాలా అవసరం. ఈవిషయంలో మాతో డెన్మార్క్ కలిసొ స్తుంది అని కచ్చితంగా నమ్ముతు న్నాను' అని పేర్కొన్నారు. ఇప్పటికే ట్రంప్ బృందం ఒకసారి గ్రీన్‌ల్యాండ్‌కు వెళ్లి చర్చలు జరిపింది.

# సంప్రదాయేతర ఇంధన వనరులకు ప్రాధాన్యం

**సంప్రదాయేతర ఇంధన వనరులకు ప్రాధాన్యం**
**గ్రీన్ ఎనర్జీ హబ్‌గా ఎపి అవతరణ**
**దావోస్ సదస్సులో చంద్రబాబు వివరణ**

దావోస్ :

సంప్రదాయేతర ఇంధన వనరులపై తమ ప్రభుత్వం అధిక దృష్టి సారించిందని, గ్రీన్ ఎనర్జికి ప్రాధాన్యం ఇస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సౌర, పవన విద్యుత్‌తో పాటు హైడ్రోజన్ ఎనర్జీ హబ్‌గా ఎపి మారబోతోందని అన్నారు. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా సీఐఐ ఆధ్వర్యంలో గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్ పై నిర్వ హించిన సదస్సులో సీఎం మాట్లాడారు. భార తీయుల రక్తంలోనే వ్యాపార లక్షణాలు ఉన్నాయని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రపంచ దేశాలకు భారతీయులు అత్యుత్తమ సేవలు అందిస్తున్నారని కొనియా డారు.

'మీ అందర్నీ చూస్తుంటే నాలో నమ్మకం పెరిగింది. భవిష్యత్‌లో నా కలలు నిజమవుతాయనే నమ్మకం కలిగింది. రెండున్నర దశాబ్దాల్లో హైదరా బాద్ అభివృద్ధి చెందింది. భారత్‌లో అత్యంత నివా సయోగ్యమైన నగరంగా తీర్చిదిద్దడంలో ఎంతో కృషి చేశాం. అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాం. 25 ఏళ్ల కిందట బిల్‌గేట్స్ ఐటీ సేవలను తీసుకొచ్చారు. 1991లో దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపె ట్టారు. ఇంటర్నెట్, ఆర్థిక సంస్కరణలను విని యోగించి రెండో తరం సంస్కరణలను ప్రవేశపె ట్టాను. 1999లో తొలిసారిగా విద్యుత్ సంస్కర ణలు ప్రారంభమయ్యాయి. పాలనా వ్యవస్థలో ఉన్న వ్యక్తిగా ఆ సంస్కరణలు తీసుకువచ్చినం దుకు ఎన్నికల్లో ఓడిపోయా. ఇప్పుడు ఆ విధానాలే ప్రజలకు అనుకూలంగా, అత్యుత్త మంగా మారిపోయాయని అన్నారు. 2014లో మరోమారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకు న్నాక సౌర విద్యుత్‌పై ఎక్కువ దృష్టి పెట్టాం. ఇప్పుడు ప్రధాన మంత్రి సూర్యఘర్ కింద ఇంటింటికీ సౌర ఉత్పత్తి చేయాలని ఓ విధాన నిర్ణయం ప్రకటించారు. సంప్రదాయేతర ఇంధన వనరుల్లో సౌర, పవన, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిపై ఎక్కువ దృష్టి పెట్టాం. అలాగే పంప్డ్ స్టోరేజీ ద్వారా హైడల్ విద్యుత్ ఉత్పత్తిపైనా ఏపీలో ఎక్కువ దృష్టి పెట్టాం. 115 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు ఇంధన వనరుల్లో వస్తున్నాయి. 500 మెగావాట్ల , 5 ఎంపీటీఏ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయబో తున్నాం. 21 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఎన్టీపీసీ–ఏపీ జెన్‌కో సంయుక్తంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయబోతు న్నాయి. ఏపీ గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మారబోతోంది. ఏపీలో విద్యుత్ ఉత్పాదనకు మంచి అవకాశాలున్నాయి. సుదీర్ఘ మైన తీరప్రాంతం, రవాణాకు అందుబాటు లో పోర్టులు ఉన్నాయి. ఈవీ వాహనాలు ఉత్పత్తి చేసేందుకు ఏపీ ప్రోత్సాహకాలు అందిస్తుంది. పీఎం సూర్యఘర్ కింద ఇంటింటికీ సౌరఫలకాలు



ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేయబోతున్నాం. అత్యంత తక్కువ ఖర్చుతోనే ఈ విద్యుత్ ప్రజలకు అందుబాటులోకి రావాలి. ఓవైపు పర్యావరణాన్ని సంరక్షిస్తూనే ఈ విద్యుత్ ఉత్పత్తి పెద్ద ఎత్తున జరగాల్సి ఉంది. రాష్ట్రంలో ఆర్గానిక్ వ్యవసాయం పైనా దృష్టి పెట్టాం. గ్లోబల్ కమ్యూనిటీ కోసం ఏపీ ఓ మంచి మోడల్ అవుతుంది. విధాన రూపకర్తగా ప్రజల ప్రయోజనాల కోసం మాట్లాడుతూనే పరిశ్ర మలకూ ప్రోత్సాహకాలు అందిస్తాం. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేసేందుకు ఏపీలో ఉన్న అవకాశాలు వినియోగించుకోవాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నాం. ఎక్కడికి వెళ్లినా ఏపీ పారి శ్రామికవేత్తలే కనిపిస్తున్నారు. భారతీయులు అందిస్తున్న సేవలపట్ల గర్విస్తున్నాను. భవిష్యత్‌లోనూ ఇదే తరహాలో సేవలు అందించాలి. ప్రపంచంలోని అనేక దేశాల్లో రాజకీయ అనిశ్చితి ఉంది. ప్రధాని మోదీ నాయక త్వంలో భారత్‌లో స్థిరమైన ప్రభుత్వం ఉంది'అని చంద్రబాబు అన్నారు. రెండో రోజు దావోస్‌లో మిట్టల్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, సీఈఓ ఆదిత్య మిట్టల్‌తో సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్ సమావేశమ య్యారు. ఆర్సెలర్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ సంయుక్తంగా 17.8 మిలియన్ టన్నుల కెపాసి టీతో గ్రీన్ ఫీల్డ్ స్టీల్‌ప్లాంట్‌ను ఏపీలో ఏర్పాటు చేయడానికి ఇప్పటికే అంగీకారం కుదిరిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టు ముందుకు తీసుకెళ్లే అంశంపై ముఖ్యమంత్రి బృందం చర్చలు నిర్వహించింది. మరోవైపు వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు ఘనంగా ప్రారంభమైంది. జ్యూరిచ్ కాలమానం ప్రకారం రాత్రి 8 గంటల ప్రాంతంలో దావోస్ కాంగ్రెస్ సెంటర్‌లో ప్రారంభమైన వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో రాష్ట్ర విద్య, ఐటి, ఎల క్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హాజరయ్యారు. వరల్డ్ ఎక నమిక్ ఫోరం సదస్సుకు ప్రపంచవ్యాప్తంగా హాజరైన పారిశ్రామిక వేత్తలతో పెట్టుబడుల అవ కాశాలు, పొటెన్షియల్ కొలాబరేషన్స్‌పై చర్చించారు. దావోస్ కాంగ్రెస్ సెంటర్ ప్లీనరీ హాలు లాబీలో ఏర్పాటు చేసిన నెట్ వర్కింగ్ డిన్నర్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర పరిశ్రమల మంత్రి టీజీ భరత్ హాజరయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు గల అనుకూలతలను పారిశ్రామిక వేత్తలకు సీఎం చంద్రబాబు వివరిం చారు.

# 8 రోజులు... 8.81 కోట్ల మంది..

## మహా కుంభమేళాలో పాల్గొన్న భక్తులు

ఉత్తరప్రదేశ్ :

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్‌రాజ్‌లో కన్నుల పండువగా మహా కుంభమేళా జరుగుతున్నది. రోజుకు కోటి మందికిపైగా భక్తులు ఈ మహా కుంభమేళాకు తరలివస్తున్నారు. తొలి 8 రోజుల్లోనే 8.81 కోట్ల మంది భక్తులు మహా కుంభమేళాలో పాల్గొన్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. తాజాగా అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ గౌతమ్ అదానీ మహా కుంభమేళాకు వెళ్లారు. అక్కడ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మహా కుంభమేళాలో ఇస్కాన్ టెంపుల్ వాళ్లు ఏర్పాటు చేసిన ప్రసాద వితరణ క్యాంపులో అదానీ తన సేవలు అందించారు. ప్రసాదం తయారీలో ఆయనలో పాల్గొన్నారు. ఇస్కాన్ టెంపుల్ వారితో కలిసి ఆయన ఈ సేవ చేశారు. కుంభమేళా జరిగినన్ని రోజులు అంటే జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు కూడా తమ క్యాంపులో ప్రసాద వితరణ జరు గుతుందని ఇస్కాన్ టెంపుల్ వారు తెలిపారు. గౌతమ్ అదానీ ప్రసాద తయారీ కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యాలను కింది వీడియోలో మీరు కూడా చూడవచ్చు..



**వచ్చేనెలలో 5వ తేదీన కుంభమేళాకు ప్రధాని మోదీ**

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. త్రివేణీ సంగమంలో స్నానాలు చేసేందుకు ప్రపంచం నలుమూలల నుంచి అంచనాలకు మించి తరలివస్తు న్నారు. ఈ మహాకుంభమేళాలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా పాల్గొననున్నట్లు తెలిసింది. వచ్చే నెల అంటే ఫిబ్రవరి 5వ తేదీన ప్రధాని ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిరచాయి. అదేవిధంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సైతం మహాకుంభ్‌ను సందర్శించే అవకాశం ఉందని తెలిసింది. ఫిబ్రవరి 10వ తేదీన రాష్ట్రపతి ముర్ము మహాకుంభమేళాకు వెళ్లనున్నట్లు సమాచారం. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం ఈనెల 27న మహాకుంభమేళాకు హాజరుకానున్నట్లు తెలిసింది. త్రివేణీ సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించి గంగాపూజ నిర్వహించ నున్నారు. అనంతరం అక్కడి అధికారులతో సమావేశాలు నిర్వ హించనున్నట్లు సదరు వర్గాలు తెలిపాయి. ఇక ఫిబ్రవరి 1వ తేదీన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ సైతం ప్రయాగ్‌రాజ్ వెళ్లనున్నారు. ప్రముఖుల పర్యటన నేపథ్యంలో అధికారులు నగరంలో భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. కీలక కూడళ్లు, కార్యక్రమాల వేదికలపై నిఘా పెంచారు.

# బీజేపీ చాలా ప్రమాదకర పార్టీ : కేజ్రీవాల్



**న్యూఢిల్లీ :** అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ రెండు విడత లుగా విడుదల చేసిన సంకల్ప్ పాత్ర ఇటు ఢిల్లీకి, అటు దేశానికి ప్రమాదకరమని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ హెచ్చరించారు. తాము ఉచిత విద్యను అందిస్తుంటే వాళ్లు అధికారంలోకి వస్తే ఉచిత విద్య, ఉచిత విద్యను నిలిపివేస్తారని అన్నారు. నాలుగు రోజుల క్రితం విడుదల చేసిన తొలి సంకల్ప పాత్రలో మొహల్లా క్లినిక్‌లు ఆపేస్తామని ప్రకటించారని మంగళవారంనా డిక్కడ మీడియాతో మాట్లాడుతూ కేజ్రీవాల్ చెప్పారు. బీజేపీకి అధికారం ఇస్తే ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యను సైతం నిలిపివేస్తారని అన్నారు. అర్హులైన విద్యార్థులకు మాత్రమే ఉచిత విద్య ఇస్తామంటున్నారు. బీజేపీ చాలా ప్రమాదకరమైన పార్టీ. ఆ పార్టీకి ఓటు వేస్తే మీ బడ్జెట్ తలకిందులవుతుంది. ఇక ఢిల్లీలో మీరు జీవనం సాగించలేరు'' అని ఢిల్లీ ప్రజలకు కేజ్రీవాల్ హెచ్చరిక చేశారు. తాము 18 లక్షల మంది పేద విద్యార్థులకు ఢిల్లీలో ఉచిత విద్య అందిస్తున్నామని, బీజేపీ అధికారంలోకి వస్తే ఉచిత విద్య, వైద్య సహాయం, ఉచిత విద్యుత్ నిలిపివేస్తారని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం 'సంకల్ప్ పాత్ర–2'ను బీజేపీ లోక్‌సభ ఎంపీ అనురాగ్ ఠాకూర్ మంగళవారంనాడు విడుదల చేశారు. ప్రభుత్వ సంస్థల్లో విద్యార్థులకు ఇచిత విద్య, ఆటోరిక్షా డ్రైవర్లు, డొమెస్టిక్ వర్కర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు, బీమా పథకం, ఆప్ హయాంలో జరిగిన అవినీతిపై సిట్ ఏర్పాటుకు మేనిఫెస్టో వాగ్దానం చేసింది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు 699 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఫిబ్రవరి 5న ఓటింగ్ జరుగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడతాయి. ఢిల్లీలో 15 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. ఆప్ 2015 అసెంబ్లీ ఎన్నికల్లో 67 సీట్లు, 2020 ఎన్నికల్లో 62 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 8 సీట్లకే పరిమితమైంది.

## యువ మౌంటైనర్ యశ్వంత్ నాయక్ ధైర్యసాహసాలను మెచ్చుకున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

### - సంకల్పం ముందు పర్వతాలు సైతం చిన్నబోయాయి



**డోర్నకల్ /మరిపెడ జనవరి 21(నినాదం న్యూస్):** ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహిం చాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న గిరిజన యువ పర్వతరోహకుడు భూక్యా యశ్వంత్ నాయక్ హైదరాబా దులో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడును ఇంటిలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించారు.గతంలో అధిరోహించిన పర్వతాల ఫోటోలను చూసి అభినందించారు.గతంలో పర్వతాలు ఎక్కిన అనుభవాలను అడిగి తెలుసుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఎవరెస్టు శిఖరం అధిరోహించడానికి అయ్యే ఖర్చులను అడిగి తెలుసుకుని ఆర్థికంగా ఆదుకుంటానని సానుకూలంగా స్పందించారు.అతి చిన్న వయసులో చేస్తున్న ధైర్య సాహసాలను మెచ్చుకున్నారు. మంచు పర్వతాలను అధిరోహించడం ఎంతో కష్టంతో కూడుకున్న పని అని ప్రాణాలను సైతం ప్రాణంగా పెట్టి పర్వతాలను అధిరోహించి ఎన్ని కష్టాలు ఎదురైనా వెనకడుగు వేయకుండా ముందుకు సాగుతున్న యశ్వంత్ నాయక్ ధైర్యానికి పలువురు మెచ్చుకుంటున్నారు. యువ మౌంటైనర్ యశ్వంత్ తల్లితండ్రులు మాట్లాడుతూ మారుమూల నిరుపేద గిరిజన కుటుంబంలో పుట్టిన భూక్యా జ్యోతి రామ్మూర్తిల కుమారుడు యశ్వంత్ నాయక్ విద్యార్థి దశ నుండే పర్వతాలను అధిరోహించాలనే సంకల్పంతో తన ప్రయాణానికి ఆర్థికంగా ఎన్ని కష్టాలు ఎదురైనా వెనకడుగు వేయకుండా ఎక్కడ కూడా నిరీక్షణ చెందకుండా ముందుకు సాగడాన్ని పలువురు మెచ్చుకుంటున్నారన్నారు.పేద కుటుంబంలో జన్మించిన యశ్వంత్ ను తన కల సహకారం కోసం ఇప్పటి వరకు ముందు కూడా ఆర్థికంగా సహాయ సహకారాలు అందించిన వారికి ధన్యవాదములు తెలియజేస్తూ జీవితాంతం రుణపడి ఉంటామని వేడుకున్నారు.పేదరికాన్ని జయించి లక్ష్య సాధన వైపు అడుగులు వేస్తూ విజయ కెరటాన్ని అందుకోవడానికి మరికొద్ది దూరంలో ఉన్న యశ్వంత్ నాయక్ అందరి ఆశీస్సులు అందుకొని విజయాన్ని చేరుకుంటారన్నారు....

## ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### -ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి, జనవరి 21 (నినాదం న్యూస్):** ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26 నుండి అమలు చేయబోతున్న నాలుగు సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రజా ప్రభుత్వంలో అర్హులైన నిజమైన లబ్ధిదారులందరికీ అందేలా చూస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపికపై గ్రామ పంచాయతీ ఆవరణలో ఆ గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26 నుండి ఈ నాలుగు పథకాలను ప్రారంభించనున్నదని, పథకాల అమలులో భాగంగా ఈరోజు నుండి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో గ్రామస్తులను, ఇందిరమ్మ కమిటీలను భాగస్వాములను చేయాలన్నారు. కొత్తగా ప్రారంభించబోయే నాలుగు పథకాలు ఓ అద్భుతమని కార్యక్రమం అని, ఈ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందని ఎమ్మెల్యే అన్నారు. రాబోయే నాలుగేళ్లలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

**కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ...**


భూపాలపల్లి గ్రామీణ మండలం ఎస్.యం కొత్తపల్లి గ్రామ శివారులోని సోలిపేట తాటి వనం(కల్లు మండువా) వద్ద భూపాలపల్లి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 82 మంది కల్లు గీత కార్మికులకు మంగళవారం సాయంత్రం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాటమయ్య రక్షణ కిట్లని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గౌడన్నలు తమ వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి కల్లు తీసే క్రమంలో ఆకస్మికంగా ప్రమాదాలు జరిగి చనిపోవడం, శాశ్వత వైకల్యానికి గురి కావడం జరుగుతుందని అన్నారు . ఇది గమనించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం దృష్టి సారించి, వారి భద్రత కొరకు సేఫ్టి కిట్లను తయారు చేయించి వారి కుల దైవం అయిన కాటమయ్య పేరు పెట్టి కాటమయ్య రక్షణ కవచం పేరుతో గౌడన్నలకు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో ఒక్కో కిట్‌లో మొత్తం ఆరు పరికరాలు ఉంటాయని అన్నారు. తాడు, క్లిప్పులు, హ్యాండిల్స్, స్లింగ్ బ్యాగ్, లెగ్ లూప్ వంటివి వేర్వేరుగా ఉంటాయని తెలిపారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**నర్సంపేట, జనవరి 21(నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పై మంగళవారం నల్లబెల్లి మండలం రెలకుంట, హర్షణపల్లి లో మంగళవారం గ్రామ సభజరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, ఇందిరమ్మ ఇండ్ల నోడల్ అధికారి జడ్పి సీఈవో రాంరెడ్డి, మండల తహశీల్దార్ కృష్ణ,మండల ప్రత్యేక అధికారి సీపీఓ గోవిందరాజన్ సంబంధిత అధికారులు, పంచాయితీ సెక్రటరీ లు,వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అంతా అయోమయంలో ప్రభుత్వం



**నూతనకల్ జనవరి 21(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి చేయలేదని మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బత్తుల విద్యాసాగర్ అన్నారు. నేటి నుంచి జరిగే గ్రామ, వార్డు సభల్లో అర్హులైన లబ్ధిదారుల జాబితాను ఏ విధంగా సిద్ధం చేశారన్న దానిపై అయోమయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామసభల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడం కోసం నేడు గ్రామసభలు నిర్వహించడం వెనక ఆంతర్యాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని ప్రజాపాలన పేరుతోటి నేడు రేషన్ కార్డులు, రైతు భరోసా,ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పేరుతో లబ్ధిదారుల్ని మోసం చేస్తూ రాజకీయంగా అనర్హులను ఎంపిక చేసుకుని నిజమైన లబ్ధిదారుని మోసం చేస్తున్నారని . గ్రామ సభల ద్వారా నిజమైన లబ్ధిదారులు ఎంపిక చేసి అనర్హులను తొలగించాలని రాజకీయ జోక్యం లేకుండా పేద ప్రజల అందరికీ అన్ని రకాల పథకాలను అందేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జాతరకు మౌలిక వసతులు కల్పిస్తా



**నూతనకల్ జనవరి 21(నినాదం న్యూస్):** తానంచర్ల గంగమ్మ జాతరకు మాచనపల్లి గ్రామ ప్రజల కోరిక మేరకు భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తానని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతర నిర్వహణకు ఇబ్బందులకు లేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటామని అవసరమైన మేరకు తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేస్తామని అధికారులతో మాట్లాడి విద్యుత్ సౌకర్యం వచ్చేటట్టు చేస్తామన్నారు. వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకునేటట్టు చేస్తామన్నారు. ఈనాటి కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, పూజారులు, గ్రామ పెద్దలు, యాదకుల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై ఆందోళన చెందవద్దు



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు ఆందోళన చెందవద్దని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శానబోయిన అశోక్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ జనవరి 26 నుంచి అమలు చేసే ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు అందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుందని అన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ సభలు ,వార్డు సభలు ప్రారంభం అయ్యాయని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు రాని వారి అధికారులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రాష్ట్ర మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ములుగు జిల్లా అభివృద్ధి పథంలో దూసుకు వెళుతుందని, నిరంతరం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని, అర్హులైన ప్రతి ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన తెలిపారు. ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని, బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పదేండ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న 10 వేల రూపాయలను 12 వేలకు పెంచడం జరిగిందని, దేశంలోనే మొదటి సారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. రైతులకు 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేయడం జరిగిందని, ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, సన్నవడ్లకు 500 బోనస్ అందించిందని, గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం సేకరణ చేసిన 48 గంటల్లోపు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వానికి ఆర్థికపరమైన ఇబ్బందులున్నా ఈ నెలలో మరో 4 పథకాల అమలుకు అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఎవరూ ఆందోళన చెందవద్దని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలే



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పథకాలపై నిర్వహించే గ్రామసభల్లో ప్రజలు పాల్గొని సంక్షేమపథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దినసరి సూర్య అన్నారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మంగళవారం నుంచి తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తున్నాయని, ఈ గ్రామ సభల్లో నాలుగు సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్దిదారులను గుర్తించడం జరుగుతుందని, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోని వారు ఈ గ్రామసభలో అధికారులకు దరఖాస్తు అందజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో రేషన్ కార్డులు రాని వారు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని చెప్పారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలంలోనే అనేక పథకాలు అమలు చేసిందని, రాబోయే రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి సీతక్క రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించి అండగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ , మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా , నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి , పీఏసీఎస్ వైస్ చైర్మన్ మర్రి రాజు యాదవ్ , యూత్ కాంగ్రెస్ కార్యదర్శి నేపాల్ రావు, కోశాధికారి అన్వేష్ , మాజీ ఎంపీటీసీ తిరుపతి రెడ్డి, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు, యూత్ మండల ఉపాధ్యక్షుడు రాజు, యూత్ సెక్రటరీ శ్రావణ్ , జిల్లా నాయకులు భిక్షపతి, సందీప్ తో పాటు పాల్గొన్నారు.

## పథకాల కోసం అర్హులు దరఖాస్తు చేసుకునేలా అవగాహన

**నర్సంపేట, జనవరి 21(నినాదం న్యూస్):** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులు దరఖాస్తు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట నియోజకవర్గం లోని దుగ్గొండి మండలం చాపలబండ గ్రామంలో గ్రామసభ మంగళవారం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్ళు 4 పథకాలు అమలులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదన్నారు. కాంగ్రెస్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులతో కలిసి కాంగ్రెస్ కుటుంబ సభ్యులు నేటి నుంచి మొదలయ్యే గ్రామ సభలో భాగస్వాములు కావాలన్నారు.ఈనెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోస,రైతు భరోస,నూతన రేషన్ కార్డుల పంపిణీ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ క్రమంలో అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరు లేని పథకాలకు అర్హులైన లబ్ధిదారులను దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.పథకాల కోసం దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు.నేటి నుంచి ఈ నెల 26 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్న తరుణంలో సభలలో సైతం దరఖాస్తు చేసుకోవచ్చని లబ్ధిదారులకు సూచించారు. దీనిపై అర్హులు ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సాగుభూములకే రైతు భరోసా ఇవ్వడం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మొదటి విడతలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతను ఇవ్వడం,భూమి లేకుండా ఉపాధి హామీ పనిచేసుకునే నిరుపేదలకు ఆర్థిక భరోసా ఇవ్వడం,గత పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు ఇవ్వడం లాంటి పథకాలు ప్రవేశ పెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారు.

**CORRIGENDUM**

Muthoot Finance

Muthoot Finance Ltd.
Gold Auction Notice
GST : 36AABCT0343B1ZZ

Registered Office: 2nd Floor,Muthoot Chambers, Banerji Road, Kochi - 682 018, Kerala, India, CIN:L65910KL1997PLC011300. Ph: +91484 2396478.2394712, Fax:+91 4842396506, mails@muthootgroup.com, www.muthootfinance.com

All our esteemed customers are hereby informed that the gold auction of the various accounts of the following branches which is conducted on various dates (13.11.2024, 14.11.2024 ,15.11.2024 & 16.11.2024) is not finalized and the same will be re-auctioned as per the following. In case of any branch not being auctioned, the same will be again auctioned within in 7 working days on the same terms and conditions without any further notice

**Old Auction Date:-15.11.2024,02:00PM , New Auction Date:- 29.01.2025,02:00PM, Auction Centre : సూర్యపేట్ - ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 1-4-249/154/డి, డి1, ఇ మరియు ఎఫ్ శివసాయి కాంప్లెక్స్, కుడకుడ రోడ్, సూర్యపేట్, 508213 (సూర్యపేట్ జిల్లా) (3483)**
హుజూర్ నగర్(TE)(4788)- MDL- 192, TWS- 6, నేరేడుచర్ల(TE)(4479)- SRS- 37, 311, MHL- 216, సూర్యాపేట(AP)(3483)- MAL- 22542, 23692, MDL- 434, SRS- 55, 117, 304, MDD- 210, SBS- 67, సూర్యాపేట - చర్చ్ రోడ్(5001)- MHL- 756, సూర్యాపేట - నల్లాల భావి రోడ్డు(3517)- MAL- 20111, 21054, MSL- 30819,
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- నేరేడుచర్ల(TE)(4479)- MSL- 13391,

**Old Auction Date:-16.11.2024,12:00PM , New Auction Date:- 30.01.2025,12:00PM, Auction Centre : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 6-3-53/4 నెహ్రూ సెంటర్, మెహబూబాబాద్, 506101 (మహబూబాబాద్ జిల్లా) (3176)**
మహబూబాబాద్-నెహ్రూ సెంటర్(3176)- MAL- 29110, 29783, మహబూబాబాద్ - బస్ స్టాండ్ రోడ్(4885)- MAL- 4325, 6477, 6478, MHP- 98, MSL- 3931, 4102, MDL- 46, SRS- 32, మరిపెడ బంగ్లో(TE)(4713)- MAL- 11997, 15286, MDL- 286, తొర్రూర్(AP)(3758)- MSL- 14000, SRS- 82, 26, MHL- 309, BTN- 48, డోర్నకల్(TE)(5094)- MAL- 930, SRS- 30,

**Old Auction Date:-14.11.2024,10:00AM , New Auction Date:- 28.01.2025,10:00AM Auction Centre : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, #8-7-152 నుండి 158, మొదటి అంతస్తు, సునీల్ థియేటర్ పక్కన, స్టేషన్ రోడ్-506002 (వరంగల్ జిల్లా) (2241)**
హనంకొండ-ఏనుగులగడ్డ(2469)- MAL- 15497, 15551, MSL- 37424, 37607, MDL- 786, SRS- 86, 195, 233, 234, 268, 740, MHL- 78, 576, 1458, 1522, SBS- 94, హనంకొండ-నైమ్ నగర్(2257)- MHP- 372, MSL- 26345, SRS- 66, 345, TMS- 44, WBP- 225, హనంకొండ-సుబేదారి(3794)- MSL- 20108, MDL- 252, SRS- 140, 52, 174, MHL- 1052, కాశీబుగ్గ(AP)(4435)- MHL- 711, నర్సంపేట్(AP)(3997)- MAL- 12205, 13063, MDL- 312, SRS- 58, 187, MHL- 153, పర్కల్(AP)(3371)- MAL- 19517, MSL- 20613, MDL- 583, SRS- 1, 378, MDD- 188, TMS- 14, వరంగల్-హనంకొండ-NGOs కాలనీ(2780)- MSL- 28494, 28781, 28871, MDL- 456, SRS- 120, 121, MHL- 496, 975, వరంగల్-స్టేషన్ రోడ్(2241)- MAL- 10656, MDL- 145, MHL- 757, SBS- 15, వరంగల్-SVN రోడ్(2240)- MAL- 6079, MHP- 66, MSL- 11973, MDL- 75, MDD- 159, వరంగల్-అండర్ బ్రిడ్జ్ రోడ్(2253)- MAL- 13990, 15249, 15299, MSL- 28224, NCA- 68, SRS- 191, 231,

**Old Auction Date:-15.11.2024,10:00AM , New Auction Date:- 29.01.2025,10:00AM, Auction Centre : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-102, మొదటి అంతస్తు, హైదరాబాద్ మెయిన్ రోడ్, స్టేషన్ ఘన్‌పూర్ - జనగాం, తెలంగాణ-506143 (జనగాం జిల్లా) (2860)**
జనగాం(AP)(3302)- MHP- 200, పాలకుర్తి(TE)(5037)- MAL- 1907, స్టేషన్ ఘన్పూర్-(AP)(2860)- MAL- 17257, SRS- 45, MHL- 1035, MDD- 101,
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- జనగాం(AP)(3302)- MHL- 3707, స్టేషన్ ఘన్పూర్-(AP)(2860)- MSL- 22371, 22639,

**Old Auction Date:-13.11.2024,12:00PM , New Auction Date:- 27.01.2025,12:00PM, Auction Centre : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-1-94, మస్జిద్ చరస్తా, పెద్దపల్లి, 505172 (పెద్దపల్లి జిల్లా) (4005)**
గోదావరిఖని(AP)(3085)- MSL- 27263, SRS- 175, 500, MDD- 56, పెద్దపల్లి(AP)(4005)- MAL- 7989, రామగుండం(AP)(3864)- MAL- 7743, 8556, MSL- 15755, 15918, SRS- 216, 198, మంథని(TE)(4837)- MHP- 47, MSL- 3299, SRS- 226, 162, MHL- 251, 367, WBP- 58,
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- గోదావరిఖని(AP)(3085)- MSL- 32696,

**Old Auction Date:-13.11.2024,01:00PM , New Auction Date:- 27.01.2025,01:00PM, Auction Centre : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నెం.11, 1వ అంతస్తు, ఇన్స్పెక్షన్ బంగ్లా దగ్గర, ఎస్.హెచ్. రోడ్ నెం.7, మంచిర్యాల్-504208 (మంచిర్యాల్ జిల్లా) (3594)**
చిన్నూర్(AP)(3700)- MAL- 17809, 19084, SRS- 344, MHL- 763, లక్సెట్టిపేట్(AP)(4334)- MDL- 55, 56, SRS- 31, మంచిర్యాల్-ఇన్స్పెక్షన్ బంగ్లా(3594)- MSL- 23547, SRS- 138, 561, 734, మంచిర్యాల్(AP)(2488)- MDL- 584, SRS- 99, MHL- 283, నస్పూర్(TE)(4986)- MAL- 1955, SRS- 46,

**Old Auction Date:-16.11.2024,04:00PM , New Auction Date:- 30.01.2025,04:00PM, Auction Centre : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డీ. నెం. 6-4-88, 1వ అంతస్తు, వెంకటేశ్వర సదన్, గణేష్ బస్తీ, కొత్తగూడెం-507101 (కొత్తగూడెం జిల్లా) (1627)**
అశ్వరావుపేట(AP)(3279)- MDL- 55, భద్రచలం(4223)- MSL- 14349, MDL- 140, SRS- 74, 227, కొత్తగూడెం(AP)(1627)- MDL- 339, పాల్వంచ(AP)(2492)- MSL- 17970, MDL- 95, ఎల్లందు(AP)(3435)- MAL- 21440, 22585, SBS- 40, మణుగూరు(TE)(4602)- MAL- 4901, 5708, 5766, SRS- 17, 315, MHL- 591, 807, 919, MDD- 29, TON- 13,

**Old Auction Date:-13.11.2024,10:00AM ,New Auction Date:- 27.01.2025,10:00AM, Auction Centre : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, నెం: 3-1-879 నుండి 884, మొదటి అంతస్తు, సి.వి.ఆర్.ఎస్. రోడ్, కరీం నగర్-505001 (కరీం నగర్ జిల్లా) (2260)**
చొప్పదండి(AP)(4440)- MSL- 7806, MHL- 471, 669, 706, గంగాధర X రోడ్డు(AP)(4025)- MAL- 9589, SRS- 358, హుజురాబాద్(AP)(2936)- MAL- 15159, SRS- 36, 70, 202, జమ్మికుంట(AP)(4044)- MSL- 18033, 18332, కరీంనగర్-గడియార స్తంభం(2611)- MHP- 300, MDL- 445, MHL- 862, 953, WBP- 133, కరీం నగర్-CVRN రోడ్(2260)- MSL- 23595, SRS- 226, MHL- 745, కోతిరాంపూర్(TE)(4709)- MAL- 3061,

**Old Auction Date:-16.11.2024,02:00PM , New Auction Date:- 30.01.2025,02:00PM, Auction Centre : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 8-2-162, మొదటి అంతస్తు, నార్త్ కార్పొరేషన్ బ్యాంక్, వైరా రోడ్, ఖమ్మం, 507001 (ఖమ్మం జిల్లా) (4265)**
ఖమ్మం - డిపో రోడ్డు(5036)- TON- 15, ఖమ్మం(1015)- SRS- 305, మధిర(AP)(2311)- MAL- 9029, MSL- 13937, MDL- 165, SRS- 256, 286, MHL- 261, 421, MDD- 111, సతుపల్లి(AP)(3138)- MAL- 9048, 9800, MSL- 13469, SRS- 89, MHL- 989, వైర(TE)(4751)- MHL- 191, వైరా రోడ్ - ఖమ్మం(4265)- MSL- 13839, SRS- 68, ఖమ్మం-ముస్తఫా నగర్(3638)- MAL- 8518, నేలకొండపల్లి(TE)(4755)- SRS- 74,
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- ఖమ్మం-ముస్తఫా నగర్(3638)- MSL- 16059,

Place : WARANGAL
Date : 22.01.2025

Muthoot Finance Ltd,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2,
Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62

SMFG IndiaCredit

**SMFG INDIA CREDIT COMPANY LIMITED**
***(Formerly Fullerton India Credit Company Limited)***

కార్పొరేట్ ఆఫీస్: 10వ అంతస్తు, ఆఫీస్ నం. 101, 102 & 103, 2 నార్త్ అవెన్యూ, మేకర్ మాక్సిటీ, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఈ), ముంబయి- 400051.

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**
**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1) క్రింద)**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్), రిజిస్టర్డ్ కార్యాలయము: కామర్‌జోన్, ఐటి పార్క్, టవర్ బి, 1వ అంతస్తు, నెం. 111, మౌంట్ పూనమల్లె రోడ్, పోరూర్, చెన్నై-600116 మరియు కార్పొరేట్ ఆఫీస్: 10వ అంతస్తు, ఆఫీస్ నం. 101, 102 & 103, 2 నార్త్ అవెన్యూ, మేకర్ మాక్సిటీ, బాంద్రకుర్ల కాంప్లెక్స్, బాంద్ర (ఈ), ముంబయి-400051 యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం దిగువ రుణగ్రహీత(లు)ను క్రింద నోటీసులో తెలిపిన బకాయి మొత్తం మును నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు & రుణ ఖాతా నెంబర్ | డిమాండ్ నోటీస్ తేది మరియు మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|
| 1.అల్ ముంతాజ్ కేఫ్ 2. నజీమ బేగం 3. అస్లాం బిన్ అలీం ఎల్ఏఎన్: 214320911342083 | 08.11.2024. 04.11.2024 నాటికి రూ.50,64,786/- (రూపాయలు యాభై లక్షల అరవై నాలుగు వేల ఏడు వందల ఎనభై ఆరు మాత్రమే) | 18.01.2025 |
| స్థిరాస్తి వివరణ: తెలంగాణ, సికింద్రాబాద్, చిల్కల్‌గూడ వద్ద ఉన్న 100 చ.గ.ల విస్తీర్ణము గల నెం. 11-4-500 గల ఇంటి ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ఇంటి నెం. 11-4-499, దక్షిణం: ఇంటి నెం. 11-4-501, తూర్పు: మున్సిపల్ సర్వీస్ లేన్, పడమర: 30 వెడల్పు రోడ్డు. | | |

| రుణగ్రహీత పేరు & రుణ ఖాతా నెంబర్ | డిమాండ్ నోటీస్ తేది మరియు మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|
| 1. మీనాక్షి ట్రాన్స్‌పోర్ట్ 2. శ్రీనాథ్ గ్లాస్ వర్క్స్ 3. పిడుగు శివ కుమార్ 4. పిడుగు శ్రీనాథ్ 5. పిడుగు నాగమణి ఎల్ఏఎన్: 173320910575142, 173320910719495, 214321310995766 | 03.07.2023. 30.06.2023 నాటికి రూ.56,88,106.58/- (రూపాయలు యాభై ఆరు లక్షల ఎనభై ఎనిమిది వేల నూట ఆరు మరియు పైసలు యాభై ఎనిమిది మాత్రమే) | 18.01.2025 |
| స్థిరాస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా (పూర్వపు రంగారెడ్డి జిల్లా క్రింద), ఉప్పల్ మండలం, జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ (పూర్వపు కాప్రా మున్సిపాలిటీ) క్రింద నాచారం గ్రామం, బాబా నగర్, బ్లాక్ నెం.6 వద్ద ఉన్న 150 చ.గ.ల విస్తీర్ణము గల సర్వే నెం.లు 37, 39 & 40 లలోని ప్లాట్ నెం.40 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 36, దక్షిణం: 15' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.41, పడమర: 25' వెడల్పు రోడ్డు. | | |

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

ప్రదేశం: తెలంగాణ,
తేది: 22.01.2025

సం/- అధీకృత అధికారి
SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్)

**దివ్యశక్తి లిమిటెడ్**
(పూర్వపు దివ్యశక్తి గ్రానైట్స్ లిమిటెడ్)
దివ్యశక్తి కాంప్లెక్స్,
ఫ్లాట్ నెం.లు 301-304, 3వ అంతస్తు,
7-1-58, అమీర్‌పేట్,
హైదరాబాద్-500 016. ఇండియా
CIN No: L99999TG1991PLC012764

**నోటీసు**

సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (LODR) రెగ్యులేషన్స్, 2015 లోని రెగ్యులేషన్ 33ని రెఫర్ చేసి పరిశీలిస్తూ ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా **31 డిసెంబర్, 2024** నాటి త్రైమాసికపు ముగింపు కొరకు ఆడిట్ కానీ ఆర్థిక ఫలితాల ఆమోదించి మరియు రికార్డులలోకి తీసుకొనుటకు హైదరాబాద్ వద్ద వీడియో కాన్ఫరెన్సింగ్ (VC)/(OVAM) ఇతర ఆడియో విజ్యువల్ విధానాల ద్వారా **30.01.2025న ఉ॥ 10.30 గం॥లకు** కంపెనీ యొక్క బోర్డు డైరెక్టర్ల సమావేశమును నిర్వహించబడును.

**దివ్యశక్తి లిమిటెడ్ తరపున**
ఎన్. హరి హర ప్రసాద్
మేనేజింగ్ డైరెక్టర్
DIN 00354715

ప్రదేశము: హైదరాబాద్
తేది: 21.01.2025

**లక్ష్మీ ఫైనాన్స్ & ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్**
CIN: L65920TG1923PLC000044
రిజిస్టర్డ్ ఆఫీస్: 1-10-60/3, "సూర్యోదయ", 1వ అంతస్తు, బేగంపేట్, హైదరాబాద్-500 016. టెలి నం. 040-27760301/27767794, ఫోన్ నం. 040-27767793,
ఇ-మెయిల్: lakshmi_lfic@yahoo.com, వెబ్‌సైట్: www.lakshmifinance.org.in

**పోస్టల్ బ్యాలెట్ ఫలితములు**

కంపెనీలు (మేనేజ్‌మెంట్ & అడ్మిన్‌స్ట్రేషన్) రూల్స్ 2014తో చదువబడుతు కంపెనీల చట్టం 2013 లోని సెక్షన్ 110 ను అనుసరిస్తూ రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ రూపంలో కంపెనీ యొక్క సభ్యుల ద్వారా ఆమోదించి తేది 08 నవంబర్, 2024 నాటి పోస్టల్ బ్యాలెట్ నోటీసు ప్రకారం ప్రతిపాదించిన తీర్మాణం.
తేది 20 జనవరి, 2025న స్క్రూటినైజర్ రిపోర్ట్ ఆధారంగా శ్రీమతి ఎన్. మాధవి, ప్రొప్రైటర్, మెస్సర్స్ ఎన్. మాధవి & అసోసియేట్స్, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీ ద్వారా కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలంవద్ద తేది 21 జనవరి, 2025 మ॥ 12.00 గం.లకు పోస్టల్ బ్యాలెట్ యొక్క ఫలితములను ప్రకటించినారు.

| వివరములు | వాటాదారుల సంఖ్య | ఈక్విటీ షేర్ల సంఖ్య | ఈక్విటీ షేర్లపై చెల్లించిన విలువ (రూ.) | ఈక్విటీ క్యాపిటల్ పై మొత్తం చెల్లించిన % |
|---|---|---|---|---|
| (ఎ) మొత్తం ఓట్లు | 64 | 692899 | 6928990 | 23.10 |
| (బి) తీసినవి-చెల్లుబాటుకానివి | 0 | 0 | 0 | 0 |
| (సి) నికరముగా చెల్లుబాటైన ఓట్లు | 64 | 692899 | 6928990 | 23.10 |

స్క్రూటినైజర్ రిపోర్ట్ ప్రకారం వారి పేర్లతో నమోదైన వాటాలపై చెల్లించిన విలువ ఆధారంగా వాటాదారుల ఓటింగ్ హక్కులను లెక్కించినారు, తీర్మానములకు సంబంధించి మొత్తం చెల్లిబాటైన ఓట్లపై అనుకూల మరియు& వ్యతిరేక ఓట్ల శాతం ఈక్రింది విధముగా ఉన్నవి.

| తీర్మానముల సంఖ్య | మొత్తం చెల్లుబాటైన ఓట్లు (ఎ) | అనుకూలముగా వేసిన ఓట్లు (బి) | వ్యతిరేకముగా వేసిన ఓట్లు (సి) | అనుకూలంగా వేసిన ఓట్లు (బి/ఎ *100) | వ్యతిరేకముగా వేసిన ఓట్లు (సి/ఎ *100) |
|---|---|---|---|---|---|
| 1 | 692899 | 662293 | 30606 | 95.58 | 4.42 |

అవసరమైన మెజారిటీతో వాటాదారుల ద్వారా ప్రత్యేక తీర్మానముతో ఆమోదించడమైనది.

లక్ష్మీ ఫైనాన్స్ & ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్
సం/-
కె. హరిశ్చంద్రప్రసాద్
మేనేజింగ్ డైరెక్టర్ (DIN No. 00012564)

ప్రదేశం: హైదరాబాద్
తేది: 21జనవరి, 2025

## గార్మెంట్స్ షాపులో చోరీ



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 21 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ నగరంలో దొంగలు రెచ్చిపోయారు. నగరంలోని జవహర్ రోడ్డు( పూసలగల్లి) లో చోరీకి పాల్పడ్డారు. సోమవారం రాత్రి జేడి గార్మెంట్స్ షాపు షట్టర్లను రాడ్లతో లేపి చోరీకి పాల్పడ్డారు. రెడిమేడ్ బట్టలతో పాటు సెల్ ఫోన్ చోరీకి పాల్పడినట్లు తెలిసింది. మంగళవారం ఉదయం ఈ విషయం వెలుగు చూసింది . షాప్ యజమాని జావీద్ ఫిర్యాదు మేరకు 1వ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- **నిజమైన అర్హులకు సంక్షేమ ఫలాలను అందజేస్తాం**
- **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు. మంగళవారం ములుగు మండలం జీవింతరావుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పలు పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం మరో నాలుగు పథకాలను ఈ నెల 26 నుండి అర్హులకు అందించడానికి జిల్లా వ్యాప్తంగా ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. గ్రామ సభలు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు నిజమైన అర్హులను గుర్తించడానికి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. గ్రామసభల అనంతరం ఎంపిక చేసిన అర్హులపై ఎలాంటి అభ్యంతరాలను అధికారులకు తెలియజేయాలని, పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరమే సంబంధిత పథకాల అర్హులను ప్రకటించడం జరుగుతుందని స్పష్టం చేశారు. సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సాగు భూమి లేకుండా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి కొమురయ్య, ఎంపీ ఓ రహీం పంచాయితి కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా అర్హుల ఎంపిక..

- పథకాల అమలు నిరంతర ప్రక్రియ
- నూతన కార్యక్రమాల లబ్ధిదారుల జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి
- గ్రామ/ వార్డు సభలలో పాల్గొన్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఖమ్మం, జనవరి 21( నినాదం న్యూస్):** ప్రభుత్వ పథకాల అమలుకు పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామం, ఖమ్మం నగరం 6వ డివిజన్ లో నాలుగు నూతన పథకాల అమలుపై నిర్వహించిన గ్రామ/ వార్డు సభలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న నాలుగు పథకాల అర్హుల ప్రాథమిక జాబితాను పరిశీలించి చేర్పులు, మార్పులు ఏవైనా ఉంటే చర్చ పెట్టుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల మార్గదర్శకాలను గ్రామ వాట్సప్ గ్రూపులు, న్యూస్, అధికారుల ద్వారా తెలియజేశామని అన్నారు.4 నూతన కార్యక్రమాలకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన చేసి లబ్ధిదారుల యొక్క ప్రాథమిక జాబితా గ్రామసభలలో పెడుతున్నామని, ఎక్కడ ఎటువంటి దాపరికాలు లేకుండా, పూర్తి పారదర్శకంగా ప్రజలకు తెలిసేలా పథకాల అమలు ఉంటుందని, జాబితాలో అనర్హులు ఎవరైనా ఉంటే వివరాలు అందించాలని మళ్లీ విచారణ చేయిస్తామని అన్నారు. ప్రాథమిక జాబితాలో అర్హులు ఎవరైనా లేని పక్షంలో గ్రామ సభలలో లేదా ఎంపీడీవో కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయాలలో ఉన్న ప్రజా పాలన కేంద్రాలలో మళ్లీ దరఖాస్తులను తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఆ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి పథకాల లబ్ది చేకూరుస్తామని అన్నారు. గ్రామ సభ/వార్డు సభల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసినట్లు, జాబితా లో పేర్లు సరిచూసుకోనుటకు, జాబితాలో పేర్లు లేని వారికి దరఖాస్తు పెట్టుకొనుటకు అధికారులు సహకరిస్తారని కలెక్టర్ తెలిపారు.ప్రస్తుతం గ్రామ సభలలో పెట్టిన జాబితా, ప్రాథమిక జాబితా మాత్రమేనని తుది జాబితా కాదని, ప్రజలు ఎవరు ఆందోళన చెందకుండా ఉండాలని, పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, అర్హులందరికీ పథకాలు అందుతాయని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం రూరల్ మండల ప్రత్యేక అధికారిణి/జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ కుమార్, ఏపీఎం శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం





- అర్హులందరికీ పథకాలు అందిస్తాం
- గ్రామసభల్లో ఎమ్మెల్యే హామీ

**మణుగూరు, జనవరి 21(నినాదం న్యూస్) :** పేదల శ్రేయస్సు రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆరు గ్యారంటీ పథకాల్లో పేదలకు న్యాయం చేసి తీరుతామని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. మంగళవారం మణుగూరు మండలంలో జరిగిన ప్రజా పాలన పథకాలు అమలు గ్రామసభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచే తప్పకుండా అమలు చేస్తున్నామని ఇందులో ఎటువంటి అపనమ్మకాలను కలిగి ఉండొద్దని ఆయన స్పష్టం చేశారు. ఇచ్చిన మాటకు రాష్ట్ర ప్రభుత్వము రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని కల్లబొల్లి మాటలు చెప్పే ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మకండి అని ఆయన విజ్ఞప్తి చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేని నాయకులు ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాయని ఆయన ఎద్దేవా చేశారు . ఇచ్చిన హామీలను ఒక్కటొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నామని ఆయన అన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు తెల్ల రేషన్ కార్డులు రైతుబంధు పథకాన్ని అలాగే రాబోయే రోజుల్లో వృద్ధాప్య పెన్షన్ కూడా పెంచుతామని ఆయన హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలను అమలు చేయని టిఆర్ఎస్ పార్టీ ఇపుడు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూడలేక లేనిపోని అబండాలు చేస్తుందని అని విమర్శించారు. పేద ప్రజలకు కావలసిన అన్ని అవసరాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి నెరవేర్చి తీరుతారని ఆయన నమ్మబలికారు. అవసరం కొద్దీ కాలం కొద్ది మోసపూరిత వాగ్దానాలతో కాలం గడిపే టిఆర్ఎస్ పార్టీకి రాబోయే స్థానిక సంస్థలఎన్నికల్లో బుద్ధి చెప్పు తీరుతామని ఆయన హెచ్చరించారు. స్థానిక సంస్థలు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతిపక్ష పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారిపేర్లు రాకపోతే గ్రామసభల్లో దరఖాస్తు చేసుకుంటే ప్రతి ఒక్క నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వము ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటితో ముగియవని నిరంతర ప్రక్రియని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీల మాటలు విని మోసపోవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఏ విధంగా అమలు చేస్తుందో అందరికీ తెలిసిన విషయమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టే ముందు కాంగ్రెస్ ప్రభుత్వానికి టిఆర్ఎస్ పార్టీ 7 లక్షల కోట్ల రూపాయల అప్పుతో వదిలివేసి వెళ్లడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. లక్షల కోట్లు అప్పు తీర్చేందుకు వాటి వడ్డీలు నెలవారి చెల్లించేందుకే రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయం సగం అప్పులు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ విషయాన్ని వదిలేసి ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూడలేక కుటిల రాజకీయాలు చేస్తున్నాయని ఆయన అన్నారు. ఇప్పటికైనా అర్హులైన వాళ్ళందరికీ సంక్షేమ పథకాల అందించి తీరుతామని ఇందులో భయపడాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు ఎంఈఓ వెంకటేశ్వరావు స్పెషల్ ఆఫీసర్ ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# పసుపుబోర్డు ఏర్పాటులో ఎమ్మెల్సీ కవిత కృషి ఎనలేనిది

- నగర మేయర్ దండు నీతూ కిరణ్



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 21 (నినాదం న్యూస్) :** పసుపు బోర్డు ఏర్పాటులో ఎమ్మెల్సీ కవిత కృషి ఎవరు కాదనలేని సత్యమని నగర మేయర్ దండు నీతూ కిరణ్ అన్నారు. నగరంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఆమె మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్సి కవిత పసుపు బోర్డు ఏర్పాటు స్వాగతిస్తునామని తెలిపి పసుపు పంటకు మద్దతు ధర, పసుపు దిగుమతులను కట్టడి చేసే విధంగా కృషి చేయాలని చేసి సూచనను, పసుపు బోర్డు ఏర్పాటుకు తాను చేసిన కృషిని చెప్పుకుంటే మీకు వచ్చిన నష్టమేంటని ప్రశ్నించారు. కొద్ది మంది నాయకులు వారి స్థాయి మరచి పెద్ద నాయకులను విమర్శిస్తే పెద్దవాళ్లం అవుతామని భ్రమ పడుతున్నారని అన్నారు. ఎమ్మెల్సీ కవిత పసుపు బోర్డు ఏర్పాటుకు ఎన్నో సార్లు ప్రధాన మంత్రిని, 5 రాష్ట్రాల ముఖ్యమంత్రులను కలిసి వినతులు అందించారని పార్లమెంట్ లో ప్రైవేట్ బిల్లు ప్రవేశపెట్టిన పసుపు బోర్డు అంశాన్ని పార్లమెంట్ వేదికగా ప్రశ్నించారన్న విషయాన్ని తెలుసుకోవాలని సూచించారు. పసుపు రైతుల సమస్యలపై చేసిన పోరాటానికి పార్లమెంట్ వేదికగా లేవనేత్తిన అంశాలకు గాను ఉత్తమ పార్లమెంటరియన్ అవార్డు సైతం ఈ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన విషయాన్నీ తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఎమ్మెల్సీ కవిత పై అవాకులు చేవాకులు మాట్లాడితే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఎవరో చెపితే ప్రెస్ మీట్ పెట్టిన నాయకులు మీ ఎంపీ అరవింద్ ని పసుపు బోర్డు గొప్పదా లేక టర్మారిక్ ఎక్సటెన్షన్ సెంటర్ గొప్పదో ప్రశించాలని కోరారు. పసుపు బోర్డు ఏర్పాటుకు ఎమ్మెల్సీ కవిత ఎనలేని కృషి చేసారని, ప్రస్తుత ఎంపీ అరవింద్ 5 రోజుల్లో తెస్తానన్నా పసుపు బోర్డు కు 5సంవత్సరాల కాలయాపన తరువాత రాజకీయ లబ్ది కోసమే బోర్డు ప్రకటన చేసారని ఎందుకు బహిరంగ ప్రారంభ వేడుకలు నిర్వహించలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పి వైస్ చైర్మెన్ సుమన రెడ్డి, మాజీ కార్పొరేటర్లు విశాలిని రెడ్డి, సిర్ప సువర్ణ, పార్టీ కార్మిక విభాగం ఆధ్యక్షురాలు విజయలక్ష్మి, పార్టీ నగర మహిళా ఆధ్యక్షురాలు గంగామణి, నాయకులు పంచరెడ్డి అనిత పాల్గొన్నారు.

# ఇంగ్లీష్‌తో ఆత్మ విశ్వాసం పెంపొందించే కృషి చేయాలి

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




**ఖమ్మం, జనవరి21( నినాదం న్యూస్):** ఇంగ్లీష్‌తో విద్యార్థుల ఆత్మ విశ్వాసం పెంపొందించే కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని డిపిఆర్సి భవనంలో జరిగిన జిల్లా స్థాయి తెలంగాణ ఇంగ్లిష్ ఒలింపియాడ్ లో ముఖ్య అతిధిగా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇంగ్లీష్ భాషలో రాణిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. చరిత్రలో జరిగిన అనేక అద్భుత విషయాలను ప్రజలకు అందిస్తున్న మాధ్యమం భాష అని, అందుకే భాషల్లో రాణిస్తే ఇతర సబ్జెక్టు లలో కూడా విషయ పరిజ్ఞానాన్ని తేలికగా నేర్చుకుంటారని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పేద విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావించి ఉపాధ్యాయులు వారికి విద్యను అందించాలని, తద్వారా వారిని తరతరాల పేదరికం నుండి బయటపడేలా చేయాలని అన్నారు. ఇంగ్లిష్ లో ఆత్మ విశ్వాసంతో సంభాషణలు చేసేలా అందరూ ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు ఉపయోగపడేలా సబ్జెక్టు ఫోరం లు అనేక కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని, ఆ రకంగా మంచి కార్యక్రమం నిర్వహించిన ఎల్టా (ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్) ఖమ్మం వారిని అభినందించడమే కాకుండా, కార్యక్రమం నిర్వహణకు తోడ్పాటు అందించిన 26 మంది ఆంగ్ల ఉపాధ్యాయులను కలెక్టర్ స్వయంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇంత అద్భుతంగా ఆంగ్లం లో ఉపన్యాసం ఇవ్వడం స్ఫూర్తివంతంగా ఉందని, ఇదే రకమైన ఆత్మ విశ్వాసం భవిష్యత్ లోనూ కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా తమ ప్రతిభ ను మరింత మెరుగు పరచుకోవాలని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరాశర్మ, డిసిఇబి సెక్రటరీ నారాయణ, సిఎంఓ రాజ శేఖర్, ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జక్కంపూడి జగదీష్, బత్తిని రామనాదం గౌరవ సలహాదారు కె. శ్రీనివాసరావు, ట్రెజరర్ సువర్ణ ప్రసాద్, భాస్కర్ నెల్లూరి నాగేశ్వర్ రావు, షఫీ, ముజీబ్, అప్రు, శ్రీను, వసంత, శారద, ఆశ, శ్రీదేవి, జయరాజు, శంకర్, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి ఆత్మహత్య



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 21 (నినాదం న్యూస్) :** పాఠశాలకు వెళ్లాలని తల్లిదండ్రులు మందలించడంతో పాఠశాల విద్యార్థి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ సంఘటన మంగళవారం ఉదయం నిజామాబాద్ లోని మహలక్ష్మినగర్ లో జరిగింది. స్థానికంగా మహలక్ష్మి నగర్ లో నివాసం ఉండే ప్రభుత్వ ఉపాధ్యాయురాలు నవిత దంపతులకు దామేర సాక్షిత్ రెడ్డి (14) తో పాటు మరో కొడుకు ఉన్నారు. భర్త, పెద్ద కొడుకు హైదరాబాద్ లో ఉండగా నవిత చిన్నకొడుకుతో కలిసి మహలక్ష్మి నగర్ లో నివాసం ఉంటుంది. సాక్షిత్ రెడ్డి వాసవి స్కూల్ లో 8 వ తరగతి చదువుతున్నారు. మహలక్ష్మి టిజిటి ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు. స్కూల్ చదువులో వెనకబడినంధుకు సాక్షిత్ రెడ్డిని తల్లి సోమవారం మందలించింది. మంగళవారం ఉదయం తల్లి నమిత విధులకు వెళ్లకముందుకు స్కూల్ కు వెళ్లి మంచిగా చదువుకో అని చెప్పింది. ఉదయం తోమ్మిది గంటల ప్రాంతంలో స్కూల్ నుంచి సాక్షిత్ రెడ్డి స్కూల్ కు రాలేదని పోన్ లో సమాచారం అందింది. ఈ విషయంలో ఇంటికి పోన్ చేయగా స్పంధన లేకపోవడంతో తల్లి నమిత తిరిగి ఇంటికి రాగా సాక్షిత్ రెడ్డి చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసింది. ఈ మేరకు నాల్గవ టౌన్ పోలిసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## సెల్‌ఫోన్ల వాడకంలో అప్రమత్తంగా ఉండాలి

- అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 21 (నినాదం న్యూస్) :** సెల్ ఫోన్ల వాడకంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి సూచించారు. ఈ మధ్య కాలంలో నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో పోగొట్టుకున్న71 సెల్ ఫోన్లను బాధితులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 71 సెల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు. సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## మొదలైన గ్రామసభలు



**ఆళ్లపల్లి, జనవరి 21 నినాదం న్యూస్** మండల పరిధిలోని దొంగతోగు, అడవి రామవరం పంచాయతీలో ఎంపీడీవో తేజావత్ శ్రీను, బోడాయికుంట, నడిమిగుడెం పంచాయతీల్లో తాసిల్దార్ శకుంతల అధ్యక్షతన మంగళవారం ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు. ఇందిరమ్మ, ఆత్మీయభరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన అర్హులైన వారి జాబితాలోని పేర్లను ఆయా కార్యదర్శులు సభలో గ్రామ ప్రజలకు చదివి వినిపించారు. ఇంకా అర్హులైన నిరుపేదలు దరఖాస్తులను అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సీతారామరాజు, ఆర్ ఐ బుల్లిబాబు,ఏఈవోలు, కార్యదర్శులు పుష్పరాజ్, శ్రీనివాస్, అనురాధ, జబ్బార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## విద్య అవకాశాలను సద్వినియోగం చేసుకొని గొప్ప స్థాయికి ఎదగాలి...

- డా. బి.ఆర్. అంబేద్కర్ సెంటినరీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, జనవరి21(నినాదం న్యూస్):** విద్యార్థినులు విద్యావకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని జిల్లాకలెక్టర్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక డా. బి.ఆర్. అంబేద్కర్ సెంటినరీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. కళాశాలలో డిజిటల్ ల్యాబ్ లో ఆన్ లైన్ ద్వారా ఐఐటి, జేఈఈ వంటి వివిధ పోటీ పరీక్షలకు అందిస్తున్న శిక్షణను పరిశీలించి, కళాశాలలో మౌళిక సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఐఐటి, జేఈఈ ప్రవేశాలపై ఆన్లైన్ కోచింగ్ తో పాటు వివిధ కెరియర్ గైడెన్స్ పై విద్యార్థులకు నిపుణులచే అవగాహన కల్పించాలని, అదే విధంగా పోటీ పరీక్షలకు అందిస్తున్న శిక్షణలో కూడా నిపుణులను ఏర్పాటు చేసి పిల్లలకు మెరుగైన అవగాహన అందేలా చూడాలని తెలిపారు. కళాశాలలో మౌళిక సదుపాయాల కల్పన విషయంలో కావాల్సిన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. టాయిలెట్లు సరిపోను ఉన్నట్లు, త్రాగునీటికీ ఇబ్బంది లేదని, కిచెన్ రూమ్ వర్షానికి కురుస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాలలో జిమ్ సామాగ్రి నీడలో ఏర్పాటు చేయాలని, పిల్లలు వినియోగించుకునేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. కళాశాల కాంపౌండ్ చుట్టూ గ్రీనరీ ఉండే విధంగా మొక్కలు నాటాలని, ప్రతి విద్యార్థుల బ్యాచ్ కు గుర్తుగా కిచెన్ గార్డెన్ లో మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కళాశాలలో ఎక్కడైనా విద్యుత్ లూజ్ వైర్లు ఉంటే గుర్తించి పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. కళాశాలలో చేపట్టాల్సిన మరమ్మత్తులు, సౌకర్యాల విషయమై ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఆడపిల్లలకు గతంలో చదువుకునే అవకాశం ఉండేది కాదని, ప్రస్తుతం ఉన్న విద్య అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు.మనం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని ప్రతి రోజు గుర్తుకు తెచ్చుకోవాలని, జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగిన తర్వాత మనం మరో 10 మందికి మార్గదర్శనం చేస్తూ, వారు ఎదిగేలా సహాయ సహకారాలు చేయాలని అన్నారు . మంచి ఆహారం తీసుకుంటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్, శిక్షణా సహాయ కలెక్టర్‌లు విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.జిల్లా కలెక్టర్ తనిఖీ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి, అధ్యాపకులు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## అయితగాని జనార్ధన్‌కు తెలుగు కీర్తి అవార్డు



**ఖమ్మం, జనవరి21(నినాదం న్యూస్):** తెలుగు సాహితీ లోకంలో వివిధ సాహిత్య ప్రక్రియల్లో ప్రతిభను కనబరిచిన వారికి శ్రీ శ్రీ కళావేధిక మరియు వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ అకాడమి, టీ ఏ ఎన్ ఎ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు సంయుక్తంగా జాతీయ ప్రతిభా పురస్కారాలు అందించారు. విజయవాడ నగరంలో శ్రీ కౌత పూర్ణానంద విలాస్ కళావేధికలో జరిగిన జాతీయ స్థాయి కార్యక్రమంలో ఈ అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు చెందిన సాహిత్యంలో ప్రతిభ కనబరిచిన యువ కవులకు, రచయితలకు ఈ అవార్డులు అందజేశారు. విశిష్టమైన ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లాకు చెందిన అయితగాని జనార్ధన్ సాహితీ ప్రతిభకు గాను ఆయనకు లితెలుగు కీర్తిలి అవార్డు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోయి భీమన్న గారి సతీమణి బోయి హైమావతి, శ్రీ శ్రీ కళావేధిక సీ ఈ ఓ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ రమావతి, ఈశ్వర్ భూషణ్, బోయపాటి చంద్రశేఖర్, తీగల సుదర్శన్ తో బాటు రెండు తెలుగు రాష్ట్రాల సాహితీ వేత్తలు, కవులు, కళాకారులు పాల్గొన్నారు.

## మార్ఫింగ్ ఫోటోలు పోస్ట్ చేయడం దిగజారుడు రాజకీయానికి నిదర్శనం

- నగర మేయర్ నీతూ కిరణ్



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 21 (నినాదం న్యూస్) :** మహిళ ప్రజాప్రతినిధి పై మార్ఫింగ్ ఫోటోలు పోస్ట్ చేయటం దిగజారుడు రాజకీయానికి నిదర్శనమని నగర మేయర్ నీతూ కిరణ్ అన్నారు. సామజిక మాద్యమాల ద్వారా ఎమ్మెల్సీ కవిత మార్ఫింగ్ ఫోటోలను ఏఅరవింద్ ధర్మపురి ఆర్మీ అనే ఐడితో పోస్ట్ పెట్టినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే సామాజిక మధ్యమాల నుండి ఆ పోస్టులను తొలగించాలని ఇంచార్జి కమిషనర్ అఫ్ పోలీస్ సింధూశర్మను మంగళవారం కలిసి పిర్యాదు చేశారు. ఈ సందర్బంగా మేయర్ మాట్లాడుతూ ఎంపీ అరవింద్ ధర్మపురి అనుచరులు విచ్చలవిడిగా కనీసం మహిళల ప్రజా ప్రతినిధి అనే గౌరవం లేకుండా మార్ఫింగ్ ఫోటో తో కించపరచటం సిగ్గు చేటని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు సిర్ప రాజు, మాజీ కార్పొరేటర్ విశాలిని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ ఉపాధ్యాయుల వేతనాలు చెల్లించాలి

- టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు



**ఆళ్లపల్లి, జనవరి 21 నినాదం న్యూస్:** కేజీబీవీ ఉపాధ్యాయుల బకాయి వేతనాలు చెల్లించాలని మండల పరిధిలోని అనంతోగు కేజీబీవీ పాఠశాలలో టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు బానోత్ భోజ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు మాట్లాడుతూ... కేజీబీవీ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన సుమారు ఐదు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమీ కృతగిరిజన అభివృద్ధి సంస్థ ఐటిడిఏ పరిధిలోగల ఆశ్రమ హైస్కూల్ లలో పని చేస్తున్న సిఆర్టిలకు రావాల్సిన సుమారు నాలుగు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.వారికి సమాన పనికి వేతనం చెల్లించాలన్న సుప్రీం కోర్టు తీర్పు వర్తింపజేయడం లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం మొదటి పిఆర్సీ కమీషన్ ఇచ్చిన సిపారసు మేరకు కనీస వేతనం చెల్లించడం లేదు.ఉద్యోగభద్రత లేదు, వైద్య సదుపాయం లేదు,కనీసం ఉన్న సెలవులు వినియోగించుకోవాలన్న ఎన్నో ఆంక్షలు,అన్నింటిని తట్టుకొని పని చేస్తున్నప్పటికి సకాలంలో వేతనాలు అందేపరిస్థితి లేదన్నారు. ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శైలజ,భాగ్యశ్రీ,అనిత,సంధ్య, సుధ,స్వర్ణ,రమాదేవి, రాజరమణి మాధవి, నస్రీన్, కవిత, సరోజిని, రజిని తదితరులు పాల్గొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం



# నాణ్యమైన మందుతో ప్రజల ఆరోగ్యాలు మెరుగు

## మంత్రి కొల్లు రవీంద్ర

**విశాపట్నం (పెందుర్తి),(నినాదం) :** మద్యం క్వాలిటిని 6 రకాల టెస్టులు చేసి కూటమి ప్రభుత్వం అమ్ముతుందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. నాణ్యమైన మందు అందించడం వల్ల ప్రజల ఆరోగ్యాలు కొంత మెరుగుపడుతాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ బేవరేజెస్ కార్పొరేషన్ జెర్రి పోతులపాలెం డిపోను మంత్రి కొల్లు రవీంద్ర మంగళవారం నాడు తనిఖీ చేసి, పలు రికార్డులను పరిశీలించారు. డిపోలో ఉన్న కార్మికులతో మాట్లాడి వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రతి డిపోల్లో జరుగుతున్న విధానాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. జగన్ ప్రభుత్వ పాలనలో స్కానింగ్ స్టిక్కర్ మాత్రమే వేశారని, కాని కూటమి ప్రభుత్వంలో ఆ స్టికర్‌పై స్కాన్ చేస్తే అది ఎక్కడకు వెళ్లింది, ఎక్కడ నుంచి వచ్చిందో తెలుస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో స్కానింగ్ ప్రక్రియ లేకపోవడంతో పక్క రాష్ట్రల నుంచి కూడా మద్యం తెప్పించి అమ్మేవారని చెప్పారు. గతంలో మద్యం ఏ బ్రాండ్‌ది ఉందో, ఎన్ని



బ్రాండులు ఉండేవో తెలిసేది కాదని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మద్యం ధరలు విపరీతంగా పెరగడంతో తక్కువ ధరకు దొరికే గంజాయికి యువత అలవాటు పడి ప్రాణాలు పోగొట్టుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వ విధానాలు, మద్యం రేట్లతోనే యువత మద్యం కొనలేక గంజాయికి అలవాటు పడిపోయారని మంత్రి రవీంద్ర అన్నారు. రాష్ట్రంలో బెల్ట్ షాప్‌ల నిర్వహణ చేస్తే వారిపై కేసులతో పాటు షాపులు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈనెల 29 నుంచి "నవోదయ" అనే కొత్త కార్యక్రమం ద్వారా కల్తీ సారా, కల్తీ మద్యాన్ని పూర్తిగా నియంత్రించే కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. కల్లు గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10శాతం చొప్పున 340 షాపులను కేటాయించడంతోపాటు 50శాతం లైసెన్స్ ఫీజులో రాయితీ ఇవ్వడం జరుగుతుందని ప్రకటించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న వైన్ షాపుల మార్జిన్ సరిపోవటం లేదని ప్రభుత్వం దృష్టికి రావడంతో మార్జిన్ విషయాన్ని పరిశీలిస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

### గ్రీన్ ఎనర్జీలో ముందువరసలో ఎపివిశాఖ ఉక్కును కాపాడిన ఘనత బాబుదే

గ్రీన్ ఎనర్జీలో ఆంధ్రప్రదేశ్ ముందు వరుసలో ఉంటుందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. విశాఖ ఉక్కును సీఎం చంద్రబాబు కాపాడారని, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం సహాయం చేసిందని తెలిపారు. మంగళవారం విశాఖపట్నంలో మంత్రి కొల్లు రవీంద్ర పర్యటించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ... ఏపీ అభివృద్ధి స్టీల్ ఎలాంట్ వల్లే సాధ్యం అవుతుందని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో కేవలం భూ దోపిడీ కోసం మాత్రమే స్టీల్ ఎలాంట్ వ్యవహారం నడిపారని ఆరోపించారు. రైల్వే జోన్ భవనాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వానికి ఏపీ అభివద్ధిపై ఉన్న చిత్త శుద్ధికి ఇదే నిదర్శనమని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. 99 శాతం భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులు పూర్తి అయ్యాయని చెప్పుకొచ్చారు. బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు అడుగులు పడ్డాయని చెప్పారు. అనకా పల్లిలో గ్రీన్ స్టీల్ ఎలాంట్ మీద ఆర్సిలర్ సంస్థ మిట్టల్‌తో సీఎం చంద్రబాబు దావోస్‌లో ఏంవోయూ చేసుకున్నారని చెప్పారు. ఐదేళ్ల క్రితం జగన్ ప్రభుత్వం విశాఖలో భూములు కొట్టేసిందని ఆరోపించారు. దసపల్లా, వాల్తేరు క్లబ్ భూములు కూడా కొట్టేసేందుకు ప్రయత్నం చేశారని విమర్శించారు. విశాఖకు టీసీఎస్, గూగుల్, సంస్థలు వస్తున్నాయని తెలిపారు. పోలవరం పనులు వేగంగా జరుగుతాయని అన్నారు. పోలవరం నుంచి బాహుదా వరకు అన్ని ప్రాజెక్టులు పరుగులు పెడుతున్నాయని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## లోకేశ్ వ్యవహారంపై నోరు మెదపవద్దు

### పార్టీ శ్రేణులకు జనసేన హుకూం

**అమరావతి, (నినాదం):** ఏపీ మంత్రి నారా లోకేశ్‌ను డిప్యూటీ సీఎం చేయాలని పలువురు తెదేపా నేతలు కోరుతున్న నేపథ్యంలో ఈ అంశం రాజకీయా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గత కొన్ని రోజులుగా తెదేపా, జనసేన నేతలు ఎవరికి తోచిన విధంగా వారు స్పందిస్తున్నారు. ఈక్రమంలో జనసేన పార్టీ అధిష్ఠానం మంగళవారం స్పందించింది. ఇకపై ఈ వ్యవహారంలో పార్టీకి చెందిన నేతలెవరూ బాహాటంగా స్పందించవద్దని, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టొద్దని జనసేన కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఇదే అంశంపై తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం కూడా సోమవారం ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. లోకేశ్ డిప్యూటీ సీఎం అంశంపై ఎవరూ మాట్లాడవద్దని పార్టీ నేతలను ఆదేశించింది. ఎవరూ మీడియా వద్ద బహిరంగ ప్రకటనలు చేయవద్దని సూచించింది. ఏ నిర్ణయమైనా కూటమి నేతలు కూర్చొని మాట్లాడుకుంటారని స్పష్టం చేసింది. వ్యక్తిగత అభిప్రాయాలను పార్టీపై రుద్దవద్దని పేర్కొంది.

## రైతులకు ప్రయోజనం కోసం కేంద్రం కృషి: శ్రీనివాసవర్మ

**రాజమండ్రి, (నినాదం):** రైతులకు ప్రయోజనం చేకూర్చాలన్నదే కేంద్ర ప్రభుత్వం లక్ష్యం అని బిజెపి ఎంపి, కేంద్ర భారీ పరిశ్రమల శాఖా సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. రాష్ట్రంలో పండిస్తున్న పసుపు, మిరప ఉత్పత్తులలో దేశం ప్రథమ స్థానంలో ఉందని ఆయన అన్నారు. ఆయన రాజమండ్రిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. 'సిటి ఆర్ఐ పరిధిని విస్తరించాలని ప్రభుత్వం భావిస్తుంది. టూబాకో నిషేధం కొనసాగుతున్నందున ఇతర పంటలపై పరిశోధనలు చేయాలి. రైతులకు ప్రయోజనం చేకూర్చాలన్నదే కేంద్ర ప్రభుత్వం లక్ష్యం. సిటిఆర్ఐ పరిధిలో మరో 4 పంటలను కలిపి ఉత్పత్తి పెంచాలి. గోదావరి జిల్లాల్లో రైతులు, సిటిఆర్ఐ శాస్త్రవేత్తలు పరిశోధనలు ఉపయోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## సిఆర్‌డిఎ భూముల్లో అక్రమంగా సాగు

### యంత్రాలతో దున్నేసిన అధికారులు

**అమరావతి, (నినాదం):** రాజధాని అమరావతి పరిధిలోని శాఖమూరు గ్రామంలో సి ఆర్ డి ఎ భూముల్లో అక్రమంగా సాగు చేస్తున్న పంటలను అధికారులు దున్నివేశారు. సుమారు 40 ఎకరాలలో పంటలు సాగుచేస్తు న్నారని అధికారులు చెబుతున్నారు. రాజధాని నిర్మాణ పనులు ప్రారంభం కానున్న నేపధ్యంలో ల్యాండ్ పూలింగ్ కు ఇచ్చిన భూముల్లో పంటల సాగు చేపట్టవద్దని సి ఆర్ డి ఎ అధికారులు ఇటీవల రాజధాని గ్రామాల్లో మైక్ ప్రచారం నిర్వహించారు. అక్రమంగా పంటల చేసే వారిని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయినప్పటికీ శాఖ మూరులో కొంతమంది మినుము, కంది తదితర పంటలు సాగు చేస్తుండడంతో అధికారులు మంగళవారం పంటల తొలగింపు చర్యలు చేపట్టారు. పోలీస్ బందోబస్తు మధ్య ప్రోక్లైనర్ తో పంటలను తొలగించారు.

### అమరావతిలో సీఐఐ కేంద్రం ఏర్పాటు: చంద్రబాబు

**దావోస్, (నినాదం):** టాటా సంస్థతో కలిసి అమరావతిలో సీఐఐ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం చంద్రబాబు తెలిపారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు కోసం ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దావోస్ వెళ్లిన విషయం తెలిసిందే. ఇక ఈ పర్యటనలో సీఐఐ కేంద్రం ఏర్పాటుపై కీలక ప్రకటన చేశారు. పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పన లక్ష్యంగా సీఐఐ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. శిక్షణ, సలహా సేవలతో పరిశ్రమల్లో పోటీతత్వం నెలకొల్పుతామన్నారు. భారత్ 2047 విజన్ మేరకు ముందుకు సాగుతామన్నారు.

## డీఆర్‌ఓ నిర్వాకం.. ఏకంగా ఉన్నతాధికారుల సమక్షంలోనే..!?

**అనంతరపురం,(నినాదం) :** అనంతపురం కలెక్టరేట్ లో సోమవారం డీఆర్‌ఓ మలోల వ్యవహరించిన తీరు సర్వత్రా విమర్శలకు గురవుతోంది. ఉన్నతాధికారుల సమక్షంలో జరిగిన ఓ సమావేశంలో ప్రజా సమస్యలను పక్కన పెట్టి ఆయన ఏకంగా ఆన్లైన్ లో రమ్మీ ఆడుతూ మీడియాకు దొరికిపోయారు. ఈ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఎస్సీ ఉప కులాల వర్గీకరణ కు సంబంధించి నియమితులైన ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో ఆయా కులాల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ చేతన్, ఇరు జిల్లాల ఇతర అధికారులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన వివిధ కుల సంఘాల నాయకులతో ఆ ప్రాంతమంతా రద్దీగా ఉంది. అలాంటి సమయంలో అనంతపురం డిఆర్‌ఓ మలోల తిరిగా ఆన్లైన్లో రమ్మీ ఆడుతూ కనిపించారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటం విశేషం. ఈ విషయమై



కలెక్టర్ వినోద్ కుమార్ మలోలాపై తీవ్ర అగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఉన్నాతాధికారుల సూచన మేరకు విచారణకు ఆదేశించినట్లు కూడా తెలుస్తోంది. ప్రజా సమస్యలను పక్కన పెట్టి ఉన్నతాధికారుల సమక్షంలోనే డిఆర్‌ఓ మాలోలా ఏకంగా రమ్మీ ఆడడం ఏమిటి అని ప్రజాసంఘాలు ప్రశ్నిస్తున్నాయి. మరి డిఆర్‌ఓ మలోలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాల్సి ఉంది.

## వేగంగా వచ్చి బైక్‌ను ఢీకొన్న శునకం.. బాలుడు దుర్మరణం



**అల్లవరం, (నినాదం) ::** ఒంట్లో నలతగా ఉందన్న కుమారుడ్ని ఆసుపత్రికి తీసుకెళ్తుంటే శునకం రూపంలో ప్రమాదం వచ్చిపడి కన్నబిడ్డను అనంతలోకాలకు తీసుకెళ్లి పోయింది. భార్య భర్తలు కుమారుడిని బైక్‌పై ఎక్కించుకుని ఆసుపత్రికి వెళ్తున్న క్రమంలో వేగంగా పరుగెత్తుకుంటూ వచ్చిన శునకం బైక్‌కి ఎదురు పడడంతో తీవ్రగాయాలపాల్కెన బాలుడు దుర్మరణం పాలయ్యాడు. ఈవిషాద సంఘటన అల్లవరం మండలం గోడిలంక వద్ద ఆర్అండ్‌బీ రహదారిపై ఈ రోజు(మంగళవారం) ఉదయం చోటుచేసుకుంది. అల్లవరం ఎస్సై హరీష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. అల్లవరం మండలం గోడి బాడవ ప్రాంతానికి చెందిన సిరా దుర్గాప్రసాద్, శిరీషా దంపతులకు సందీప్ అనే నాలుగేళ్ల కుమారుడు, కుమార్తె ఉన్నారు. బాలుడు సందీప్‌కు నిన్నటి నుంచి ఒంట్లో బాగుండక పోవడంతో అమలాపురం ఆసుపత్రికి తీసుకెళ్లి చూపించేందుకు వారికున్న బైక్‌పై ముగ్గురు బయలుదేరారు.ఊరు పొలిమేరలు దాటి కేవలం కొంత దూరం వెళ్లిన క్రమంలో గోడిలంక స్మశాన వాటిక ప్రాంతంలో పక్కవీధిలో నుంచి ఓ శునకం వేగంగా పరుగెత్తుకుంటూ వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా బైక్ అదుపుతప్పి బైక్‌తోసహా ముగ్గురు రోడ్డుపై పడిపోయారు. బాలుడు సందీప్‌కు తీవ్రగాయాలు, తల్లితం డ్రులకు స్వల్ప గాయాలు కావడంతో స్థానికులు హుటా హుటీన అమలాపురం కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అపస్మారక స్థితిలోకి వెళ్లిన బాలుడు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న రాష్ట్ర క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్, గ్రామ ఉపసర్పంచి దెందుకూరి సత్తిబాబు రాజు, గ్రామ నాయకు లు తోట నరసింహారావు, కాండ్రేగుల సత్యనారాయణ, బమ్మి ఆనందరావు తదితరులు హుటాహుటీన ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. కుమారుడు సందీప్ దుర్మరణంతో రోదిస్తున్న తల్లితండ్రులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరీష్ కుమార్ తెలిపారు.

## నారా భువనేశ్వరి నోట నందమూరి తమన్ కామెంట్స్!

**అమరావతి, (నినాదం):** ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యుఫోరియా మ్యూజికల్ నైట్ నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్, ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో తలసేమియా వ్యాధి పై అవగాహన కల్పించనున్నారు. ఈ సందర్భంగా నేడు(మంగళవారం) అమరావతిలో నారా భువనేశ్వరి విలేకర్లతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే నెల(ఫిబ్రవరి) 15వ తేదీ విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్



కల్యాణ్ హాజరవుతారని చెప్పారు.

ఈ క్రమంలో విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు ఎప్పుడు ఏది ఆశించలేదని, ఆయన కష్టపడి పైకొచ్చిన వ్యక్తి అని నారా భువనేశ్వరి గుర్తు చేశారు. ఎన్టీఆర్బడుగు, బలహీన వర్గాల కోసం రూ.2 కిలో బియ్యం, ఆడ పిల్లలకు ఆస్తి హక్కు చట్టం వంటి వాటిని తీసుకు వచ్చారన్నారు. అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితోనే సీఎం చంద్రబాబు ఎన్టీఆర్ ట్రస్ట్‌ను స్థాపించారని పేర్కొన్నారు. గత 28 సంవత్సరాల నుంచి ఏ ప్రభుత్వ సాయం లేకుండా పలువురికి ఈ ట్రస్ట్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్నామని నారా భువనేశ్వరి వివరించారు. ఈ మ్యూజికల్ నైట్ కార్యక్రమం కోసం ప్రముఖ సంగీత దర్శకుడు తమన్‌ను సంప్రదించామని ఆమె తెలిపారు. అయితే మొదటగా ఎన్.తమన్ అని తర్వాత సారీ నందమూరి తమన్ అంటూ నారా భువనేశ్వరీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత కొంత కాలంగా నందమూరి బాలకృష్ణ సినిమాలకు తమన్ మ్యూజిక్ అందిస్తున్నారు.

# అభివృద్ధిలో విజయనగరాన్ని ముందుంచుతా

## అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తా: జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వంగలపూడి అనిత

**విజయనగరం, (నినాదం)** విజయనగరం జిల్లాకు వెనుకబడిన అనే పదం వినబడకుండా అభివృద్ధి అనే పదం వినబడేలా జిల్లాను అభివృద్ధి చేస్తానని రాష్ట్ర హోం మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి వంగలపూడి అనిత అన్నారు. మంగళవారం నాడు తెలుగుదేశం పార్టీ జిల్లా సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె సభను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా ఇన్చార్జ్ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న మొదటిసారిగా జరుగుతున్న సర్వసభ్య సమావేశానికి విచ్చేసినందుకు ఎంతో ఆనందంగా ఉంది. విజయనగరం జిల్లా టిడిపి పార్టీకి కంచుకోట. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో నిరంకుశ పాలన నడిచింది. సంవత్సరంలో 365 రోజులు ఉంటే అందులో వంద రోజులు నాయకులు హౌస్ అరెస్టులతోనే గడపాల్సి వచ్చింది. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నేలమట్టం అయ్యేలా గత వైసిపి ప్రభుత్వం చేసింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలల్లో పంచాయతీ సర్పంచులలో లోలోపల ఆనంద పడుతున్నారు. వారి ఖాతాలో గ్రామాల అభివృద్ధికి నిధులు పడడంతో గ్రామాల అభివృద్ధి చేసుకోవడం జరుగుతుంది. గత ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి శూన్యం. గత ప్రభుత్వం పోలీస్ స్టేషన్లకు ఇన్వెస్టిగేషన్ చార్జీల గా ఇవ్వవలసిన ప్రదెనిమిది వేల రూపాయలు సైతం, గత ఐదేళ్లు ఇవ్వకుండా చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిది. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విడుదల చేశారు. గత ప్రభుత్వంలో తిట్లు తిన్నాం దెబ్బలు తిన్నాం రక్తం చిందించాం.. అయినా టిడిపి కార్యకర్తలు ఇంతటి ఘన విజయాన్ని విజయాన్ని అందించి అధికారం లోకి వచ్చేలా కష్టపడిన ప్రతి కార్యకర్తను తెలుగుదేశం పార్టీ గుర్తిస్తుంది. అందుకు ఉదాహరణ మన పార్లమెంట్ సభ్యులు కలిసెట్టి అప్పలనాయుడే' అని ఆమె కొనియాడారు. అనంతరం రాష్ట్ర చిన్న సూక్ష్మ ఎన్నారై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ దారుణమైన పరిపాలన వైసిపి ప్రభుత్వం చేసింది అన్నారు. సంక్రాంతి కి ముందే గ్రామాల్లో రోడ్లు వేయడంతో ఫ్లలే ప్రజల్లో ఆనందాలు



వెల్లివిరిశాయి. భోగాపురం ఎయిర్పోర్ట్ జిల్లాకు నాడీ అన్నారు. వారంలో ఒకరోజు పార్టీ కార్యకర్తలకు కేటాయించాలని అన్నారు. జిడిపిలో విజయనగరం జిల్లా తక్కువలో ఉందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ మూడవ దశలో జిల్లాకు నీరు అందించడానికి కృషి చేయడం జరుగుతుంది. ఇరిగేషన్ పరిశ్రమలకు ఉత్తరాంధ్ర అభివృద్ధికి పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. తప్పుడు ఆలోచన విధానాలతో నడిచిన వైసిపి ప్రభుత్వం వలన పరిశ్రమలు పోయాయి అన్నారు. జిల్లాకు పరిశ్రమలు రానున్నట్లు తెలిపారు. తోటపల్లి తాటిపూడి మద్దువలస డ్యాముల ద్వారా నీటిని తెప్పించి ఇంటింటి కొళాయిలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గతంలో అయితే హౌసింగ్ బిల్లులు పెండింగ్లో ఉండిపోయాయో వాటికి ఒకేసారి జీవో వస్తుంది. ప్రతి ఒక్కరూ ముందుగా లిస్టులో పేర్లు చెక్ చేసుకుని సిద్ధంగా ఉండాలన్నారు. గత ప్రభుత్వంలో డ్రగ్స్ జిల్లా వ్యాప్తంగా దొరికింది. దానిపై హోం మంత్రి వివరిస్తూ డ్రగ్స్ నియంత్రణకు పోలీస్ శాఖ ద్వారా అనేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రైతులకు ధాన్యం మిల్లుకు తరలించిన 48 గంటల్లోనే డబ్బులు వచ్చేలా చేసామన్నారు. స్థానిక ఎన్నికల్లో ఏ పంచాయతీ వదలకుండా గెలవడానికి కృషి చేయాలి అన్నారు. మొన్న జరిగిన ఇరిగేషన్ ఎన్నికల్లో 100శాతం గెలిచాం అదేవిధంగా పంచాయతీ ఎన్నికలు కూడా ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలన్నారు. జిల్లాలో టూరిజం పబ్లిక్ ప్రైవేట్ సమన్వయంతో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఒక్కరోజు కోటి సభ్యత్వాలు తీసుకోవడం గొప్ప విషయం అన్నారు. ఈ నెల 23వ తేదీన నారా లోకేష్ జన్మదిన సందర్భంగా భారీ రక్తదాన శిబిరం జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిసేటి అప్పలనాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. అందుకు నేనే ఒక ఉదాహరణ ఎక్కడో చిట్టచివర ఉన్న నా స్థానం పెద్దలు ఈరోజు అవకాశమిచ్చి వేదికపై కూర్చునేలా చేశారన్నారు. టిడిపి పార్టీ కార్యకర్తల సొత్తు అన్నారు. పార్టీని నమ్ముకుని అవకాశాలను సద్వినియోగం చేసుకోండి అని పిలుపునిచ్చారు. పార్లమెంట్ నిధులను అన్ని నియోజకవర్గాలకు సమానంగా ఇస్తానన్నారు. జిల్లాలో జిల్లా పార్టీ కార్యాలయానికి రెండు ఎకరాలను కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కిమిడి కళా వెంకటరావు , కోళ్ల లలిత కుమారి, కోండ్రు మురళీమోహన్ అదితి విజయలక్ష్మి గజపతిరాజు, మాజీ మంత్రి, ప్రస్తుత అటవీ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు మాజీ ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామి నాయుడు కొండపల్లి అప్పలనాయుడు, ఏపీ ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు మాజీ జిల్లా అధ్యక్షులు మహంతి చిన్నం నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు , వివిధ నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కోటి సభ్యత్వాల సందర్భంగా టిడిపి పార్టీ సీనియర్ మాజీ శాసనసభ్యులు పతివాడ నారాయణస్వామి నాయుడు చేతులమీదుగా కేక్ కట్ చేయించారు ఈ సభా కార్యక్రమం అంతా జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు కిమిడి నాగార్జున అధ్యక్షతన జరిగింది.

## ఎపిలో పెట్టుబడులకు పారిశ్రామికవేత్తల ఆసక్తి

### కూటమి ప్రభుత్వంపై నమ్మికంతో ముందుకు వస్తున్నారు
### మంత్రి ఎన్‌ఎండి ఫరూక్ వెల్లడి

**నంద్యాల, (నినాదం)** కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో పారిశ్రామిత్తులు ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టడం, కేంద్ర ప్రభుత్వం ఇటీవల విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అభివృద్ధి కోసం 11 వేల కోట్ల రూపాయలకు పైగా కేటాయించడం చంద్రబాబు పరిపాలనకు నిదర్శనమని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ ఎండి ఫారుక్ అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ .. 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విశాఖపట్నం అభివృద్ధి చెందుతున్న నగరాలలో మొదటిది. గత ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు కాకుండా పరిశ్రమలను మూసేందుకు ఎక్కువ కృషి చేసింది. ప్రస్తుత ప్రభుత్వం ఏపీ అభివృద్ధి కోసం ఇతర దేశాలలో ఉన్నటువంటి మన ప్రాంత పారిశ్రామికవేత్తల ద్వారా పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తుంది. నెల్లూరు జిల్లా రాయపట్నం ప్రాంతంలో బిపిసిఎల్ ఏర్పాటు చేయనున్న ప్రాజెక్టులతోపాటు పిన్నాపురం గ్రీన్ పార్క్ ఓర్వకల్లు డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రాజెక్టు అలాగే నదుల అనుసంధానంతో రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృత నిశ్చయంతో ఉన్నారు. రానున్న రోజులలో ఆంధప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి వైపు నడుస్తుందని ఆయన అన్నారు. నంద్యాల అభివృద్ధిలో నియోజకవర్గ ప్రజలు సహకరించాలని మన నంద్యాల, మన అభివృద్ధి లో అందరం భాగస్వామ్యం కావాలని మంత్రి కోరారు.

## సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి సంచలన వ్యాఖ్యలు



**అమరావతి, (నినాదం):** ఏపీలో టీడీపీ, వైసీపీ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెట్టుబడులే లక్ష్యంగా దూసుకెళ్తోంది. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు విదేశీ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. స్విట్జర్లాండ్‌లోని దావోస్లో నేడు(మంగళవారం) సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటనలో ఉన్నారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో ప్రపంచ దిగ్గజ కంపెనీల అధిపతులతో వరుస సమావేశాల్లో పాల్గొన్నారు. అయితే సీఎం చంద్రబాబు పర్యటన పై వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిస్పందించారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు పై మాజీ మంత్రి కాకాణి సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం చంద్రబాబు సొంత డబ్బా మానలేదు అంటూ ఎద్దేవా చేశారు. దావోస్ లో రాష్ట్ర పరువు తీస్తున్నారని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వం పై, మాజీ సీఎం జగన్‌పై ఇంకా బురద చల్లుతున్నారని మాజీ మంత్రి కాకాణి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## శ్రీవారి సేవలో సినీ నటులు



**అమరావతి, (నినాదం)** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని నిత్యం వేలాది మంది భక్తులు దర్శించుకుంటారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం శ్రీవారిని సినీ నటి సంయుక్త మీనన్, పూరీ జగన్నాథ్ తనయుడు ఆకాష్ దర్శించుకున్నారు. విరామ దర్శన సమయంలో వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొన్నారు. గర్భాలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం వీరికి రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేసి.. స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అలాగే సింగర్ మంగ్లీ కూడా శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంయుక్త మీనన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇక్కడికి వస్తే తెలియని ఎనర్జీ వస్తుందన్నారు. ఈ ఏడాది నాలుగైదు సినిమాలు చేస్తున్నట్లు సంయుక్త మీనన్ వెల్లడించారు.

## బొత్సకు ఆ విషయం కూడా తెలియదా.. హోంమంత్రి అనిత



**విజయనగరం, (నినాదం)** మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు సంస్కృతి, సంప్రదాయాల విలువలు తెలియవని హోం మంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. జిల్లా కలెక్టరేట్‌లో అధికారులు, శాసనసభ్యులతో ఇవాళ(మంగళవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. వైసీపీ నేతల మాదిరిగా సంక్రాంతికి తాము క్యాసినో ఆడించలేదు. అశ్లీలతకు తావివ్వలేదని చెప్పారు. సంక్రాంతి సంబరాల నిర్వహణపై ఒక్క గొడవ జరగలేదని... ఒక్క ఫిర్యాదు కూడా అందలేదని మంత్రి వంగలపూడి అనిత అన్నారు.పలు మంత్రి పదవుల్లో కొనసాగిన బొత్సకు ముద్దాయికి, సాక్షికి తేడా తెలియకపోవటం బాధాకరమని చెప్పారు. రామతీర్థంలోని రాముని విగ్రహా ధ్వంసం కేసులో సాక్షిగా ఉన్న వ్యక్తికి సహకరిస్తే బొత్స వ్యాఖ్యల్లో వారి అవగాహన రాహిత్యం బయటపడిందని విమర్శించారు. కోటి సభ్యత్వాల స్ఫూర్తితో టీడీపీని మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. టీడీపీకి బలం, బలగం కార్యకర్తలేనని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## అమరావతి స్మృతివనం పక్కనపెట్టారు..

### జగన్‌పై మంత్రి బాల వీరాంజనేయ స్వామి ఫైర్



**విజయవాడ, (నినాదం)** డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహా ఏర్పాటులో లోటు పాట్లు ఉంటే చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. విజయవాడలోని పీడబ్ల్యూడీ గ్రౌండ్స్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం, విగ్రహ పరిసర ప్రాంతాలను మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి మంగళవారం నాడు పరిశీలించారు. అంబేద్కర్ మ్యూజియాన్ని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ... అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుపై చంద్రబాబు ముందుగా నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. అమరావతిలో భూమి కేటాయించారని గుర్తుచేశారు. అమరావతి స్మృతివనం పక్కనపెట్టి ఇక్కడ నిర్మాణం చేశారని తెలిపారు. ఎన్నికల ముందు హడావుడిగా అంబేద్కర్ విగ్రహాన్ని జగన్ ప్రారంభించారని మండిపడ్డారు. ఇక్కడ చూస్తే చాలా పనులు చేయాల్సి ఉందని అన్నారు. ఇంకా పనులు పూర్తి కాలేదని తెలిపారు. త్వరలోనే ఈ ప్రాజెక్ట్ మొత్తం పూర్తి చేస్తామని అన్నారు. కక్ష సాధింపు చర్యలు కూటమి ప్రభుత్వంలో ఉండవని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు.

## గంజాయి రహిత రాష్ట్రంగా ఏపీని మారుస్తాం

**పుట్టపర్తి, (నినాదం):** ఏపీలో గంజాయి విక్రయాలకు ఈగల్ టాస్క్ ఫోర్సును ఏర్పాటుచేసి అడ్డుకట్ట వేస్తున్నామని ఏపీ డీజీపీ ద్వారకాతిరుమలరావు చెప్పారు. ఏపీవ్యాప్తంగా 100 ఎకరాల్లో మాత్రమే గంజాయి సాగు ఉందన్నారు. సీజన్ టైంలో ఉన్న గంజాయి మొక్కలను తొలగించామని అన్నారు.శ్రీ సత్య సాయి జిల్లా: గంజాయి విక్రయాలకు అడ్డుకట్ట వేస్తామని ఏపీ డీజీపీ ద్వారకాతిరుమలరావు తెలిపారు. మంగళవారం నాడు పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో ప్రత్యేక దర్శనంలో సత్య సాయి బాబా మహా సమాధిని ద్వారకా తిరుమల రావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ డీజీపీ ద్వారకాతిరుమలరావు మీడియాతో మాట్లాడుతూ... ఎక్కడ గంజాయి దొరికిన ఆంధ్రాలో ఏజెన్సీ ప్రాంతం అన్నది అపవాదు మాత్రమేనని చెప్పారు. ఏపీవ్యాప్తంగా 100 ఎకరాల్లో మాత్రమే గంజాయి సాగు ఉందన్నారు. సీజన్ టైంలో ఉన్న గంజాయి మొక్కలను తొలగించామని డీజీపీ ద్వారకాతిరుమలరావు చెప్పారు.ఒరిస్సా ప్రాంతం నుంచి మన రాష్ట్రంలో గంజాయి సరఫరా అవుతుందని తెలిపారు. అయితే ప్రక్క రాష్ట్రం పైకి తోసి వేయడం సరికాదన్నారు. మన రాష్ట్రంలో గంజాయి విక్రయాలకు ఈగల్ టాస్క్ ఫోర్సును ఏర్పాటుచేసి అడ్డుకట్ట వేస్తున్నామని చెప్పారు. రెడ్ శాండిల్ సైతం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. గంజాయి రహిత రాష్ట్రంగా ఏపీని మారుస్తామని అన్నారు. ఏపీలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయని చెప్పుకొచ్చారు. సైబర్ నేరాలు పెరిగాయన్నది వాస్తవమని... సైబర్ నేరాలకు సైతం అడ్డుకట్ట వేస్తామని ఏపీ డీజీపీ ద్వారకాతిరుమలరావు పేర్కొన్నారు



# సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నాం

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, జనవరి 21 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలోని డివిజన్ 1,15,17,19,20 లల్లోని పలు కాలనీలలో 4.19 కోట్లతో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్డు, భూగర్భ డ్రైనేజీ, వాటర్ పైప్ లైన్ పనులకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా గత పదేళ్ల కాలంలో నిజాం పేట్ కార్పొరేషన్ ను కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరిచి మోడ్రన్ కార్పొరేషన్ గా అభివృద్ధి పరచామ న్నారు.రానున్న రోజుల్లో నిజాం పేట్ కార్పొరేషన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు. మంగళవారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో భాగంగా 15వ డివిజన్ పత్తికొండ చెరువు నుంచి బెరేకా చర్చ్ వరకు 8 లక్షల వ్యయంతో నిర్మించనున్న భూగర్భ డ్రైనేజ్, సి సి రోడ్డు పనులకు, సాయిబాబా దేవాలయం వద్ద 40 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులు, రాజీవ్ గాంధీ నగర్ నందు 20 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులు



ప్రారంభించారు. 17వ డివిజన్ నందు గల కౌసల్య కాలనీలో 60 లక్షల వ్యయంతో గ్రంథాలయం, డ్వాక్రా బిల్డింగ్ నిర్మాణం, సాయి క్రిషాజ హిల్స్ నందు 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. 1వ డివిజన్‌లో - 85 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు, స్టాం వాటర్ లైన్ పనులు ఎమ్మెల్యే ప్రారంభించారు. 19 డివిజన్ లక్ష్మీ కాలనీలో 10 లక్షలతో నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ పనులు ఆయన ప్రారంభించారు. 20వ డివిజన్ 8 లక్షల రూపాయలతో చేపట్టనున్న స్టాం వాటర్ లైన్ పనులు



ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు ఆగం రాజు, కాసాని సుధాకర్ ముదిరాజ్, గాజుల సుజాత, రాఘవేందర్ రావు, బాలాజీ నాయక్, జ్యోతి నరసింహారెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, సలీమ్, మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, నాయకులు సాంబశివారెడ్డి, స్వామి, అజయ్ చౌదరి, ప్రదీప్, జశ్వంత్, వైయస్, మేకల మధుసూదన్, రవీందర్ రెడ్డి, శివ, ఖాన్, దూసకంటి వెంకటేష్, సలీం, మహిళా నాయకురాలు క్రిష్ణ మంజరి, స్వర్ణ కుమారి, యూత్ నాయకులు బద్రి, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలి



**మహేశ్వరం, జనవరి 21 (నినాదం న్యూస్):** బంజారా జాతిలో భగవత్ స్వరూపునిగా, అవతార పురుషునిగా, సామాజిక క్రాంతి వీరుడుగా, సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా పూజలందుకుంటున్నారుని, మహారాజ్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాబోయే తరానికి గుర్తింపు ఉండాలని అధ్యక్షులు మాజీ డి టి నాయక్ ఐపీఎస్, అడిషనల్ ఐజి, ఉపాధ్యక్షులు మాజీ ఐజి జగన్నాథరావు అన్నారు. మంగళవారం గిరిజన ఆరాధ్య దైవం శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు వచ్చేనెల ఫిబ్రవరి 14 న అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించాలని సేవాలాల్ మహారాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. జయంతి రోజున ప్రతి గ్రామం తండా జిల్లాలలో భక్తులకు లంబాడి సుఖాలు బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యా వైద్య అవగాహన కల్పించడం హైదరాబాద్ నగరంలో గాంధీ, నిమ్స్ ఆస్పత్రిలో వికలాంగులకు వీల్ చైర్స్ వాలంటీర్ల ద్వారా అందజేయడం 10 వేల మంది భక్తులకు భోజనాలు, నిరుపేదలకు అదే రోజున దుప్పటి పంపిణీ, సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ, ఫిబ్రవరి 23న బంజారా వివాహాల వేదిక, వేసవికాలంలో చలివేంద్రం, సేవాలాల్ మహారాజ్ పోరియా ఘడ్ ( మహారాష్ట్ర) పరిధిలోని బంజారా పెద్దలు శ్రీనివాస్ నగర్, పద్మారావు నగరం పరిధిలోని సేవాలాల్ మహారాజ్ అత్యంత వైభవంగా ఉత్సవాలు చేయాలని పిలుపునిచ్చారు. భక్తులతో కలిసి సేవాలాల్ మహారాజ్ మఠానికి పూలమాలలు వేసి నైవేద్యాలు హారతి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవాలాల్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ప్రపంచ దేశాల రాష్ట్ర ప్రజలందరికీ ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపారు కలిసికట్టుగా అందరి సహకారంతోనే దిన అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన ఆయనకు పుష్పగుచ్ఛం అందజేస్తూ డైరీ ఆవిష్కరణ శాలువతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో సభ్యులు దిలీప్ రాథోడ్, శంకర్ నాయక్, ఐ ఆర్ ఎస్ తావుర్య నాయక్, రాజేందర్, రవీందర్ నాయక్, బాబు, శ్రీమాన్ నారాయణ, భక్తులు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి ఆర్థికసాయం



**మహేశ్వరం, జనవరి 21 (నినాదం న్యూస్) :** కల్వకుర్తి నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం జంగారెడ్డి పల్లి గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన శైలజ అనే అమ్మాయి బి ఎన్ రెడ్డి కృష్ణవేణి కాలేజీ ఎంపీసీ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న అమ్మాయి ఆర్థిక సమస్యలకు ఇబ్బంది అయిందని ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ యువ నాయకుడు మల్లేష్ ద్వారా తలకొండపల్లి జెడ్పిటిసి తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ దృష్టికి సమస్యను తీసుకపోవడం వల్ల వారు వెంటనే స్పందించి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా శైలజ చదువు దూరం కాకూడదని చదువుకోవాలని అమ్మాయికి 25000 రూపాయల కాలేజ్ జమాన్యానికి తన ఆఫీసులో వెంకటేష్ గారి స్నేహితుడైన ఆంజనేయులు గౌడ్ ద్వారా అమ్మాయి చేతులకు చెక్కు అందించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ సంపత్ భాస్కర్ కొర్ర కృష్ణ బుచ్చిబాబు పవన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డప్పుసప్పుడు వినిపిద్దాం-వర్గీకరణ సాధిద్దాం

- సన్నాహక సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు



**కొడంగల్, జనవరి 21 (నినాదం న్యూస్) :** ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు మందాకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే వేయి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని మాదిగ బిడ్డలు గ్రామాలనుంచి తరలిరావాలని ఆ సంఘం నాయకులు పిలుపునిచ్చారు నిచ్చారు. తెలంగాణ ఉద్యమకారుడు ఎర్రన్ పల్లి శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం కొడంగల్ పట్టణంలోని బసిరెడ్డి ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన ఎంఆర్పిఎస్, మాదిగ సోదరుల ముఖ్య నాయకుల సమావేశంలో ఆసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్సీ వర్గీకరణ కు సుప్రీంకోర్టు అనుమతిచ్చినప్పటికీ మాదిగ ఉపకులాలో కొందరు దీనిని అడ్డుకోడానికి శతవిధాల ప్రయత్నిస్తున్నారనీ ఆవేదన వ్యక్తంచేశారు. వర్గీకరణకు రాష్ట్రంలోని ఇతర అన్ని కులసంఘాల నాయకులు, మేధావులు మద్దతిస్తుంటే మాలలు మాత్రం అడ్డుపడడం ఎందుకని ప్రశ్నించారు. ఇప్పటికైనా మాదిగ సోదరులు ఏకతాటిపైకి రావాలని, ఐకమత్యంగా ఉండాలని, కోరారు. వర్గీకరణ జరిగితే మాదిగలకు విద్య ఉద్యోగ రాజకీయాలలో జనాభా ప్రకారం దక్కాల్సిన వాటా దక్కుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. వర్గీకరణ కోసం మందాకృష్ణ మాదిగ పిలుపు మేరకు వేయిగొంతులు-లక్ష డప్పులు కార్యక్రమానికి ప్రతి మాదిగ సోదరుడు సంకన డప్పునేసుకొని హైదరాబాద్ చేరుకొని లక్షడప్పులు మోగించి, మాదిగల ఐక్యతను చాటుకుని,డప్పు సప్పుడు తోనే వర్గీకరణ సాధించుకుందామని పిలుపు నిచ్చారు.ఈకార్యక్రమంలో ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు సోమశేఖర్, జిల్లా నాయకులు మల్కప్ప, అంజి, అంబేద్కర్ యువజన సంఘాల నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేష్ బాబు, డివిఎంసి మెంబర్ దస్తప్ప, తెలంగాణ ఉద్యమకారుడు రేగడిమైలారం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రమేష్ బాబు, దౌల్తాబాద్ మాజీ జడ్పీటీసీ పకిరప్ప, అశోక్, నీటూర్ దస్తప్ప, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ



**కుత్బుల్లాపూర్, జనవరి 21 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద ఇటీవల అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చేరిన మహంకాళి కృష్ణ కు 57,500/-, తడకల మంజుల కు 60,000/-, కళ్లెం రవీందర్ గౌడ్ కు 30,000/-, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు నిరుపేదలకు ఖరీదైన ప్రైవేటు వైద్యం పొందుటకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఎంతగానో మేల్ చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ యాదవ్, నగేష్, మధుసూదన్ , వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం కోసం ఆర్థికసాయం



**చేవెళ్ల, జనవరి21 (నినాదం న్యూస్):** చేవెళ్ల మండల పరిధి కమ్మెట గ్రామానికి చెందిన గొల్లగూడెం యాదయ్య కు బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయినట్టు డాక్టర్లు తెలిపారు. వైద్యం కోసం తన యావదాస్తిని తాకట్టు పెట్టి చూయించుకున్న పూర్తిగా కోలుకోలేకపోయాడు. ఇంకా వైద్యం కోసం డబ్బులు కావాలని వైద్యులు తెలిపారు. చేసేదే మీద దాతల సాయం కొరకు ఎదురుచూస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ నాయకులు కందికొండ విగ్నేష్ గౌడ్ తన వంతు సాయంగా పదివేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆదుకోవడానికి దేవుడు రూపంలో దాతలు ముందుకు వచ్చి పెద్దమనసుతో ఆర్థిక సాయం అందజేసినందుకు, గొల్లగూడెం యాదయ్య కుటుంబ సభ్యులు దాత విగ్నేష్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

- రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన కొలన్ హన్మంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, జనవరి 21 (నినాదం న్యూస్):** ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలానోహన్మంత రెడ్డి తెలిపారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ కావ్య ఎవెన్యూ కాలనీ, నందనవనం కాలనీలో రోడ్ల నిర్మాణ పనులు స్థానిక దివిజియన్ కార్పొరేటర్ కొలను వీరేందర్ రెడ్డి తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం హన్మంతరెడ్డి మాట్లాడుతు 18వ డివిజన్ అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటామని పేర్కొన్నారు. డివిజన్ అభ్యున్నతికి ఎల్లపుడు కాంగ్రెస్ ప్రభుత్వం తొడ్పాటు అందిస్తుందని కులం హనుమంత రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ గోపాల్ రెడ్డి, కార్పొటర్లు, చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, ఆగం పాండు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొలన్ జీవన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రాజేందర్, సత్తి రెడ్డి, సీతారాం రెడ్డి, శంకర్, చౌదరీ, బల్ రెడ్డి, నాగరాజు యాదవ్, రాము, జితయ్య కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్లు మెంబర్లు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మనెంట్ చేయాలి

- మున్సిపల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవిచంద్రన్




**అల్వాల్, జనవరి 21 (నినాదం న్యూస్):** తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ మేడ్చల్ జిల్లా 4వ మహాసభలు మంగళవారం మచ్చ బొల్లారంలో యాదవ్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే రవిచంద్రన్, ప్రధాన కార్యదర్శి కే ఏసు రత్నం,వనంపల్లి జైపాల్ రెడ్డి , ప్రసంగిస్తూ. రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులు ఎదుర్కొన్నటువంటి సమస్యల పై ఫిబ్రవరి నెలలో పోరాట కార్యక్రమాలు రూపకల్పన చేయాలని నిర్ణయించామన్నారు. జిల్లా నాలుగో మహాసభలను కార్మికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులని పార్లమెంట్ చేయాలని. పనిచేసే కార్యక్రమంలో కార్మికుల ప్రమాదాన్నిగురి మరణిస్తే కార్మిక కుటుంబానికి 10 వేల రూపాయలు 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని.. 60 సంవత్సరాలు పైబడిన కార్మికుడు రిటైర్మెంట్ బెనిఫిట్ కింద ఐదు లక్షల రూపాయలు కార్మికుల కుటుంబానికి ఇవ్వాలని కార్మికులకు రావాల్సిన గ్రాడ్యు పెట్టి పర్మినెంట్ కార్మికులకు రావాల్సినటువంటి. బట్టలు సబ్బు నూనె చెప్పులు కుట్టు కూలీలు కార్మికులకు పనిముట్లు తక్షణమే ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ సభకు అధ్యక్షత డి రాములు సయ్యద్ కౌసర్ వహించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి డి సాయిల్ గౌడ్ ప్రసంగిస్తూ కార్మిక ఉద్యమంలో కమ్యూనిస్టు పార్టీ కీలక. భూమిక పోషిస్తుందని కార్మికులు ఎక్కడ సమస్యలు ఉంటే కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ఉత్పన్నమవుతారని కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఉద్యమాలకు అండగా ఉంటామన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా జి మహేందర్ కార్యనిర్వక అధ్యక్షులు డీఎన్ శేఖర్ ఎం రామ్ చందర్ అధ్యక్షులు వి హరినాథ రావు ఉపాధ్యక్షులుగా కే శ్రీనివాసరావు ఆర్ ఎల్లమ్మ డి పద్మారావు ప్రధాన కార్యదర్శి బిఐ శ్రీనివాస్ ఉప ప్రధాన కార్యదర్శి బి నరేందర్ కార్యదర్శులు కే మల్లమ్మ మిరియాల సాయిలు కలమ్మ ఏం బిక్షపతి కోశాధికారి జల్లి తిరుపతి 19 మంది కార్యవర్గం కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## ఆశ, అత్యాశలే సైబర్ నేరగాళ్ల ఆయుధాలు


- మెదక్ జిల్లా ఎస్పి డి.ఉదయ్‌కుమార్



**మెదక్ ప్రతినిధి, జనవరి 21( నినాదం న్యూస్):** మంగళవారం నాడు మెదక్ జిల్లా ఎస్.పి. శ్రీ. డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ ఆదేశానుసారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పిరమిడ్ మరియు మల్టీ లేవలింగ్ మార్కెటింగ్ మోసల గురించి ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ డిఎస్పి శ్రీ.సుభాష్ చంద్ర బోస్ గారు మాట్లాడుతూ "విలాసవంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని,విదేశీ యాత్రలకు పంపుతామని, రక రకాల మాయమాటలతో ఆఫర్లు పెట్టి, ప్రజలనుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి, వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ, ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టే కొత్త కొత్త టెక్నిక్‌లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారు. ఇలాంటి నూతన స్కీంల పట్ల, నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముంది. మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్ కి గానీ మీ సమీప పోలీస్ స్టేషన్ లో నైనా వెంటనే పూర్తి వివరాలతో పిర్యాదు చెయ్యగలరు. ఆలస్యం విషం, అత్యాశ కొంప ముంచుతుందనే నానుడులను మనసా వాచా కర్మణా నమ్మండి" అని మెదక్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, డిఎస్పీ, శ్రీ సుభాష్ చంద్రబోస్ తెలిపారు.

## హైడ్రా చరవతో పార్కు స్థలానికి మోక్షం

- రాష్ట్ర ముఖ్యమంత్రికి, హైడ్రా కమిషనర్‌కు కృతజ్ఞతల వెల్లువ



**అల్వాల్, జనవరి 21 (నినాదం న్యూస్)** మచ్చ బొల్లారం డివిజన్ సాయిబాబా నగర్ కాలనీలో నీ కోట్ల విలువైన స్థలము 1600 ల గజాల పైచిలుకు పార్కు స్థలాన్ని భూ కబ్జాదారుల నుండి అన్యాక్రాంతం కాకుండా కాపాడినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ధన్యవాదాలు తెలుపుతూ కాలనీ పార్కు స్థలంలోనే కాలనీ వాసులు విలేకరుల సమావేశం నిర్వహించారు..దాదాపు 15 సంవత్సరం నుండి అలుపెరుగని పోరాటం చేస్తున్నామని ఎట్టకేలకు ప్రభుత్వము స్పందించి దాదాపు పది లక్షల 50 వేలు పార్కు అభివృద్ధికి బడ్జెట్ మంజూరు చేసి పార్కు పనులను ప్రారంభించిన హైడ్రా బృందానికి జిహెచ్ఎంసి అల్వాల్ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. దీనికి సహకరించిన కాలనీవాసులు ఏసిపి చంద్రశేఖర్, శ్రీనివాస్, సుధాకర్, లకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ కాలనీ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ ఐలేని మల్లారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సంజీవరెడ్డి, జనరల్ సెక్రెటరీ ఎస్ వరుణ్, సత్యనారాయణ, కోశాధికారి సుభాష్ రావు, ప్రణీత రెడ్డి, పద్మారెడ్డి పాల్గొన్నారు.

## ఆలయ ర్మాణానికి లక్ష రూపాయల విరాళం



**చేవెళ్ల, జనవరి 21(నినాదం న్యూస్):** చేవెళ్ల మండలం పామేన గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ వీరభద్ర గుడి నిర్మాణానికి, ముడిమ్యాల సొసైటీ చైర్మన్, గోనే ప్రతాపరెడ్డి లక్ష ఒక వెయ్యి రూపాయలు గుడి నిర్మాణానికి, విరాళం అందించారు. అనంతరం గ్రామ, పెద్దలు, శాలువాతో, సన్మానించారు, ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల, కార్యదర్శి, ఎర్ర గోపాల్, మాజీ ఎంపిటిసి, సత్యనారాయణ, కృష్ణ, సుందర్, రఘు, కృష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన గ్రామసభలు...




**కొల్చారం, జనవరి 21 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలైన రైతుబంధు, ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డు మంజూరీకి మండల వ్యాప్తంగా కోనాపూర్, తుక్కాపూర్, వసూరం తండా, సీతారాం తండా, వెంకటాపూర్ పంచాయతీలలో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ పథకాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించారు. నూతన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కోనాపూర్, తుక్కాపూర్ గ్రామాలలో బి ఆర్ ఎస్ యువత విభాగం అధ్యక్షులు తుంకులపల్లి సంతోష్ రావు, రంగంపేట పిఎసిఎస్ వైస్ చైర్మన్ మోత్కు మల్లేశం, దొడ్ల ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామ సభలలో అధికారులు ప్రకటించిన జాబితాలో అసలైన అర్హులకు లబ్ధి చేకూరలేదని విమర్శించారు. ఇందిరమ్మ భరోసా కింద ఇచ్చే 12 వేల రూపాయలకు 2023- 24 సంవత్సరాల లో ఉపాధి హామీ పథకంలో కనీసం 20 పని దినాలకు హాజరైన వారిని ఎంపిక చేయడం వల్ల చాలామంది నిరుపేదలకు అన్యాయం జరిగిందన్నారు. కొంతమంది నిరుపేదలు ఊరిలో గుంట భూమి లేక, చేయటానికి పని దొరకక, ఉపాధి హామీ పథకంలో వచ్చే డబ్బులతో కుటుంబం గడవక ఊరు విడిచి వలస వెళ్లారన్నారు. అటువంటివారు జాబ్ కార్డు ఉండి, గతంలో ఉపాధి హామీ పథకంలో పని చేసిన వారే అయినప్పటికీ ఇందిరమ్మ భరోసా పథకంలో వారికి మొండి చెయ్యి ఎదురైందన్నారు. జాబ్ కార్డు పొందిన నాటినుండి చేసిన పని దినాలను పరిగణలోకి తీసుకుంటే వారికి లబ్ధి చేకూరేదని అభిప్రాయపడ్డారు. ఇదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల దరఖాస్తుదారులకు సైతం నిరాశే ఎదురైందన్నారు. కేవలం గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న పాత దరఖాస్తుదారులకే కొత్త రేషన్ కార్డులు వచ్చాయన్నారు. పూరి గుడిసెలు ఉన్న వారికి సైతం ఇందిరమ్మ ఇండ్లు అందని ద్రాక్షలా మారిందన్నారు. లబ్ధిదారుల ఎంపిక జాబితాను సరిచూసుకొని మిగతా వారికి కూడా పథకాలు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం తుక్కాపూర్ మాజీ సర్పంచ్ శ్రీశైలం మాట్లాడుతూ... తుక్కాపూర్ గ్రామంలో అర్హులైన కొందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు రాలేదని వారందరికీ లబ్ధి చేకూరేలా కాంగ్రెస్ పార్టీ తరపున కృషి చేస్తామన్నారు. కాగా ఎంపీడీవో కృష్ణవేణి మాట్లాడుతూ 3.5 ఎకరాల తరి, 7.5 ఎకరాల మాగాని, 1.5 లక్షలకు లోబడిన ఆదాయదారులదారులనే రేషన్ కార్డులకు అర్హులుగా గుర్తిస్తామన్నారు.

## మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు



**అల్వాల్, జనవరి 21 (నినాదం న్యూస్):** అల్వాల్ పరిధిలోని తిరుమలగిరిలోని ఆర్మీ పబ్లిక్ పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల అంశంపై తెలంగాణ మాదకద్రవ్యాల నిరోధక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డిఎస్పి శివ నాయుడు,శంకర్ యాదవ్ లు పాల్గొని విద్యార్థులకు మాదకద్రవ్యాలు తీసుకోవడం మూలంగా జరిగే దుష్పరిణామాలను వివరించారు. ఇటీవల కాలంలో పాఠశాల కళాశాల విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలుగా మారుతున్న నేపథ్యంలో వారిలో అవగాహన కల్పించాలన్న సంకల్పంతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వారు తెలిపారు. మాదకద్రవ్యాలు మనిషిలోని పరివర్తనను పూర్తిగా నశింపజేసి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని అన్నారు. తెలంగాణ యాంటీ నార్కోటెక్ బ్యూరో ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనకై కృషి చేస్తున్నట్లు అందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావలసిన బాధ్యత ఉందని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలిసి మాదగద్రవ్యాలో వాడొద్దని పోస్టర్లను పాఠశాలల్లో అంటించారు. ఆర్మీ పబ్లిక్ పాఠశాల కౌన్సిలర్ డాక్టర్ సుధా, మేనన్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు.

## రోడ్డు భద్రత గురించి అవగాహన సదస్సు




**అల్వాల్, జనవరి 21 (నినాదం న్యూస్):** రోడ్డు భద్రత మాసిత్వవాలలో భాగంగా తిరుమలగిరి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మధు బాబువారి సిబ్బందితో కలసి అల్వాలలోని గౌతమ్ మోడల్ స్కూల్ యందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు దాటే సమయం లో వాహనం నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ట్రాఫిక్ సిగ్నల్స్ ట్రాఫిక్ గుర్తులగురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన అమ్మ ఫౌండేషన్ సభ్యులు

**జమ్మికుంట, జనవరి 21 (నినాదం న్యూస్) :** వీణవంక మండలం, శ్రీరాముల పేట గ్రామానికి చెందిన ఏరుకొండ సదయ్య సగర గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా ఇట్టి విషయాన్ని కరీంనగర్ జిల్లా సగర సంగం ప్రధాన కార్యదర్శి కట్ట రాజు అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న



ముదిరాజుకు ఫోన్ ద్వారా తెలియజేయగా తక్షణమే స్పందించిన సమ్మన్న తమ ఫౌండేషన్ సభ్యులతో కలిసి ఈరోజు మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా సగర సంఘం అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర ,శ్రీరాముల పేట గ్రామ అధ్యక్షుడు దేవునూరి రాజేందర్ సగర ఉపాధ్యక్షుడు కుర్మిండ్ల మల్లయ్య సగర, మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, అమ్మ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, వీణవంక మండల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు పల్లెర్ల కిరణ్ గుప్తా, సభ్యులు గంధం లక్ష్మణ్, వేణు, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి

### -ఎంఈఓకు ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం

**జమ్మికుంట, జనవరి 21 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ మండల పరిధిలో గల ఏకశిలా , టెట్రా హెడ్రోన్ , మోంటెసరి, గ్రీన్ సైడ్జ్,కేరళ, న్యూ కాకతీయ పాఠశాలలలో రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ నిబంధనలు పాటించకపోవడమే కాకుండా వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులకు విద్యా బోధన సక్రమంగా లేకపోవడం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం అన్నారు. ఈ విషయంపై స్థానిక హుజురాబాద్ మండల విద్యాధికారి కి వినతి పత్రం అందజేయడం జరిగింది కావున తక్షణమే ఆ పాఠశాలలపై చర్యలు తీసుకొని పాఠశాలలను సీజ్ చేయాలని కోరడమైనది లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.



## నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

### -సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించిన ఎమ్మెల్సీ బల్మూరి

**జమ్మికుంట, జనవరి 21 (నినాదం న్యూస్) :** నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఉంటుందని ఆర్థిక స్థోమత లేక మెరుగైన వైద్యం పొందిన వాళ్లకు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు. ఇల్లంతకుంట మండలానికి చెందిన ఏనుగుల సంపత్ గట్టు అశోక్ గుండారపు శ్రీలత పలు అనారోగ్య సమస్యల తో హాస్పిటల్ కి వెళ్లి వైద్యం కోసం దరఖాస్తు చేసుకోగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సుమారు లక్షల 50 వేల రూపాయల విలువచేసే చెక్కులను యూత్ కాంగ్రెస్ ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు పెద్ది శివకుమార్ ద్వారా



లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు మెరుగైన వైద్యం అందుతుందని కష్టాల్లో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. లబ్ధిదారులు తమ బాధలను ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కు వివరించగా స్పందించిన వెంకట్ వారికి సీఎంఆర్ ఆఫ్ చెక్కులను అందించడం సంతోషంగా ఉందని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు శివకుమార్ తెలిపారు.

### లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను

## సద్వినియోగం చేసుకోవాలి

### -రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

### -గ్రామ సభలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమిటి రెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్, జనవరి 21(నినాదం న్యూస్ ):** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పని చేస్తుందని లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. కొత్తపల్లి




మండలం బద్దిపల్లిలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తులతో పాటు ఇప్పుడు జరిగే గ్రామ సభలలో ఇచ్చిన దరఖాస్తులు మరియు ఈ గ్రామ సభలలో హాజరుకు వీలుకాకపోయినా సంభందిత అధికారులకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు అన్నిటినీ పరిశీలించి అర్హులందరికీ పథకాలు అందేలా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.గత ప్రభుత్వ హాయంలో వ్యవసాయానికి పనికి రాని భూములకు రాళ్ళు రప్పలకు కూడా రైతు భందు ఇచ్చారని రైతుభరోసా ఉద్దేశ్యమే సాగుకు పెట్టుబడి అని వ్యవసాయమే చేయనప్పుడు ఎందుకు ఇవ్వాలని అన్నారు.గత ప్రభుత్వంలో భూమిలేని నిరుపేదల గురించి ఏ ఒక్క రోజు వాళ్ళు ఆలోచన చేయలేదని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమిలేని నిరుపేదలకు కూడా పన్నెండు వేల రూపాయలు ఇచ్చి ఈ ప్రభుత్వం ఆదుకుంటుందని ఉపాధి హామీ పనులలో కనీసం ఇరవై రోజులు పని చేసి ఉంటే సరిపోతుందని నరేందర్ రెడ్డి అన్నారు.గత పది సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా ఈ ప్రాంతం నుండి పౌర సరఫరాల మంత్రిగా గంగుల కమలాకర్ ఉండి విఫలమయ్యారని అర్హత ఉన్న అందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపివో నర్సింహ రెడ్డి, గ్రామ స్పెషల్ ఆఫీసర్ అనూష,డిప్యూటీ తహశీల్దార్ సుమలత,ఆర్ఐ రజినీ కుమార్,ఏఈవో రాజేంద్ర ప్రసాద్,కార్యదర్శి కన్యాకుమారి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వామి గౌడ్,మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, పర్షరాములు,శేఖర్,రవి,మాజీ సర్పంచ్ లక్ష్మయ్య అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్హులందరికీ పథకాలు అందించేందుకే గ్రామసభలు

### -జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, జనవరి 21(నినాదం న్యూస్):** అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.ప్రభుత్వ పథకాల అమల్లో భాగంగా జిల్లాలోని చొప్పదండి మండలం భూపాలపట్నం, రామడుగు మండలం మోతే గ్రామాల్లో, కొత్తపల్లి మున్సిపల్ పరిధిలోని



ఆరవ వార్డులో నిర్వహించిన గ్రామ, వార్డు సభలకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్తపల్లి ఏర్పాటుచేసిన వార్డు సభలో మాట్లాడుతూ అర్హులై ఉండి జాబితాలో పేరు లేని వారు దరఖాస్తులను గ్రామ వార్డు సభల్లో సమర్పించాలని సూచించారు. అధికారులు దరఖాస్తుల రిజిస్టర్ చేసి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని తెలిపారు. ప్రస్తుతం గ్రామసభలో ప్రకటించిన జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయవచ్చని అన్నారు. ప్రజలు ఏ పథకం కోసం అయినా తెల్లగాగితంపై దరఖాస్తు సమర్పించాలని సూచించారు. ప్రజా పాలన సేవా కేంద్రాల్లో కూడా దరఖాస్తు సమర్పించవచ్చని అన్నారు. రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేరు చేర్చేందుకు కూడా గ్రామసభలో దరఖాస్తు చేయవచ్చని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, కొత్తపెల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఏఈఓలు పాల్గొన్నారు.

# అధికారులకు తలనొప్పిగా గ్రామ సభలు

- బూజునూరులో అధికారులను నిలదీసిన ప్రజలు
- అర్హులకు న్యాయం జరగలేదని ప్రజల ఆందోన
- గ్రామసభల్లో టిఆర్ఎస్ నేతల హవా.?



**జమ్మికుంట, జనవరి 21, (నినాదం న్యూస్) :** హుజురాబాద్ నియోజకవర్గంలోని సింగపూర్, చెల్పూర్ కందుగుల, బూజునూరు గ్రామాల్లో ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ భరోసా పథకాల్లో అవకతవకలు జరిగాయని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. సింగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ భరోసా పథకంలో అవకతవకలు జరిగాయని మహిళలు గొడవకు దిగగారు. చేల్పూర్ గ్రామంలో ప్రభుత్వం ప్రకటించిన అన్ని పథకాల్లో అర్హుల జాబితా సక్రమంగా లేదని అనర్హుల జాబితాను చదువుతున్నారని ఆర్డీఓ రమేష్ బాబు, తహసీల్దార్ కనకయ్య ను గ్రామస్తులు నిలదీశారు. లబ్ధిదారుల ఎంపికను ఎవరు చేశారని గ్రామస్తులు అధికారులతో వాగ్వాదాన్ని దిగారు. హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో అలాగే నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో టిఆర్ఎస్ నేతల హవా కనిపించింది. లబ్ధిదారుల ఎంపికలు టిఆర్ఎస్ కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు పలువురు లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేశారు. మరికొన్ని చోట్ల కనీసం కాంగ్రెస్ నేతలకు సమాచారం కూడా ఇవ్వకుండా వారు పంపిన అర్హుల లిస్టులను పక్కనపెట్టి అనరులకు లబ్ధి చేకూరేలా అర్హుల జాబితాను అధికారులు ప్రకటించినట్లు విమర్శలు వెలు వెత్తుతున్నాయి గ్రామసభల్లో అధికారులు ఇందిరమ్మ గృహాలు, రైతు భరోసా, రేషన్ కార్డులకు, ఇందిరమ్మ భరోసా పథకాలకు సంబంధించి జాబితాను చదివి వినిపించారు.అనంతరం ఈ జాబితాలో ఉన్న వారందరికీ సంక్షేమ పథకాలు వస్తాయా..? తొలగిస్తారా..? జాబితాలోని తమ పేర్ల లేవని మా సంగతి ఏంటి అని గ్రామస్తులు అధికారులను నిలదీసి గొడవకు దిగారు. అర్హులైన వారికి అన్ని రకాల పథకాలను ప్రభుత్వం అందిస్తుందని ఆర్డీఓ రమేష్ బాబు, ఎమ్మార్వో కనకయ్య ప్రజలకు సర్ది చెప్పారు. అలాగే సింగపూర్ గ్రామంలో జరిగిన గ్రామసభలో ఇందిరమ్మ భరోసా పథకంలో అవకతవకలు జరిగాయని మహిళలు అధికారులు నిలదీసి గొడవకు దిగారు. భూమిలేని తమకు ఇందిరమ్మ భరోసా పథకం కింద ఎంపిక ఎందుకు చేయలేదని సింగపూర్ గ్రామంలో చాలాసేపు మహిళలు గొడవకు దిగడంతో పోలీసులు వారిని అక్కడి నుంచి తీసుకెళ్లారు. అనంతరం అధికారులు గ్రామసభ ముగించుకొని వెళ్లిపోయారు. ఇలా ఎక్కడ చూసినా గ్రామ సభలు అధికారులకు తలనొప్పిగా మారాయి..

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- మండలం ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి

**జమ్మికుంట, జనవరి 21 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రారంభిస్తున్న సంక్షేమ పథకాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందజేస్తామని సైదాపూర్ మండల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి అన్నారు. జనవరి 26న ప్రారంభించే నాలుగు ప్రభుత్వ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను గ్రామసభల ద్వారా తీసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు. మంగళవారం నుండి ప్రారంభమైన గ్రామసభలను మండలంలోని రాములపల్లి గుజ్జులపల్లిలో నిర్వహించారు. రెండు గ్రామాలలో నిర్వహించిన గ్రామసభ కు భారీ ఎత్తున లబ్ధిదారులు తరలివచ్చి పథకానికి అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవడం జరిగింది. అనంతరం రేషన్ కార్డు లేని వారు మార్పులు చేర్పులు చేయాలనుకునేవారు దరఖాస్తు చేసుకోవచ్చని వారు సూచించారు. రేషన్ కార్డుకు గతంలో దరఖాస్తు చేసుకొని ఇప్పుడు రానివారు ఎవరైనా ఉంటే తిరిగి దరఖాస్తు చేసుకోవాలని తప్పకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ప్రభుత్వం అందిస్తుందని అధికారులు



తెలిపారు. ప్రభుత్వం ముఖ్యంగా నాలుగు పథకాలను ఈ నెల 26 నుండి ప్రవేశ పెట్టడం జరుగుతుందని అవి రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త ఆహార భద్రత కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఈ పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి యాదగిరి రజనీకాంత్ పంచాయతీ సెక్రెటరీ మనోహర్ రెడ్డి డిప్యూటీ తాసిల్దార్ నాగార్జున గుజ్జులపల్లి ప్రత్యేక అధికారి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులను గుర్తించడంలో అధికారులు విఫలం

- రసాబసగా బూజునూరు గ్రామసభ

**జమ్మికుంట, జనవరి 22 (నినాదం న్యూస్) :** అర్హులైన లబ్ధిదారులకు కాకుండా అనర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తున్నారంటూ గ్రామ సభలో ప్రజలు అధికారులతో వాగ్వివాదానికి దిగడంతో బూజునూరు గ్రామసభ రసాబసగా మారింది.ఇల్లందకుంట మండలంలోని బూజునూరు గ్రామంలో నిర్వహించిన గ్రామసభ లబ్ధిదారుల నిరసనతో రసాభాసగా మారింది. బూజునూరు గ్రామంలో ఎంపీడీవోపుల్లయ్యఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించగా నిజమైన లబ్ధిదారుల పేర్లు లేవని లిస్టులో అనర్హుల పేర్లు మాత్రమే ఉన్నాయని ప్రజలకు, నిరుపేదలకు అధికారులు అన్యాయం చేస్తున్నారంటూ లబ్ధిదారులు కన్నీరు మున్నీరుగా విలపించారు. గతంలో అధికారులు ఇంటికి వచ్చి పూర్తి వివరాలు సేకరించడంతోపాటు తమకు గుంట భూమి కూడా లేదని నిర్ధారించుకొని ఫోటోలు తీసుకున్న తదుపరి ఈరోజు లిస్టులో తమ పేరు రాలేదని ఓ మహిళకన్నీటిపర్యంతమవుతూ తనకు న్యాయం చేయాలంటూ ఎంపీడీవో పుల్లయ్య కాళ్ళ మీద పడి వేడుకుంది. అదేవిధంగా మరో మహిళ తన కూడా ఉండడానికి ఇల్లు లేదని అధికారులు తమకు తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారులకు



ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందడం లేదని కొంతమంది రాజకీయ నాయకుల స్వలాభం కోసం వారికి అనుకూలంగా ఉన్న వారి పేర్లను అధికారులతో రాయించుకున్నారని గ్రామస్తులు మండిపడ్డారు. సభలో లబ్ధిదారులు పెద్ద మొత్తంలో నిరసన వ్యక్తం చేయడంతో గ్రామసభ కాస్త రసాభాసగా మారింది. అదేవిధంగా ఇల్లందకుంట మండలంలోని కనపర్తి, లక్ష్మాజిపల్లి, బోగంపాడు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించగా లబ్ధిదారులు అధికారులకు వినతి పత్రాలను దరఖాస్తు ఫారాలను అందజేశారు. మండల స్థాయి అధికారులు గ్రామాలలో ఉన్న నిజమైన లబ్ధిదారులను గుర్తించి తగిన న్యాయం చేయాలని వారు కోరారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- మాజీ సర్పంచ్ ల పెడింగ్ బిల్లులు చెల్లించండి
- గతంలో నన్ను ఏ కార్యక్రమానికి పిలువలేదు
- కలిసి కట్టుగా పనిచేద్దాం అభివృద్ధి చేసుకుందాం
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్

**కరీంనగర్, జనవరి 21(నినాదం న్యూస్ ):** ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం బెజ్జంకి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన వాణిజ్య సముదాయ భవనంతోపాటు ఫంక్షన్ హాల్‌ను ఆయన మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు.బెజ్జంకి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు తన్నీరు శరత్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ వివిధ వర్గాల అభ్యున్నతి కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు



చేస్తున్నాయన్నారు.ఆయా పథకాల ద్వారా లబ్ధిపొందడమే కాకుండా వాటి సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఈ పథకం ద్వారా చిన్న, సన్నకారు రైతులందరికీ కనీస ఆదాయ మద్దతుగా ఏడాదికి రూ. 6,000 అందజేస్తారన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజాసమస్యల పరిష్కారానికి పాటుపడుతున్నారు. జిల్లాలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులంతా కలిసికట్టుగా ఉండటం వల్లనే ప్రజాసమస్యల పరిష్కారానికి సమిష్టి కృషి చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల వరకు మాత్రమే రాజకీయ పార్టీల మధ్య పోటీ ఉంటుందని, ఎన్నికల తర్వాత ప్రజా సమస్యలపై అన్ని పార్టీలు ఏకమవుతాయన్నారు. వివిధ పార్టీల నాయకులతో కలిసి పనిచేసే విషయంలో తనకెలాంటి బేషజాలు లేవి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.

## ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయండి

**పెద్దపల్లి,జనవరి21(నినాదం న్యూస్)** ఉద్యమ కారుల సంక్షేమానికి కృషి చేయాలని పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీక్రిష్ణ ను కలిసి ఉద్యమ కారుల సంఘం అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ ఆద్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. పెద్దపల్లి పట్టణంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయాలని , రాష్ట్ర ముఖ్యమంత్రి వద్దకు ఉద్యమకారుల సమస్యలు తీసుకెళ్ళాలని కోరారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పించాలని కోరామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఎంపీకి వివరించారు. ఎంపీ సానుకూలంగా స్పందించి తనవంతు ప్రయత్నం చేస్తే అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమకారులు నూనె రాజేశం ముదిరాజ్ , పోతు జ్యోతి రెడ్డి , దొబ్బడ చంద్రకళా , లలిత ఠాగూర్, కందుల సదాశివ్ , మంద భాస్కర్ యాదవ్ , బూర్ల



ధనుంజయ్ , పెన్జర్ల మల్లన్న , తూముల నబ్బారావు , వంగ రవిందర్ , చింతకుంట వెంకటరెడ్డి , కంకటి శ్రీనివాస్ , రౌతు సందీప్ , కలువల రవీందర్ , కాలువల తిరుపతి , కొండ రవి , కొవ్వూరి శ్రీకర్ , కొలిపాక సంపత్ , బుర్ర తిరుపతి గౌడ్ , పలకల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**కరీంనగర్, జనవరి 21(నినాదం న్యూస్ ):** కమలాపూర్ మండలంలో పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలపై మండలిలో ధనవంతుగా పోరాటం చేస్తానని అన్నారు ప్రశ్నించే గొంతుకను మండలికి పంపిస్తే పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. పట్టబద్రుల సమస్యలు తెలిసిన వాడిని మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. విద్యావంతులు, మేధావులకు వేదికగా శాసన మండలి మార్చాలని లక్ష్యంతో ముందుకొస్తున్నానని గెలిపిస్తే నాదైన శైలిలో మార్పు చేసి చూపెడతానని అన్నారు.గతంలో గెలిచిన ఏ అభ్యర్థి నిరుద్యోగులకు న్యాయం చేయలేదని తెలంగాణలోని నిరుద్యోగులు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు నైపుణ్యాభివృద్ధిలో రాణించేలా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో డిగ్రీ, పీజీ ప్రైవేట్ కళాశాల ఫీజు రియంబర్స్మెంట్ విద్యార్థుల స్కాలర్షిప్, బకాయిలు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని అన్నారు. రాబోవు పట్టభద్రుల ఎన్నికల బరిలో ఉన్న తనకు అన్ని వర్గాల నుండి మంచి స్పందన లభించిందని కచ్చితంగా గెలుస్తున్నానని మరోవైపు ట్రస్మా బలపరిచిన వ్యక్తిగా ప్రైవేట్ స్కూల్లో సమస్యలు తెలిసిన వ్యక్తిగా మీ ముందుకు వస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి జోన్ జనరల్ సెక్రటరీ తుముల దేవేందర్ ,కమలాపూర్ ట్రస్మా అధ్యక్షులు కాసూరి రామ్మూర్తి,ట్రస్మా గౌరవ అధ్యక్షులు ప్రేమ్ చందర్, ట్రస్మా సభ్యులు చల్లూరి ప్రభాకర్, భాస్కర్, రమేష్ ,మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకందారుల ఎన్నికలు రాష్ట్ర వ్యాప్తముగా ఒకేసారి జరిపించాలి

### -బుచ్చన్న యాదవ్, అయిలన్న కురుమ



**కరీంనగర్, జనవరి 21(నినాదం న్యూస్ )** తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం కరీంనగర్ జిల్లా 2025 క్యాలెండర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కటికిరెడ్డి బుచ్చన్న యాదవ్, రాష్ట్ర కార్యదర్శి కడారి అయిలన్న కురుమ, రాష్ట్ర కోశాధికారి కాల్వ శ్రీనివాస్ యాదవ్ మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చెర్ల పద్మా యాదవ్ దుంద్ర రాజన్న యాదవ్ జిల్లా కార్యదర్శి సందవేని గీతాంజలి యాదవ్ బుస అంజన్న యాదవ్ జిల్లా అధ్యక్షులు చిగుర్ల శ్రీనివాస్ కురుమ, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండువేని రాజు కరీంనగర్ ప్రెస్ భవన్లో క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కటికిరెడ్డి బుచ్చన్న యాదవ్, కడారి అయిలన్న కురుమ మాట్లాడుచూ రాష్ట్ర స్థాయిలో గొర్రెల పెంపకంగారుల సహకార సొసైటీలలో ఏడు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు కూడా ఎన్నికలు పూర్తిస్థాయిలో జరగలేదు. ఒకేసారి అన్ని గ్రామ సొసైటీలలో ఎన్నికలు జరిపించి జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి వరకు చైర్మన్ పదవులు భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా మన్నారు. కురుమ యాదవులకు గొర్రెల పంపిణీ ఈ ప్రభుత్వము చేస్తామని చేయలేదన్నారు. వెంటనే 80% సబ్సిడీతో గొర్రెలు కొనుగోలు చేసి ఇప్పించాలని, ప్రభుత్వ పథకాలు అన్ని వర్తింప చేయాలని కురుమ యాదవ్ లకు 50 సంవత్సరాల వారికి 6000 పెన్షన్ ఇవ్వాలన్నారు. దేవాదాయ చైర్మన్ పదవులు కురుమ యాదవులకు కేటాయించాలన్నారు. సర్పంచ్ జెడ్పిటిసి ఎంపిటిసి కురుమ యాదవులు అధిక సంఖ్యలో గ్రామాలలో గెలిపించుకోవాలవి పిలుపునిచ్చారు. 18 శాతం ఉన్న కురుమ యాదవులకు రాజకీయంగా ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ స్థానాలలో అవకాశాలు కల్పించాలన్నారు. మండల కేంద్రాలలో కమిటీ హాలు నిర్మాణ స్థలముతో పాటు భవనాలు నిర్మించి ఇవ్వాలన్నారు. మాంస విక్రయాలు సంతలు ఏర్పాటు చేయాలన్నారు. జీవో నెంబర్ 559, జీవో నెంబర్ 1000 లను సవరించి ప్రతి గ్రామాన 5 ఎకరాల భూమి, చెరువు గట్లపై తుమ్మచెట్టు పెంచి ఇవ్వాలన్నారు. గొర్రెల మేతకు ఫారెస్ట్ అధికారులు అనుమతులు ఇవ్వాలన్నారు. గొర్రెల పెంకణదారులు ప్రమాదవశాత్తు చనిపోతే ఉచిత ప్రమాద బీమా 10 లక్షలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో మంచాల రవీందర్ యాదవ్ సందవేని ప్రసాద్ యాదవ్ జంగ కొమురయ్య యాదవ్ గజ్జి అయిలయ్య మండే రాజు యాదవ్ బండి మల్లన్న యాదవ్ ఆవుల మల్లేష్ యాదవ్ కడారి రాయుడు నల్లంగి కొమురయ్య మర్రి వెంకట మల్లు జంగ తిరుపతి యాదవ్ నన్నవేని కొమురయ్య యాదవ్ బండ అనిల్ యాదవ్ నాయకులు పాల్గొన్నారు..

## సదరం సర్టిఫికెట్ 24 గంటలలో పొందవచ్చు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**



**పెద్దపల్లి, జనవరి 21(నినాదం న్యూస్):** దివ్యాంగులు ఇకనుంచి సదరన్ సర్టిఫికెట్ కేవలం 24 గంటల్లో పొందవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులకు క్యాంపుకు హాజరైన తరువాత జారీ చేసే సదరం సర్టిఫికెట్ గతంలో రోజుల తరబడి సమయం పట్టేదని,ఇక నుంచి కేవలం 24 గంటల వ్యవధిలో జారీచేసి అందించడం జరుగుతుందని,ఈ ధ్రువ పత్రాలను కలెక్టరేట్ లోని (ఐ.డి.ఓ.సి) జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కార్యాలయంలో 24 గంటల తర్వాత పొందవచ్చని ఈ అవకాశాన్ని జిల్లాలోని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నాసో ఒలింపియాడ్‌లో గాయత్రి విద్యార్థులకు గోల్డ్‌మెడల్స్

**-గాయత్రి విద్యా సంస్థల అధినేత శ్రీనివాస్**




**పెద్దపల్లి,జనవరి21 (నినాదం న్యూస్):** గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులకు భయం లేకుండా ఉండేందుకే వివిధ పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నామని గాయత్రి విద్యా సంస్థల అధినేత శ్రీనివాస్ అన్నారు. ఇటీవల నిర్వహించిన నాసో ఒలింపియాడ్ లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన తొమ్మిది మంది విద్యార్థులు విజయం సాధించారు. 9 వ తరగతికి చెందిన విద్యార్థులు కర్ర రుహిక, అల్లెంకి మహాలక్ష్మి, నూర్ ఫాతిమా,ఎన్.హరిణి,ఎన్.శ్రీహిత 7వ,ఎ.సాత్విక్ తేజ,ఎం.మన్విత్,ఎ. హవిష్ జై 6వ,కె.వర్షిక 3వ, తరగతులకు చెందిన విద్యార్థులు గోల్డ్ మెడల్స్ తో పాటు ప్రశంసా పత్రాలు పొందినట్లు తెలిపారు. అలాగే ఎస్.అక్షయ,కె.శివ స్వరూప్ 5వ,ఎస్. యశస్వి 7వ,తరగతుల ప్రశంసా పత్రాలతో పాటు రెండవ లెవల్ కు ఎంపికైనట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భవిష్యత్ లో రాయబోయే వివిధ పోటీ పరీక్షల పట్ల పిల్లల్లో ఇప్పటినుండే అవగాహన కల్పించి,వారికి పోటీ పరీక్షల పట్ల భయాన్ని తొలగించి వారు బాగా రాణించేలా ప్రోత్సహించాలనే ఆలోచనతో పాఠశాల నుండి వివిధ ఒలింపియాడ్ పరీక్షలు రాయిస్తున్నట్లు తెలిపారు. మా కృషికి, ప్రోత్సాహానికి మా విద్యార్థులు సాధిస్తున్న ఈ పతకాలే నిదర్శనమన్నారు. అనంతరం ఆయన లెవల్ -2 కి అర్హత సాధించిన విద్యార్థినీ విద్యార్థులను, విద్యార్థులకు మార్గ నిర్దేశం చేసిన ఉపాధ్యాయులను అభినందించి, విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ తో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్,ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**-వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ మినుపాల ప్రకాశరావు**



**సుల్తానాబాద్, జనవరి 21(నినాదం న్యూస్):** ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26 నుండి అమలు చేయబోతున్న నాలుగు సంక్షేమపథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,ఆహార భద్రత కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రజా ప్రభుత్వం లో అర్హులైన అందరికీ పక్కా గా సంక్షేమ పథకాలు అందిస్తామని సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ మినుపాల ప్రకాష్ రా వుస్పష్టంచేశారు. మంగళవారంసుల్తానాబాద్ మం డలం గట్టేపల్లి, మియాపూర్ గ్రామాలలో జరిగిన ప్రజాపాలన గ్రామ సభకు వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ ప్రకాష్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా పాలన గ్రామసభల్లో చదివిన జాబితాలో పేర్లు రా ని అర్హులు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఏ ఒక్కరూ ఆందోళన గురి కావద్దని, ఇ ది నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ శ్రేణులు దన్ నాయక్ దామోదర్ రా వు,మాజీ సర్పంచ్ పెద్దన్న,తోపాటు గ్రామ కార్యద ర్శి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం రాలేదని యువకుడు ఆత్మహత్యాయత్నం

**-చికిత్స పొందుతూ మృతి**



**మంథని జనవరి 21( నినాదం న్యూస్):** ఎన్నిసార్లు ప్రయత్నించినప్పటికీ ఆర్మీ, పోలీస్ సెలక్షన్లో విఫలం చెందానని మనస్థాపంతో నాలుగు రోజుల క్రితం ఆత్మహత్యాయత్నం చేసిన ఓ యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన కూరాకుల సాయికుమార్ (22) గత కొన్ని సంవత్సరాలుగా ఆర్మీ పోలీస్ పోస్టుల కోసం ప్రిపేర్ అవుతున్నాడు. ఎంత ప్రయత్నించినప్పటికీ ఉద్యోగం రాకపోవడంతో తన మానసికంగా కృంగిపోయనని తండ్రితో చెప్పాడు. గురువారం పొలం వద్ద పురుగుల మందు సేవించి ఇంటికి వచ్చాడు. ఈ విషయం తండ్రికి చెప్పడంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ యశోద ఆసుపత్రి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. మృతుని తండ్రి సమ్మయ్య ఫిర్యాదు మేరకు ఎస్సై నరేష్ కేసు నమోదు చేశారు.

## సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

**-జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్**



**సుల్తానాబాద్, జనవరి 21(నినాదం న్యూస్):** సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంత టి అన్నయ్య గౌడ్ ప్రజలకు పిలుపు నిచ్చారు. మం గళవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని మా ర్కండేయ కాలనీ, గాంధీనగర్ లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ఆయన ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టా త్మ కంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇం దిరమ్మ ఇళ్లు,ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇం దిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారుల ఎంపిక క్షేత్రస్థాయిలో నిర్వహించినట్లు తెలిపారు. మున్సిపల్ వార్డుల్లో గ్రామసభలు నిర్వహించి అర్హులైన అందరికీ పక్కాగా సంక్షేమ ఫలాలు అం దిస్తామని అన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వ చ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్ర భుత్వ మార్గదర్శకాలకు అనుగుణం గా అర్హులను నిర్ధారించామని,పేరు రాని అర్హులు ఉంటే దరఖా స్తు ఇవ్వాలని,అందుబాటులో లేనివారు దరఖా స్తు చేయొచ్చునని స్పష్టం చేశారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలు ని రంతర ప్రక్రియ అని అర్హత కలిగిన వారు ఎప్పుడై నా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ ఛైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కౌన్సిలర్లు చింతల సునీత, అనుమాల అరుణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందునూరి పోశం, అం తటి లక్ష్మణ్, మెరుగు జ్యోతి, సముద్రాల విష్ణు, కిరణ్, గోరే, అధికారులు తిరుపతమ్మ, అరుణ్, వనజ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికి ప్రభుత్వ పథకాల అమలు

- జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలి
- జూలపల్లి మండలం చీమల పేట గ్రామంలో గ్రామసభ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష
- ఎమ్మెల్యే విజయ రమణారావు



**పెద్దపల్లి, జనవరి 21(నినాదం న్యూస్):** ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన కార్యక్రమాలను అర్హులందరికీ సాచురేషన్ పద్ధతిలో అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష జూలపల్లి మండలం చీమల పేట గ్రామంలో 4 నూతన కార్యాక్రమాల అమలు పై నిర్వహించిన గ్రామ సభలో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న 4 కార్యక్రమాలను అర్హులైన లబ్దిదారులకు సాచురేషన్ పద్ధతిలో పారదర్శకంగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. రైతు భరోసా పథకం కింద వ్యవసాయ యోగ్యమైన పూర్తి భూమి ఎకరానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. గ్రామంలో రైతు రుణమాఫీ జరిగిన రైతులు,సన్న రకం పంటకు బోనస్ వచ్చిన రైతుల వివరాలను సైతం అంటించామని తెలిపారు. చీమల పేట గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మార్గదర్శకాల ప్రకారం వ్యవసాయ భూమి లేని 24 రైతు కుటుంబాలను గుర్తించామని,వీరికి 12 వేల రూపాయలు రెండు విడతల్లో జమ చేయడం జరుగుతుందని, దీనికి సంబంధించి జాబితా గ్రామంలో ప్రదర్శించామని,ఏదైనా అభ్యంతరాలు ఉన్నా,ఇంకా అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని పరిశీలించి అమలు చేయడం జరుగుతుందని అన్నారు. 2023 లో వచ్చిన ప్రజా పాలన దరఖాస్తులు,సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు, మీ సేవా దరఖాస్తులను క్రోడీకరించి గ్రామంలో 66 మంది రేషన్ కార్డుల కొత్తగా అందించేందుకు జాబితా సిద్ధం చేశామని,ఈ జాబితాను ప్రజలు పరిశీలించే అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని,రేషన్ కార్డులకు అర్హులు ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజా పాలన లో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలను పరిశీలించి గ్రామంలో ఇండ్ల స్థలం ఉన్న151,ఇండ్ల స్థలం లేని 13 మాది అర్హులను ఎంపిక చేశామని అన్నారు. వితంతువులు, దివ్యాంగులు,అత్యంత నిరుపేదలు ప్రాధాన్యతగా జాబితా సిద్ధం చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోకపోతే దరఖాస్తు అందించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఆరోగ్యశ్రీ 10 లక్షల కు పెంపు,గృహ జ్యోతి,500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి 4 కొత్త కార్యక్రమా లను విజయవంతంగా అమలు చేశామని,అదేవిధంగా రెండవ సంవత్సరం ప్రారంభంలోనే మరో నాలుగు నూతన కార్యక్రమాలు అమలుకు కార్యాచరణ చేపట్టామని అన్నారు. పేదల పై ఎటువంటి భారం వేయకుండా సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందిస్తామని మోసం చేసినప్పటికీ, మన ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కార్యాచరణ ప్రారంభించిందని అన్నారు. రైతు కూలీల గురించి ఆలోచించి ప్రభుత్వం రెండు విడత లలో 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. చీమల పేట గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాప్రతినిధులకు తప్ప మిగిలిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందేలా చర్యలు చేపట్టామని అన్నారు. చీమల పేట గ్రామంలో 200 పై చిలుకు రైతులకు 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఈర్ల స్వరూప,మండల ప్రత్యేక అధికారి శంకర్,మండల పంచాయతీ అధికారి అనిల్ రెడ్డి,ఎంపిడిఓ,అధికారులు పాల్గొన్నారు.

## అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- జాబితాల్లో పేర్లు లేని వారి నుండి మళ్లీ దరఖాస్తుల స్వీకరణ
- ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నాం
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు



**సుల్తానాబాద్, జనవరి 21 (నినాదం న్యూస్):** అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజ య రమణారావు స్పష్టం చేశారు. సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామంలో మంగళవారం జరిగి న ప్రజాపాలన గ్రామసభకు ముఖ్య అతిథిగా హా జరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజాపాలన గ్రామసభల్లో చదివిన జాబితాల్లో వి విధ పథకాల కింద పేర్లు రాని అర్హులు మళ్లీ దర ఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు దారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవస రం లేదని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేర కు దశల వారిగా సంక్షేమ పథకాలను అమలు చే స్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుంద న్నారు. మహిళ లకు ఉచితంగా బస్సు ప్రయాణం, రూ. 500 లకే వంట గ్యాస్, రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ. 10 లక్షలకు పెంపు,ఇండ్లకు ఉచిత కరెంటు వంటి పథకాలను ఇప్పటికే అమలు చేయడం జరిగింద ని,ప్రస్తు తం కొత్తగా ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డు లు, రైతు కూలీ లకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నెలకు రూ1 వెయ్యి చొప్పున వారి ఖాతాల్లో జమ,పంటలకు పెట్టుబడి సాయం కింద రైతు భరో సా పెంపు వంటి సంక్షేమ పథకాలను ఈనెల 26 నుండి అందించడం జరుగుతుందని చెప్పారు. త మ ప్రభుత్వం ఏకకాలంలో రూ.2 లక్షల రుణమా ఫీ, సన్నవడ్ల కు రూ.500ల చొప్పున బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలిచిందని అన్నారు. ఇలాంటి ఏ సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయని బీ ఆర్ఎస్ రైతు దీక్షల పేరిట మొసలి కన్నీరు కారు స్తోందని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. 10 ఏళ్ల పాటు ప్రజలను మభ్య పెట్టి, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అధోగతి పాలు చేసిన ఆ పార్టీ అగ్రనాయ క త్వం ఆత్మ పరిశీలన చేసుకోకుండా ఆందోళనలు చేయడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని పే ర్కొన్నారు. గొల్లపల్లి గ్రామంలో తాను ఇచ్చిన హా మీ మేరకు సిసి రోడ్లను నిర్మిస్తున్నామని, గ్రామా నికి త్వరలోనే బస్సు సౌకర్యం కల్పిస్తామని ఎమ్మె ల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథా లయ సంస్థ ఛైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మా ర్కెట్ కమిటీ ఛైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, దా మోదర్ రావు,చిలుక సతీష్, జాని,శ్రీగిరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రమేష్,పన్నాల రాములు,సంపత్ రావు,సందీప్,రాజు,రాజీ రెడ్డి,ప్రభుత్వ అధికారు లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు తదిత రులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌ను సందర్శించిన పర్యవేక్షణ బృందం




**సుల్తానాబాద్, జనవరి 21(నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని మో డల్ స్కూల్ ను పెద్దపల్లి జిల్లా ప్రిన్సిపల్ ల పర్య వేక్షణ ప్రతినిధుల బృందం సందర్శించారు. సుల్తా నాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని తెలంగా ణ మోడల్ స్కూల్ నుపెద్దపల్లి జిల్లామోడల్ స్కూ ల్ ప్రిన్సిపాల్ ల పర్యవేక్షణ బృందం మంగళవారం సందర్శించి, పాఠశాల రికార్డులు, మధ్యాహ్న భోజ న నిర్వహణ,మౌలిక వసతులను పరిశీలించారు. అలాగే గ్రంథాలయం,ల్యాబ్ ప్రయోగశాల,ఉపా ధ్యాయుల బోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రతిభ నైపుణ్యాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా పాఠశాల నిర్వహణ విధానం పట్ల ప్రిన్సిపల్ గోల్డీబల్బీర్ కౌర్ ను పర్యవేక్షణ సభ్యులు రాజ్ కుమార్, ఎండి షాదుల్, పి సదానందం,ఎల్ సత్య నారాయణ, సంతోష్ కేసరి, జి శ్రీనివాస్ లు ప్రత్యే కంగా అభినందించి, సంతోషం వ్యక్తం చేశారు. అ నంతరం పాఠశాల విద్యార్థులకు పర్యవేక్షణ బృం దం చేతుల మీదుగా టీ షర్టు పంపిణీ చేశారు.

## వాహన డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలి...!!



**గోదావరిఖని జనవరి 21 (నినాదం న్యూస్):** రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం గోదావరిఖనిలోని టాటా ఏస్, టాటా మ్యాజిక్ డ్రైవర్లు, స్కూల్ బస్సు డ్రైవర్లకు ట్రాన్స్‌పోర్టు అధికారులు అవగాహన కల్పించారు. జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారి రంగారావు మాట్లాడుతూ ప్రయాణికులను తరిలించే టాటా మ్యాజిక్ డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని వాహనాలను అతివేగంగా నడపవద్దని, ట్రాఫిక్ సిగ్నళ్లను తప్పక పాటించాలని, వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను కలిగి ఉండాలని అన్నారు. ప్రమాదాల బారిన పడకుండా కాపాడడంలో డ్రైవర్లే కీలకమని వారు బాధ్యతగా ఉంటే ప్రమాదాలను నివారించవచ్చని ఆర్‌టీవో అన్నారు. కార్యక్రమంలో భాగంగా రామగుండం మునిసిపల్ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు టాటా మ్యాజిక్ వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. పెద్దపల్లి కళాకారుల సాంస్కృతిక బృందం దయానర్సింగ్ ఆధ్వర్యంలో పాటలు పాడించి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ సంతోష్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ రాజేశ్వర్‌రావు, ట్రాఫిక్ ఎస్సై హరిశేఖర్, ముగ్గురు ఏఎంవీఎంఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులకు ప్రభుత్వ పథకాలు అందాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**మంథని జనవరి 21 (నినాదం న్యూస్):** ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు నూతన పథకాలకు అర్హులు అయిన వారినీ ఎంపిక చేసి వారికి లబ్ధి చేకూరుస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం మంథని మున్సిపల్ కార్యాలయంలో నూతన ప్రభుత్వ కార్యక్రమాల అమలు పై నిర్వహించిన వార్డు సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమికంగా ప్రకటించిన జాబితాలో ఒకటి రెండు మిస్ అయినా ఎటువంటి ఆందోళన అవసరం లేదని, దరఖాస్తు అందిస్తే వారం పది రోజులలో వాటిని విచారించి పథకాల లబ్ధి చేకూరుస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఎవరికైనా సొంత ఇండ్లు ఉండి ఉంటే సమాచారం అందిస్తే విచారణ చేస్తామని, ఇండ్లు ఉన్న వారి పేర్లు తొలగించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. 2023 లో వచ్చిన ప్రజా పాలన దరఖాస్తులు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు, మీ సేవా దరఖాస్తులను క్రోడీకరించి రేషన్ కార్డుల కొత్తగా అందించేందుకు జాబితా సిద్ధం చేశామని, ఈ జాబితాను ప్రజలు పరిశీలించే అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, రేషన్ కార్డులకు అర్హులు ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన లో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలను పరిశీలించి అర్హులను ఎంపిక చేశామని అన్నారు . ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమ, వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, మున్సిపల్ కమిషనర్ మనోహర్, కౌన్సిలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ప్రారంభం




**మంథని జనవరి 21 (నినాదం న్యూస్):** మంథని మండలం ఎక్లాస్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాధికారి మాధవి, సీతారామ సేవాసదన్ వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు నారాయణ గురుజి సైన్స్ ల్యాబ్ ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ సీతారామ సేవా సదన్ సహకారంతో సైన్స్ ల్యాబ్ 2 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు కల్పిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు అందరూ గొప్ప గొప్ప వాళ్ళు అయినారని అన్నారు. సేవాసదన్ చేస్తున్నటువంటి ఈ మంచి కార్యక్రమాన్ని ఉపయోగించుకొని సృజనాత్మకతను పెంపొందించుకుంటూ పిల్లల్లో దాగి ఉన్నటువంటి అభిరుచులను ఆచరణాత్మకంగా ఉపయోగిస్తూ, అనుభవాల ద్వారా నేర్చుకోవాలని తెలిపారు. విద్యార్థులందరూ, పాజిటివ్ దృక్పథంతో చదివి మంచి స్థానంలో ఉండి ప్రజలకు సేవ చేసి మంచి కీర్తిని గడించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి జ్యోతి సీతారామ సేవా సదన్ ఉపాధ్యక్షులు హరీష్ , కార్యదర్శులు దుద్దిల్ల గణపతి ,మండల విద్యాధికారి లక్ష్మీ, జిల్లా సైన్స్ అధికారి రవినంద, ఏఏ పిసిచైర్మన్ స్వరూప , స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సురేష్ , బోనాల రవీందర్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాకతీయలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీటు ప్రారంభం



**మంథని జనవరి 21 (నినాదం న్యూస్):** జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా కాకతీయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కాకతీయ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ కార్యక్రమాన్ని మంగళవారం ఫైర్ ఇన్స్పెక్టర్ శివశంకర వరప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు ఆటలు ఎంతో అవసరమని. ఆటల వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని. మెదడు చురుకుగా పనిచేస్తుందని. పిల్లలలో నాయకత్వ లక్షణాలు అలవాడతాయని. ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో పిల్లలు ఎక్కువగా మొబైల్ గేమ్స్ ఆడుతున్నారని దీనివల్ల ఆలోచన శక్తి తగ్గుతుందని అన్నారు. ఫిజికల్ గేమ్స్ ఆడటం వల్ల పిల్లలు చురుకుగా ఉంటారని మెదడుకు శరీరానికి మధ్య సమన్వయము ఉంటుందని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దేహదారుడ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. యువత చెడు వైపు వెళ్లకుండా క్రీడలు క్రమశిక్షణకు దోహదపడతాయన్నారు. శుక్ర , శనివారం లో పోషకులకు ఆటల పోటీలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గనుల ప్రమాదాల్లో ఇద్దరికీ గాయాలు!



**గోదావరిఖని జనవరి 21 (నినాదం న్యూస్):** రామగుండం రీజియన్ లోని రెండు వేరువేరు గనుల్లో జరిగిన ప్రమాదాల్లో ఇద్దరు కార్మికులు గాయపడ్డారు. వివరాలివి 11 వ ఇంక్లైన్ లో పని చేస్తున్న శివాజీ నగర్ కు చెందిన సతీష్ అనే కార్మికుడికి గాయాలు కావడంతో సింగరేణి ఆసుపత్రికి తరలించారు. అలాగే 1వ ఇంక్లైన్ లో పని చేస్తున్న సిద్దరాజు అనే కార్మికుడి చేతికి తీవ్ర గాయం కావడంతో చేతి వేళ్ళు విరిగిపడినట్లు సమాచారం. వెంటనే చికిత్స నిమిత్తం సింగరేణి ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించారు.

# ప్రజా గొంతుక నినాదం



**మహేశ్వరం, జనవరి 21 (నినాదం) :** ప్రజా గొంతుక నినాదం దిన పత్రిక అని తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషనర్ చైర్మన్ జి నిరంజన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్ అన్నారు. సంక్రాంతి శుభ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాం క్షలు తెలిపారు. హైదరాబాద్ నగరం కార్యా లయంలో పలువురు నాయకులు అధికారులతో కలిసి వారు మంగళవారం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు. మాట్లా డుతూ.. రాజకీయాలకు, పార్టీలకు అతీ తంగా ప్రజా సమస్యలను వెలికి తీయాల్సిన బాధ్య త పత్రికలపై ఉంద న్నారు. పది మందికి ఉపయో గపడే కథనాలను ప్రచురించే పత్రికలను ప్రజలు ఎల్లప్పుడూ ఆదరిస్తార న్నారు. నూతన సంవత్స రాన్ని పురస్కరించుకొని రూపొం దించిన నినా దం 2025 క్యాలెండర్ ను ఈ నూతన సంవత్స రంలో నినాదం న్యూస్ పత్రికకు మంచి ఆదరణల భించాలన్నారు. నేటి పోటీ ప్రపంచంలో మిగతా పత్రికలకు ధీటుగా ఎదగాలని ఆకాంక్షించారు. నిర్భయంగా నిజాల ను వెలుగులోకి తీసుకురావ డంలో నినాదం పాత్ర ప్రత్యేక మైనదని కొనియా డారు. అధికారులకు పాలకులకు, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తుందన్నారు. అంతే కాదు ప్రజా సమస్యలను తీర్చేందుకు నినాదం దినపత్రిక ఎంతో కృషి చేస్తుం దన్నారు. ఏపార్టీకీ కొమ్ముకా యకుండా, ప్రజల కష్టాలను, కార్మికుల సమస్య లను పరి ష్కారం నినాదంకే దమ్మున్న పేపర్ అన్నారు. కార్యక్రమంలో హైకోర్టు సీనియర్ అడ్వకేట్ నరేష్ కుమార్, భారతీయ జనతా పార్టీ నేషనల్ ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు అజ్మీర బాబీ, సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి పి. జోజి, ఇర్విన్ సీనియర్ నాయకులు పగడాల దేవేందర్, స్థానిక నాయకులు, యువకులు, పెద్దలు, అభిమానులు, కార్య కర్తలు, నాయకులు, సిబ్బంది, నార్య నాయక్, మాడుగుల జంగయ్య, పి డేవిడ్, తెలంగాణ రాష్ట్ర భారత్ బంజారా సేవ సమితి మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ సింగ్, అభిమానులు, పెద్దలు తదితరులు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# బీసీల రాజ్యాధికారం కోసం ఐక్యంగా పోరాడుదాం

- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు

**నర్సంపేట, జనవరి 21(నినాదం ):** బీసీ ల రాజ్యాధికారం ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. హన్మకొండ జిల్లా కేంద్రంలోని హోటల్ అశోక కాన్ఫరెన్స్ హాల్ లో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ వరంగల్ ఉమ్మడి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హన్మకొండ జిల్లా అధ్యక్షులు తోటకూర రాంధాస్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్, మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ప్రో" కట్టగాని రవీందర్ గౌడ్, ప్రో " కూరపాటి వెంకట్ నారాయణ పాల్గొని ప్రసంగించారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ



తెలంగాణ రాష్ట్ర జనాభలో 50 శాతం పైగా ఉన్న బీసీలు ఎస్సి, ఎస్టీ లను కలుపుకోని 2029 సాధారణ న్నికలలో బీసీ ముఖ్య మంత్రి అయ్యే విధంగా అన్ని కుల సంఘాలు ఐక్యంగా ఉద్యమించి రాజ్యాధికారం సాధించాలని అదిశగా మోకుదెబ్బ నాయకులు కార్యకర్తలు కల్లు గీత వృత్తి రక్షణ తో పాటు బీసీ లకు రాజ్యాధికారం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికారం ద్వారనే అన్ని సమస్యలకు పరిస్కారం దొరుకుతుంది అన్నారు. అనంతరం మోకుదెబ్బ జాతీయ కమిటీ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను పై నాయకులు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజు యాదవ్, బీసీ నాయకులు భీమగాని యాదగిరి గౌడ్, హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు తోటకూర రాందాస్ గౌడ్, గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు మద్దెల సాంబయ్య గౌడ్, తెలంగాణ గౌడ మహిళ సంఘం రాష్ట్ర కార్యదర్శి అనంతుల కవిత గౌడ్, హన్మకొండ, వరంగల్, మహబూబబాద్ జిల్లాల నాయకులు పెరుమాండ్ల శ్రీరాం గౌడ్, తిప్పని రవీందర్ గౌడ్, టీ వి రాజు గౌడ్, బొమ్మగాని శ్యాం గౌడ్, పొలాగాని జితేందర్ గౌడ్, గుంటి విద్య సాగర్ లతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా లోని గౌడ కులస్తులు గీత కార్మికులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు

**ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**

**ఖమ్మం, జనవరి21( నినాదం న్యూస్):** దేశ చరిత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఆర్రు గ్యారంటీ పథకాలను ప్రభుత్వం ఏర్పడి ఏడాది తిరగకముందే అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని, రాబోయే రోజులలో ఇంకా పేదలకు సంక్షేమ అభివృద్ధి పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించమన్నదని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు. కామేపల్లి మండలం పండితాపురం రిక్కి తండా బండిపాడు గ్రామాల్లో ఎంపీడీవో రవీందర్ అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించి పేదలకు రేషన్ కార్డులు జాబితాను ప్రకటించారు. ఇంకా జాబితాలో లేని రేషన్ కార్డు లబ్ధిదారులు దరఖాస్తు చేయనివారు కూడా తిరిగి గ్రామ సభలలో, ఎం డి వో ఆఫీసులో దరఖాస్తు చేసుకోవచ్చని, ఇది నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గతంలో కీర్తిశేషులు రాంరెడ్డి వెంకట్ రెడ్డి హయాంలో కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ఈ గ్రామంలో పేద ధనిక కులాలకతీతంగా దాదాపు 500 ఇళ్లకు పైగా మంజూరు చేశారని, గ్రామంలో 80% పైగా రేషన్ కార్డులు ఇచ్చారని తెలిపారు. పండితాపురం



గ్రామంలో గత 50 సంవత్సరాలు క్రితం ఇండ్లు మంజూరు చేసింది కాంగ్రెస్ పార్టీ అని, ఆ తర్వాత మళ్లీ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఇండ్లు మంజూరు అయ్యాయని, తిరిగి ఈనాడు అదే కాం గ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇండ్లు రేషన్ కార్డులు మంజూరు అవుతున్నాయని, పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి కార్యక్రమం కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఆలోచిస్తుందని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ, రైతు భరోసా, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు లాంటి ఆరు గ్యారెంటీ పథకాల అమలతో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని, ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ అభివృద్ధి పథకాలు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే తప్ప మిగతా పార్టీల వారు పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. గ్రామ సభకు ముందు మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో కార్యకర్తలతో భారీ ఎత్తున ఊరేగింపు నిర్వహించి, ర్యాలీతో ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, షేక్ ఫతేఅహమ్మద్, మండల పార్టీ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, పిఏసిఎస్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం హనుమంత రావు, తోటకూరి శివయ్య దమ్మాలపాటి సత్యనారాయణ, భానోత్ నరసింహ నాయక్, బొడ్డు లక్ష్మీనారాయణ, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# గ్రామాలలో ప్రజాపాలన గ్రామ సభలు



**మంగపేట, జనవరి 21 ( నినాదం న్యూస్ ) :** మండలంలోని నర్సాయిగూడెం, చుంచుపల్లి, కొత్తూరు మొట్లగూడెం, బ్రాహ్మణపల్లి, దోమెడ, బాలన్నగూడెం గ్రామాలలో మంగళవారం ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో గ్రామ సభలలో సంబంధిత అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి ఆయా గ్రామ సభలకు విచ్చేసిన ప్రజలకు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తోట రవీందర్, మండల ప్రత్యేక అధికారి తుల రవి, ఎంపీడీఓ భద్రు నాయక్, ఎంపీఓ మమత, మండల పరిషత్ కార్యాలయ సూపరెండెంటివ్ ఆలేటి సుదర్శన్, పంచాయతీ కార్యదర్శులు పాషా, రాజేష్ కుమార్, సుదర్శన్, హేమంత్, ఎట్టి రాంబాబు, అంజన్ కుమార్, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ఏపీఓ ఎండి. అంకుష్, టెక్నికల్ అసిస్టెంట్లు శిరీష , సాయి, రాంబాబు, రాజ్ కుమార్, ఆయా గ్రామాల గ్రామ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలను

# పరిశీలించిన డీఎంహెచ్ఓ





**మంగపేట, జనవరి 21 ( నినాదం న్యూస్ ) :** విధులలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ ) డాక్టర్ గోపాలరావు వైద్య సిబ్బందిని హెచ్చరిం చారు. మండలంలోని మంగపేట, చుంచుపల్లి , బ్రాహ్మణపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపా లరావు మంగళవారం సందర్శిం చారు. ఆయా ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రులలో మందుల నిల్వల గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. మంగపేట ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మొక్కను నాటారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ క్రాంతి కుమార్, టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రకాంత్, ఐటీడీఏ ప్రోగ్రాం మేనేజర్ మహేందర్, మంగపేట, చుంచుపల్లి, బ్రాహ్మణపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ గౌతం, డాక్టర్ అఖిల, డాక్టర్ చిన్నపాక యమున, డాక్టర్ కారం నిఖిల్, పల్లె దవాఖాన వైద్యులు డాక్టర్ తరుణ్, డాక్టర్ మనోజ్ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికలకు సైకిళ్ళు పంపిణీ

**మంగపేట, జనవరి 21 ( నినాదం న్యూస్ ) :** మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 100 మంది బాలికలకు మంగళవారం సైకిళ్ళు పంపిణీ చేశారు. 100 ఫర్ 100 ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ వరంగల్, నళిని ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఐఏఎస్అధికారి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ రిటైర్డ్ ప్రధాన కార్యదర్శి, ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సలహాదారు, 100 ఫర్ 100 ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ఆదిత్యనాథ్ దాస్ ముఖ్య అతిధిగా విచ్చేసి బాలికలకు సైకిళ్ళను అందచేసారు. ఈ కార్యక్రమంలో నళిని ఫౌండేషన్ వ్యవస్థాపకులు విష్ణు కుమార్ శర్మ, రోటరీ క్లబ్ వరంగల్ సభ్యులు కుమారస్వామి, మండల విద్యాశాఖ అధికారిణి పొదెం మేనక, ప్రోగ్రాం సమన్వయకర్త చందా భద్రయ్య, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్ , బాలాజీ , సత్యనారాయణ, ఉపాధ్యాయులు మద్దెల నాగేశ్వరరావు, మాధురి దేవి, అనసూర్య, సునీత, వెంకటేశ్వర రెడ్డి, క్రాంతి, రాజు, నాగమణి, నాగమ్మ, నాగేందర్ , నరేష్, వెంకటేశ్వర్లు, వీరనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## బ్యాంకు లాకర్స్

# ఓపెన్ చేసి చూపించాం

## దిల్‌రాజ్ భార్య



ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు నివాసాలు, ఆఫీసుల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారని తెలిసిందే. హైదరాబాద్‌లోని 8 చోట్ల ఏకకాలంలో 55 బృందాలు దాడులు చేపట్టాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కొండాపూర్, గచ్చిబౌలి సహా పలు ప్రాంతాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా దిల్ రాజు భార్య తేజస్వినిని అధికారులు బ్యాంక్‌కు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో తేజస్విని మీడియాతో మాట్లాడుతూ.. ఇవాళ ఉదయం నుంచి ఐటీ సోదాలు జరుగుతున్నాయన్నారు. బ్యాంకు వివరాలు కావాలని అధికారులు అడిగారు. బ్యాంకు లాకర్స్ ఓపెన్ చేసి చూపించామని చెప్పారు. దిల్ రాజు నివాసాలతోపాటు ఆయన సోదరుడు శిరీశ్, కుమార్తె హన్సితరెడ్డి ఇండ్లలోనూ ఐటీ అధికారులు సోదాలు కొనసాగిస్తున్నారు. దిల్ రాజు వ్యాపార భాగస్వాముల నివాసాలతోపాటు పుష్ప 2 సినిమా నిర్మాత నవీన్ ఎర్నేని, మైత్రి మూవీస్ కార్యాలయాల్లో కూడా ఐటి సోదాలు కొనసాగుతున్నాయి

సినిమా నినాదం

## సీపీకి మాధవీలత

# ఫిర్యాదు



బీజేపీ నేత, సినీ నటి మాధవీలత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి మధ్య నెలకొన్న వివాదం మరింత ముదురుతోంది. తనను ప్రాస్టిట్యూట్ అంటూ పరుష పదజాలంతో దూషించిన జేసీ ప్రభాకర్ రెడ్డిపై ఇప్పటికే మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా), తెలుగు ఫిలిం ఛాంబర్‌కు మాధవీలత ఇప్పటికే ఫిర్యాదు చేశారు. తాజాగా జేసీ ప్రభాకర్ రెడ్డిపై సైబరాబాద్ సీపీకి కూడా ఫిర్యాదు చేశారు. జేసీపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జేసీ మాటలతో తాను, తన కుటుంబం ఎంతగానో ఇబ్బంది పడిందని ఈ సందర్భంగా మాధవీలత అన్నారు. క్షమాపణ చెప్పానంటే సరిపోతుందా అని ప్రశ్నించారు. నాయకులు ఇలాంటి భాష మాట్లాడితే ఎలా అని నిలదీశారు. అనంతపురం జిల్లా తాడిపత్రిలోని జేసీ పార్క్‌లో మహిళల కోసం ప్రత్యేకంగా న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. అయితే ఆ వేడుకలకు వెళ్లవద్దని.. అక్కడ మహిళలకు రక్షణ ఉండదని మాధవీలత ఒక వీడియో రిలీజ్ చేశారు. దీనిపై జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. మాధవీలత ఒక సినిమా యాక్టర్ అని.. యాక్టర్స్ అంతా ప్రాస్టిట్యూట్స్‌నే అని పరుష పదజాలంతో విమర్శించారు. జేసీ చేసిన ఈ వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపాయి. దీనిపై బీజేపీ నాయకులు మండిపడ్డారు. దీంతో వెనక్కి తగ్గిన జేసీ ప్రభాకర్ రెడ్డి క్షమాపణలు చెప్పారు. తన వయసు 72 సంవత్సరాలు అని.. ఆవేశంలో అలా మాట్లాడానే తప్ప ఎవరినీ కించపరచాలనే ఉద్దేశంతో మాట్లాడలేదని వివరించారు. ఎవరి బతుకుదెరువు వారిదేనని అన్నారు. మాధవీలతపై తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటు న్నానని తెలిపారు. మాధవీలతను క్షమాపణలు కోరారు. జేసీ ప్రభాకర్ రెడ్డి క్షమాపణలు చెప్పడంతో ఈ వివాదం ముగిసిపోతుందని అంతా అనుకున్నారు. కానీ మాధవీలత మాత్రం జేసీని క్షమించలేదు. ఆ విషయాన్ని ఎంతలా మరిచిపోదామన్న తన వల్ల కావడం లేదని అప్పట్లోనే ఒక వీడియోను కూడా రిలీజ్ చేశారు. ' చాలా ప్రయత్నం చేశా.. కానీ నేను మనిషినే.. నా ఆత్మ గౌరవం మీద జరిగిన దాడి.. నాకున్న బాధను వర్ణించే పదాలు లేవు. ప్రతిక్షణం వేదనతో నిండి ఉంది. కోపం, నిరాశ, ఆవేదన, దుఃఖం.. అన్నీ ఒకేసారి నన్ను కుదిపేస్తున్నాయి.' అని మాధవీలత అన్నారు. ఎన్నోసార్లు ఎందరో తన ఆత్మవిశ్వాసాన్ని చిదిమివేయాలని ప్రయత్నం చేశారని.. పదే పదే ఇవే మాటలన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ఇటీవల జేసీ ప్రభాకర్ రెడ్డిపై మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా), ఫిలిం ఛాంబర్‌లో మాధవీలత ఫిర్యాదు చేశారు. తాజాగా జేసీ ప్రభాకర్ రెడ్డిపై సైబరాబాద్ సీపీకి కూడా ఫిర్యాదు చేశారు.



# ఏసుబాయిగా రష్మిక...

## ఆకట్టుకుంటున్న న్యూగెటప్

పుష్ప ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్‌తో నేషనల్ క్రష్‌గా మారిపోయింది కన్నడ సోయగం రష్మిక మందన్నా. గ్లామరస్ పాత్రలతో నటనకు ఆస్కారమున్న రోల్స్‌లో నటిస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తుంటుంది రష్మిక. ఈ భామ ఖాతాలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఈ భామ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి. మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా వస్తోన్న ఈ మూవీకి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో విక్కీ కౌశల్ టైటిల్ రోల్‌లో నటిస్తుండగా.. ఇందులో రష్మిక ఛత్రపతి శివాజి సతీమణి మహారాణి ఏసుబాయిగా నటిస్తోంది. ఈ మూవీని ఫిబ్రవరి 14న విడుదల చేయబోతున్నారు. ప్రతి గొప్ప రాజు వెనుక అసమానమైన బలం కలిగిన రాణి ఉంటుంది. స్వరాజ్యం గర్వపడే మహారాణి యేసుబాయి.. అని ట్వీట్ చేస్తూ తన పాత్ర లుక్‌ను షేర్ చేసింది రష్మిక మందన్నా. ఈ మూవీ ట్రైలర్ రేపు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించింది. ఇందులో రష్మిక పాత్ర చాలా పవర్ ఫుల్‌గా ఉండబోతుందని తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. కథానుగుణంగా సినిమా పూర్తిగా మరాఠి భాషలో సాగనుందని బీటౌన్ సర్కిల్ టాక్. ఈ నేపథ్యంలో రష్మిక మరాఠి భాష నేర్చుకుందని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయి. మ్యాడ్‌డాక్ ఫిలిమ్స్ బ్యానర్‌పై వస్తోన్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు.

## గోపీచంద్ సినిమా కోసం

# నలుగురు డైరెక్టర్లు



టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో వస్తున్న చిత్రం జాట్. బాలీవుడ్ స్టార్ యాక్టర్ సన్నీడియోల్ హీరోగా నటిస్తున్నాడు. ఎస్‌డీజీఎం ప్రాజెక్టుగా వస్తోన్న ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. రెజీనా కసాండ్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఈ సినిమాలో హైఆక్టేన్ యాక్షన్ స్టంట్స్ థ్రిల్ అందించబోతున్నాయట. అంతేకాదు తాజా టాక్ ప్రకారం ఈ సినిమా కోసం ఏకంగా నలుగురు యాక్షన్ డైరెక్టర్లు పనిచేస్తున్నారు. అనల్ అరసు, రామ్-లక్ష్మణ్, నాగవెంకట్, పీటర్ హెయిన్స్ టీం జాట్ కోసం ఇంటెన్స్ ఫైట్ సీక్వెన్స్, యాక్షన్ సీన్లను రెడీ చేస్తుందని ఇన్‌సైడ్ టాక్. గోపీచంద్ మలినేని నుంచి ఎలాంటి యాక్షన్ మూవీ వస్తుందో చెప్పేందుకు ఈ ఒక్క అప్‌డేట్ చాలు. ఇటీవలే విడుదలైన ట్రైలర్ సినిమా ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేస్తుంది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ రణ్‌దీప్ హుడా విలన్‌గా నటిస్తున్నాడు. ఈ మూవీకి టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రానికి రిషి పంజాబి సినిమాటోగ్రాఫర్. అవినాష్ కొల్ల ప్రొడక్షన్ డిజైనర్. గోపీచంద్ మలినేని బీటౌన్ జాట్ సినిమాతో డెబ్యూ ఇస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.

## విజయ్ సినిమా టీజర్ రెడీ

ఫ్యామిలీ స్టార్ సినిమా తర్వాత విజయ్ దేవరకొండ కాంపౌండ్ నుంచి వరుస సినిమాలు రాబోతున్న విషయం తెలిసిందే. వీటిలో ఒకటి జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్న వీడీ12. మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాను మే 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారని ఇప్పటికే వార్తలు రాగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కాగా ప్రస్తుతం ఈ సినిమా టీజర్ ఎప్పుడనే వార్త బయటకు వచ్చింది. ఈ మూవీ టీజర్ రెడీ అయింది. ఫిబ్రవరి 7న టీజర్ విడుదల చేసే ప్లాన్‌లో ఉన్నారు.

# ఆర్టీవో కార్యాలయానికి వచ్చిన నాగచైతన్య



టాలీవుడ్ యాక్టర్ నాగచైతన్య ఖైరతాబాద్ ఆర్టీవో కార్యాలయంలో సందడి చేశాడు. తన డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్ చేయించుకోవడానికి ఆర్టీవో కార్యాలయానికి వచ్చాడు. నాగచైతన్య రెన్యూవల్ కోసం ఆర్టీఏ జాయింట్ కమిషనర్ రమేశ్‌ను కలిశాడు. ఈ మేరకు రవాణా శాఖ అధికారులు నాగచైతన్యను డ్రైవింగ్ లైసెన్స్ వివరాలు తెలుసుకుని రెన్యూవల్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా చైతూను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో ఆర్టీవో కార్యాలయానికి తరలివచ్చారు. నాగచైతన్య ప్రస్తుతం తండేల్ సినిమాలో నటిస్తున్నాడు. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో ప్రాజెక్టుగా వస్తోన్న ఈ మూవీకి చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్ షురూ చేసేందుకు రెడీ అవుతున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741